ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 228 పేజీలు: 12 వెల: 8.00


**మోడీ పర్యటన వేళ.. ఎన్‌కౌంటర్ల మోత**

**15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన**

5లో

# వరద బాధితులకు పూర్తి సాయం

### బీమా అంశాల పరిష్కారంలో సరైన న్యాయం అవసరం

### 7087 కి.మీ.రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్ల నిధులు విడుదల

### ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో 3931 రహదారుల అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదబాధితులందరికి పూర్తి న్యాయం,నష్ట పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.వరద సహాయకచర్యలు, బాధితులకు ప్రయోజనం కలిగించే దిశలో ఆయన నిరంతరం అధికారులు, ఆయా సంస్దలు, మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ సమావేశాల అంశాలను సిఎం చంద్రబాబు తన "ఎక్స్" ఖాతా ద్వారా వెల్లడించారు. సిఎంఒ కార్యాలయం నుంచి ఇదే అంశాలపై సమాచార పత్రాలు అందుబాటులోకి వచ్చాయి. మానవతా కోణంలోనూ బాధితులకు సహాయసహకారాలో అందించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ బ్యాంకులు సేవలందించాలి. సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి. ఇప్పటి నుంచి ఏడు రోజుల్లో క్లెయిమ్‌ల పరిష్కార పూర్తికావాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు. బ్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వస్తు కంపెనీల ప్రతినిధుల అర్బన్ కంపెనీ ప్రతినిధులతోను తమ సమావేశాన్ని నిర్వహించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు.

గతంలో ఎన్నడూలేని విధంగా విజయవాడకు వరద ముంపు ఎదురైంది. సంక్షోభ స్థితిలో ఉన్నవారికి మానవతా కోణంలో సహాయసహకారాలు అందించాల్సి అవసరముంది. వినూత్న ఆలోచనలతో ప్రజలకు సహాయసహకారాలు అందించాం. 110కి పైగా ఫైర్ ఇంజిన్లతో గృహాలు, రహదారులను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్ మెంట్స్ జరిగేలాచూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు నిబద్దతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సేవలందించాలి. వాహనాల గృహాల, వ్యాపార వాణిజ్య ఆస్తులనష్టాలకు సంబంధించి జరిగిన నష్టా >>2



# కృష్ణలో ఇంకా కొనసాగుతున్న బోట్ల తొలగింపు ప్రక్రియ

**ప్రకాశం బ్యారేజ్ వద్ద చురుకుగా సాగుతున్న పనులు**

**నదిలో 18 అడుగుల లోతున చిక్కుకున్న రెండు బోట్లు**

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నాలుగు రోజులుగా వీటిని వెలికితీసే ప్రక్రియ విస్తృతంగా సాగుతోంది. బేకమ్ సంస్థ ఆధ్వర్యంలో వైజాగ్‌కు చెందిన అబ్బులు బృందం ఈ పనులు చేపట్టింది. బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో 18 అడుగుల దిగువన రెండుబోట్లు చిక్కుకున్నాయి. బోట్లు ఒక >>2

# ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ!

### కమిషనర్ పర్యవేక్షణలోనే ఇక నియంత్రణ, పాలన

### ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని నియమించే అవకాశం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను కూటమిప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ శాఖ అస్తవ్యస్తంగా తయారైందనే ఆరోపణల నేపథ్యంలో 2020 మే నెల కంటే ముందున్న ఎక్సైజ్ శాఖ స్వరూపాన్ని ఇప్పుడు పునరుద్దరించింది. బహుళ అధికారుల పర్యవేక్షణ, నియంత్రణ నుంచి ఈ శాఖను తప్పించి నియంత్రణ, పర్యవేక్షణ, పరిపాలన బాధ్యతలన్నీ ఎక్సైజ్ ఎమిషనర్‌కు అప్పగించింది. వైఎస్సార్సీ హయాంలో రద్దైపోయిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని మళ్లీ పునుద్దరించింది. దీనికి ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించనుంది. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో కార్యనిర్వాహక, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిస్టిలరీ, బెవరేజస్ కార్పొరేషన్ విభాగాల సమాహారంగా ఎక్సైజ్ కమిషనరేట్ ఉంటుంది.

ఈ నాలుగు విభాగాలకు ఎక్సైజ్ కమిషనర్ అదిపతికగా వ్యవహరిస్తారు. ఆయన నేతృత్వంలో కార్యనిర్వాహక విభాగానికి అదనపు కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి డైరెక్టర్, డిస్టిలరీ విభాగానికి సంయుక్త కమిషనర్ బెవరేజస్ కార్పొరేషన్‌కు ఎండి ప్రధాన బాధ్యులుగా ఉంటారు. ఒక్కో జిల్లాకు ఒక్కో అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు అనకాపల్లి రాజమహేంద్రవరం జోన్లకు అదనంగామరో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు ఉంటారు. 26 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక ఎక్సైజ్ సూపరింటెండెంట్ సహాయకారులుగా ఉంటారు. ప్రకాశం జిల్లాలోని మార్కాపురం తిరుపతి జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ పలాసలో, అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ రంపచోడవరంలో ఉంటారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 208 సెబ్ స్టేషన్లుగామారిపోయాయి. ప్రతి స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఎస్‌హెచ్‌వోగా ఉంటారు. ఎక్సైజ్‌తోపాటు స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్, రెగ్యులేషన్, 74 రకాల లైసెన్సులు, పర్మిట్లు ,షాపులు, బార్‌లు రెవెన్యూ, నేర నియంత్రణ బాధ్యతలన్నీ ఎస్‌హెచ్‌వో పర్యవేక్షించాల్సి ఉంటుంది.

### కోల్‌కతా హత్యాచారం కేసు

# మాజీ ప్రిన్సిపాల్ అరెస్టు

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** నగరంలోని ఆర్జికర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టరు హత్యాచారం కరేసులో సిబిఐ మొట్టమొదటి అరెస్టునుప్రకటించింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను అరెస్టుచేసినట్లుప్రకటించింది. అలాగే మొదట కేసును నమోదుచేసి దర్యాప్తుచేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కూడా అరెస్టుచేసింది. దర్యాప్తులో తదుపరి విచారణను పక్కదారిపట్టించేందుకే కృషిచేసినట్లు ఎస్‌హెచ్‌ఒపై అభియోగాలు నమోదు చేసింది. ప్రిన్సిపాల్‌ఘోష్, ఎస్‌హెచ్‌ఒ ఇద్దరూకూడా దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు కృషిచేసారని, సిబిఐఆరోపించింది. నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు సిఎం నివాసంనుంచి తిరిగివచ్చిన కొద్దిసేపటికే సిబిఐ ఈఅరెస్టులు ప్రకటించింది. సమావేశం ప్రత్యక్షప్రసారానికి అంగీకరించకపోవడంతో వైద్యవిద్యార్థులు వెనక్కి తిరిగి వచ్చేసారు. ఇదిలా ఉంటే దర్యాప్తులోభాగంగా సిబిఐ మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను ప్రశ్నిస్తూనేఉంది. అంతేకాకుండా ఘోష్‌పై అత్యాచారం, హత్య అభియోగాలనుకూడా నమోదుచేసింది. ఈకేసులోప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌తోపాటు సహనిందితుడు అనూప్‌దత్తానుకూడా సిబిఐ పలుమార్లు ప్రశ్నించింది.

# 5 లక్షల లడ్డూలు తయారీ దిశగా ప్రణాళికలు!

### ప్రసాదం ఉత్పత్తికి బూందీపోటులో మెరుగైన సదుపాయాలు



**ప్రభాతవార్తప్రతినిధి - తిరుమల:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు 5లక్షల వరకు తయారీచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం బూందీ తయారీపోటులో భద్రతతో బాటు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చూస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతంరోజుకు 4లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తున్నారు. ఇందులో 3లక్షల >>2






శనివారం సీతారామ్ ఏచూరి భౌతికకాయంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# సీతారామ్ ఏచూరి భౌతిక కాయం ఎయిమ్స్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** వామపక్ష ఉద్యమనేత సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి భౌతిక కాయాన్ని పార్టీసాంప్రదాయాన్ని పాటిస్తూ కుటుంబసభ్యులు అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థకు అప్పగించారు. అంతకుముందు భౌతికకాయాన్ని సిపిఎం కేంద్రకార్యాలయంలో పార్టీకార్యకర్తలు, సందర్శకులకోసంఉంచారు. కుటుంబసభ్యులు, పార్టీనేతలు ఘన నివాళుల అనంతరం ఆయన భౌతిక కాయాన్ని శనివారం సాయంత్రం ఎయిమ్స్‌కు అప్పగించినట్లు వైద్యసంస్థ తెలిపింది. ప్రజల సందర్శ నార్ధం ఎకెజిభవన్‌లో ఉంచారు. భారీఎత్తున ప్రజలు సిపిఎం కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి తమ అభిమాన నేతకు కడసారి వీడ్కోలు చెప్పారు. ముందు వసంత్‌కుంజ్‌లోని ఆయననివాసంలో ఒకరోజంతా ప్రజల సందర్శనార్ధం ఉంచారు. ప్రకాష్‌కరత్, బృందాకారత్ ఇతర ముఖ్యనేతలు, పార్టీరహితంగా ప్రముఖ నాయకులు అందరువచ్చేసి సీతారామ్ ఏచూరికి ఘననివాళులర్పించారు. ఏచూరి ఉదేశ్యానతో కేంద్రకార్యాలయంలోని పార్టీ జెండాను అవనతంచేసారు. శనివారం ప్రముఖులందరి సందర్శన తర్వాత 72 ఏళ్ల సీతారామ్‌ఏచూరి భౌతికకాయం ఎయిమ్స్‌కు తరలి వెళ్లింది. ఆయన భౌతిక కాయాన్ని విద్యాసంబంధిత బోధనాంశాలకు, పరిశోధనలకు వినియోగిస్తారని తెలిపింది.

# పల్ల కడియంలో వృద్ధ దంపతులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పల్ల కడియం గ్రామంలో వృద్ధ దంపతులు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన వెలుచూరి గోవింద్ (75), అప్పాయమ్మ (64) ఇంటి ఆవరణలో ఒక కోతి పొలాలకు ఉపయోగించే క్రిమి సంహారక గుళికల మందు ప్యాకెట్ పడేసింది. సరిగ్గా కళ్ళు కనిపించని అప్పాయమ్మ అది టీపొడి అనుకుని శుక్రవారం ఉదయం పాలల్లో వేసి కాచి తన భర్తతో పాటు టీ అనుకుని పొరపాటున ఇద్దరు సేవించారు. కొద్ది సేపటికి గోవింద్, అప్పాయమ్మ నోటి నుండి నురగలు, వాంతులు కావడంతో స్థానికులు చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధ దంపతులు మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వృద్ధ దంపతుల మృతితో పల్ల కడియంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# పూర్తి సాయం

>> లని వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైన విధంగా అసెస్ చేసి ఆ మేరకు పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలి. మొత్తం మీద పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసేందుకు కృషిచేయాలి. ప్రజలకు భరోసా కల్పించేలా సంస్థ విశ్వసనీయత పెరిగేలా బాధిత ప్రజలకు సేవలందించాలి. మానవతా కోణంలోనూ సాయపడాలన్న దృక్పథంతో పనిచేయాలి. సంక్షోభంలో ఉన్న ప్రజలకు కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తమవంతు సహకారం అందించాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి సర్వేను వేగవంతం చేయాలి. అవసరమైతే ఫీల్డ్ సర్వేయర్లను పెంచుకోండి ఎట్టిపరిస్థితుల్లోనూ ఫోర్స్‌డ్ సెటిల్‌మెంట్‌లు జరక్కూడదు. ఒకవేళ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం పరంగా తగిన చర్యలకు ముందుకెళతాం. ప్రో యాక్టివ్‌గా బ్యాంకులు వరద ప్రభావిత ప్రజలకు సేవలందించాలి. రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కల్పిస్తూ ఆమలుచేయాలి. కొల్లేటరల్ సెక్యూరిటీ వంటి నిబంధనలు లేకుండా చూడాలి. వడ్డీ విషయంలో అదనపు భారం ఉండే లేకుండా చూడాలి. కొత్తగా నీడ్ బేస్డ్ లోన్స్‌ను బాధితులకు అందించాలి. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. 100శాతం లేబర్ చార్జీల్లో 50 శాతం వరకు స్పేర్ పార్ట్స్‌లో రాయితీ కల్పిస్తూ సేవలందించాలి. ఇప్పుడు మీరు స్పందించే తీరే కస్టమర్లలో విశ్వసనీయతను పెంపొందిస్తుంది. మార్కెట్లో బ్రాండ్ నిలబడుతుంది. అవసరం మేరకు టెక్నీషియన్లను పెంచుకోండి హైదరాబాద్, చెన్నై నుంచి కూడా వనరులను సమీకరించుకోవాలి. కష్టకాలంలో అన్ని మార్గాలద్వారా బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరముందని గుర్తుంచుకోండి. ఐయిదు రోజుల్లోగా వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరించేలా కంపెనీలు సేవా కేంద్రాలు కృషిచేయాలి. రాష్ట్రంలో రోడ్లపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు. ఈ విషయంలో నిర్లక్ష్యం ఉంటే పాత చంద్రబాబును చూడాల్సి వస్తుంది. సస్పెండ్ చేయడానికి వెనకాడను. రెండు నెలల్లో యుద్ధప్రాతిపదికన గుంతలన్నీ పూడ్చాలి. లేకపోతే చర్యలు తప్పవు అని సిఎం చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. గుంతలుపూడ్చేందుకు అవసరమైన 7087 కి.మీ.రోడ్ల పునరుద్ధరణకోసం రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయాలని ఆదేశించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖజానాను ఖాళీచేసి వెళ్లిపోయిందని, పనులు చేసేందుకు అవకాశం లేకుండా చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకపోవడంతో అవి అధ్వానంగా మారాయని, దీనికితోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో అవి మరింత దారుణంగా తయారయ్యాయని. వరదలతో దెబ్బతిన్న రోడ్లను ప్రొఫైల్ సర్వే చేయడానికి ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం విధానంలో 3931 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేసేందుకు వీలుగా సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధ చేయాలని సూచించారు. ఇందుకు సలహా సంస్థను నియమించుకోవాలని ఆదేశించారు. రూ.350 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులను సిఎం ఆదేశించారు. రాష్ట్రంలోని 45 వేల కి.మీ. రహదారుల పరిస్థితి తెలుసుకునేందుకు లైడర్ సర్వే చేయాలన్నారు. గతంలో 2016లో ఈ సర్వే చేసినట్టు సిఎం వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాయుగుండం ప్రభావంతో కురిసిన అత్యంత భారీవర్షాలతో తలెత్తినవరదలవల్ల ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రభుత్వం ప్రకటించింది. చాలాచోట్ల 30 సెం.మీ.కు పైగా వర్షపాతం 48 గంటల్లో నమోదైంది. అత్యంత భారీవర్షాల కారణంగా కృష్ణా నది మున్నేరు, బుడమేరుకు పెద్దఎత్తున వరద ముంచెత్తడంతో ఎన్టీఆర్ జిల్లాలోని అధికశాతం ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. వరదల కారణంగా పలువురు మరణించారు. పశువులు చనిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యాన పంటలు నీటమునిగాయి. ప్రభుత్వ ప్రైవేట ఆస్తులతోపాటు పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎన్టీఆర్ జిల్లాలో లక్షల మంది ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం పడిందని అని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఒడిశా టు కర్ణాటక గంజాయి రవాణా గుట్టు రట్టు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం నుంచి కర్ణాటక తరలి వెళ్తున్న గంజాయి గుట్టు రట్టుచేశారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సీఐ ఎం.చిన్నంనాయుడు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిమోగా జిల్లా మారవత్తికను చెందిన ఎస్.రాజేష్ గౌడ్ అదే కర్ణాటక హరీష్ గ్రామానికి చెందిన జి.మధు అలియాస్ మనులు శనివారం స్టేషన్ రోడ్డులో ఆరేంజ్‌బి బంగ్లా వద్ద ఉండగా వీరి వద్ద నుంచి 11.07 కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు చెప్పారు. బ్లాస్టింగ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై సునీల్‌అనే వ్యక్తితో పరిచయమై గంజాయిని రవాణా సాగిస్తున్నాడని, తనకు పరిచయమున్న మధుతో కలిసి గంజాయిని కొనుగోలుచేసి బెంగళూరునకు తరలి వెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు.




శనివారం న్యూఢిల్లీలో 4వ అఖిల భారత రాజ్‌భాషా సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్

# విచారణకు హాజరైన ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, రఘురామ్, దేవినేని అవినాష్, జోగి రమేష్‌లు

**మంగళగిరి,సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసీపీ నేతలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు శనివారం విచారించారు.వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి,తలశిల రఘురామ్,దేవినేని అవినాష్, విజయవాడ న్యాయవాది బొగ్గు గవాస్కర్‌లు మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు విచారించారు.ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ,రూరల్ సిఐ శ్రీనివాసరావులు నేతలను విచారించారు. మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ సుదీర్ఘ సమయం పాటు రాత్రి 9గంటల వరకు కొనసాగింది. పోలీసుల విచారణలో 35ప్రశ్నలను అడిగి వైఎస్సార్సీ నేతల నుండి వివరాలు సేకరించారు.ఘటనలో సమయంలో మీరు వినియోగించిన సెల్‌ఫోన్,వ్వాట్సాప్ ఎవరెవరితో మాట్లాడారు అనే అంశాలపై ప్రశ్నించారు.సీఎం చంద్రబాబు నివాసంపై దాడికేసులో వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ రాత్రి 8గంటలకు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు విచారణ నిమిత్తం వచ్చారు.రాత్రి 9గంటలకు తిరిగి విచారణ ముగించుకొని వెళ్ళారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తున్నారు : వైఎస్సార్సీ న్యాయవాది శర్మ**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వైఎస్సార్సీ నేతలు పోలీసులకు పూర్తిస్థాయిలో విచారణకు సహకారం అందిస్తున్నారని వైఎస్సార్సీ న్యాయవాది శర్మ శనివారం రాత్రి తెలిపారు.వైసీపీ నేతల విచారణ ముగిసిన అనంతరం శర్మ మీడియాతో మాట్లాడారు.సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సెల్ ఫోన్లు ఇవ్వలేదని,పాస్‌పోర్టులను పోలీసులకు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిస్తే అప్పుడు వచ్చేందుకు వారు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

**వైఎస్సార్సీ నేతలు విచారణకు సహకరించలేదు : డీఎస్పీ మురళీకృష్ణ**

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసుతోపాటు కరకట్ట వెంబడి గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసులో వైసీపీ నేతలను విచారించామని డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవినేని అవినాష్,జోగి రమేష్,లేళ్ళ అప్పిరెడ్డి గవాస్కర్ తలశిల రఘురామ్ లను విచారించామని గవాస్కర్,అవినాష్,రఘురాంలు తమ పాస్‌పోర్టులను అప్పగించారని తెలిపారు.దర్యాప్తుకు వైసీపీ నేతలు సహకరించలేదని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేదని డీఎస్పీ తెలిపారు.ఆ సమయంలో వారి ఇంటివద్ద ఉన్నామని తెలిపారని కానీ ఇంటి వద్ద లేరని పోలీసుల విచారణలో తేలిందని పేర్కొన్నారు. చాలా ప్రశ్నలకు తెలియదని సమాధానం చెప్పారనిపేర్కొన్నారు.వారిచ్చిన సమాధానాలను తిరిగి పరిశీలించి అవసరమైతే మళ్ళీ విచారణకు పిలిపిస్తామని డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

# ప్రధాని జన్మదినంరోజున అజ్మీర్‌దర్గా భారీ అన్నదానం

**అజ్మీర్, సెప్టెంబరు 17:** భారతప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా ప్రసిద్ధ అజ్మీర్ షరీఫ్ దర్గా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. నాలుగువేల కిలోల శాకాహారాన్ని పంపిణీచేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా అన్నం, నెయ్యి, డ్రైఫ్రూట్స్ పదార్థాలను భక్తులు పేదలకు వడ్డించనున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా దేశంలోని పలు ప్రార్థనా మందిరాల్లోసేవా కార్యక్రమాలునిర్వహిస్తారు. మేం నాలుగువేల కిలోల శాకాహారం సిద్ధం చేస్తున్నాం. సేవా పఖ్వాడా ప్రచంరగత ఏడాది ప్రధానిమోడీ పుట్టినరోజు సందర్భంగాప్రారంభించారు. ఇక ఈ ఆహారాన్ని బిగ్‌షాహీ దేగ్ (ఒక పెద్దపాత్ర)లో సిద్ధంచేస్తారు. ఆహార పంపిణీ కోసం దర్గా 550 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగిస్తోంది.

## తొలగింపు ప్రక్రియ

>> దానికి ఒకటి లంకెపడి ఉండటంతో బయటకు తీయడం కష్టతరంగా మారింది. శుక్రవారం సాయంత్రం బోట్లను కలిపిఉన్న చిక్కుముడిని అబ్బులు బృందం విడదీసింది. బ్యారేజీ నుంచి 200 మీటర్ల దూరం వరకు బోట్లను పొక్లెయినర్‌తో లాగేందుకు చర్యలు చేపట్టారు. బోట్లకు గొలుసులు కట్టి బ్యారేజి నుంచి లాగాలని ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కేథార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు క్షేమం

**విజయవాడ సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** కేదార్‌నాథ్ యాత్రలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు సురక్షితంగా ఉన్నారు. వీరిలో కొంతమంది యాత్రికులు గుప్త కాశీకి చేరుకున్నారు. మరో ముగ్గురు యాత్రికులు కూడ మరి కాసేపట్లో గుప్తకాశీకి చేరుకోనున్నారు. ఆపదలో ఉన్నామని, కిందకు చేరుకోలేక పోతున్నట్లు శుక్రవారం పలువురు యాత్రికులు విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుని సంప్రదించారు. ఈ విషయాన్ని వెంటనే మంత్రి లోకేష్,సిఎం కార్యాలయం దృష్టికి ఎంపి తీసుకెళ్లారు. ఉత్తరాఖాండ్,కేంద్ర ప్రభుత్వ అధికారులతో మంత్రి లోకేష్,సిఎం కార్యాలయ అధికారులు మాట్లాడారు. దీంతో శనివారం వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. యాత్రికులు ఎంపీకి,లోకేష్‌కు,సిఎం కార్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు.

**పైడితల్లి అమ్మవారి జాతరకు సిఎం చంద్రబాబున ఆహ్వానించి ఎంపీ కలిశెట్టి**

విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతరకు హాజరుకావాలని సిఎం చంద్రబాబును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఢిల్లీలో కలిసి ఆహ్వానం అందచేశారు. పైడితల్లి అమ్మవారిని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్న రోజునే చంద్రబాబుకు బెయిలు లభించిందని పేర్కొన్నారు. విజయవాడలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు అంకితభావంతో చేపట్టిన సేవలకు ప్రజల్లో మంచి గుర్తింపు లభించిందన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని విపత్తులను ఎలా ఎదుర్కోవాలో రుజువు చేశారని కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు.

# తయారీ దిశగా ప్రణాళికలు!

>> వరకు లడ్డూలు రోజువారీగా భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. మరో లక్షలడ్డూలను బయటి ప్రాంతాల్లో భక్తులకు విక్రయాలకు పంపుతున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, సెలవురోజుల్లో లడ్డూలు మరిన్ని భక్తులకు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలో రోజుకు 5లక్షల లడ్డూలు నాణ్యతగా తయారుచేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతుండటంతో అందుకు తగ్గట్లు అవసరమైన లడ్డూప్రసాదాల తయారు చేయాలని అధికారులు ఆలోచన. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంది. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే ఆ మేరకు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్షమందికి చేరుతోంది. సాధారణరోజుల్లో సరాసరి 80వేలమంది నుండి 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. 85వేల వరకు ఉచిత లడ్డూప్రసాదం అందజేస్తున్నా మిగిలిన లడ్డూల్లో ఒక్కో భక్తుడు కనీసం 10లడ్డూలు అవసరమై కొనుగోలుచేసినా 3లక్షల వరకు అవసరమవుతోంది. రద్దీ మరీ విపరీతంగా పెరిగిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తుంటారు. టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ప్రోటోకాల్ శాఖలు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగుతున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ఏడాదిలో 15కోట్ల లడ్డూలు విక్రయాలు జరుగుతుండటం విశేషం. ప్రతినెలా కూడా 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్ననుదర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

**డిమాండ్ మేరకే 5లక్షలు లడ్డూలు !:**

తిరుమలేశుని దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు అవసరమని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేలవరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యం పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నారు.

తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో నాణ్యత ఉన్న ఆవునెయ్యి, మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి సా.6.12
శ్రవణం సా.6.48
వర్జ్యం : రా.10.26-11.53
దు.సా.4.37-5.26
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు ఎదురై చికాకులుపెడతాయి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిథునం:** పూర్వపు మిత్రుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకొంటారు. వస్తుసేకరణ.

**కర్కాటకం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటిపనినైనా సాధిస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తిచూపుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం:** కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ప్రయాణాలు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుండును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు పదోన్నతి అవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 682285
2nd Prize Rs.7000/- 06850
3rd Prize Rs.3500/-
21755 23577 24472 42523 48246
61760 77073 82268 84224 86245
4th Prize Rs.200/-
0316 0492 1086 1311 3106
4429 5792 7465 8540 9022
5th Prize Rs.100/-
0776 1198 1727 2079 2767
5276 8315 8597 9360 9862
6th Prize Rs.50/-
0061 1520 2844 5039 6414 8180
0067 1566 3050 5102 6585 8243
0134 1602 3058 5188 6690 8994
0341 1623 3066 5206 6723 9057
0363 1624 3315 5574 6743 9181
0656 1699 3386 5603 6858 9366
0784 1893 3389 5669 6933 9456
0866 1905 3474 5911 7003 9477
0930 1965 3607 5982 7127 9501
1040 2130 3786 6020 7219 9518
1085 2150 3871 6042 7402 9635
1142 2151 4066 6139 7528 9662
1352 2216 4285 6174 7621 9699
1374 2252 4286 6218 7629 9867
1376 2293 4304 6340 7683 9976
1407 2717 4702 6344 7833
1472 2725 4705 6395 7948

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 561597
2nd Prize Rs.7000/- 42707
3rd Prize Rs.3500/-
11726 17116 19008 21946 21953
31349 57885 59904 75822 93168
4th Prize Rs.200/-
0219 0608 0992 1661 1905
2983 5956 8360 9647 9698
5th Prize Rs.100/-
2580 3908 3941 4621 4797
4846 5662 7327 7730 9715
6th Prize Rs.50/-
0260 1861 3338 5333 7024 8353
0288 2102 3461 5361 7168 8401
0399 2163 3573 5395 7218 8427
0548 2193 3809 5475 7232 8550
0550 2194 3948 5979 7332 8571
0612 2251 3956 6061 7408 8828
0706 2356 4122 6086 7439 8863
0836 2505 4123 6207 7533 9080
0843 2525 4169 6237 7636 9193
0846 2528 4299 6344 7663 9264
0969 2657 4389 6347 7712 9537
1129 2839 4490 6404 7749 9819
1191 2847 4503 6564 7795 9884
1464 2848 4516 6602 7803 9920
1541 2909 4605 6745 7934 9969
1568 2935 4758 6828 7985
1756 3045 5155 6841 8146

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 440505
2nd Prize Rs.7000/- 86416
3rd Prize Rs.3500/-
07087 09423 24472 25687 40081
62012 66400 79989 85767 90533
4th Prize Rs.200/-
0640 1848 5027 5168 5421
5488 7111 7665 8706 9970
5th Prize Rs.100/-
1026 1272 4212 5250 6303
7465 8353 8763 9281 9919
6th Prize Rs.50/-
0176 2340 3940 5089 6419 8504
0330 2412 4090 5200 6615 8519
0503 2502 4143 5256 6699 8592
0582 2535 4144 5351 6866 8635
0795 2818 4177 5559 6930 8675
1205 3003 4231 5793 6996 8902
1224 3100 4309 5825 7065 8938
1292 3164 4405 5892 7106 8979
1303 3305 4446 5900 7135 9115
1311 3388 4575 6025 7466 9118
1398 3470 4596 6105 7617 9245
1449 3533 4612 6155 7672 9434
1576 3621 4619 6276 7788 9504
1717 3652 4654 6306 7797 9659
1901 3674 4688 6314 7817 9940
2019 3724 4907 6371 7867
2141 3818 4926 6372 8109

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 213900
2nd Prize Rs.7000/- 87456
3rd Prize Rs.3500/-
00485 02115 16893 17800 18695
22297 55486 55875 59779 64599
4th Prize Rs.200/-
1033 4446 4671 6492 7008
7881 8423 8501 8915 9235
5th Prize Rs.100/-
0714 1983 3990 4426 4593
4794 8240 8417 9495 9561
6th Prize Rs.50/-
0207 1347 3439 5186 6499 8528
0447 1393 3478 5236 6717 8700
0462 1499 3502 5277 6788 8721
0541 1620 3644 5314 6819 8980
0547 1738 3747 5336 6902 9007
0602 1763 3850 5533 6983 9029
0694 1804 3938 5555 7173 9077
0829 1887 4131 5732 7244 9102
0880 2163 4137 5777 7269 9282
1097 2191 4144 5804 7670 9296
1145 2527 4194 5919 7702 9369
1218 2530 4232 6044 7723 9393
1232 2843 4340 6078 7768 9413
1250 2997 4470 6085 7832 9771
1254 3014 4520 6180 8104 9830
1280 3062 4816 6285 8277
1284 3402 5163 6380 8393

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 672703
2nd Prize Rs.7000/- 64514
3rd Prize Rs.3500/-
14702 22335 29938 50191 54764
67805 71153 79042 91468 99516
4th Prize Rs.200/-
0669 0763 1619 3005 5740
7560 7958 8793 9102 9338
5th Prize Rs.100/-
0082 2004 2906 3165 3723
4312 5198 6151 6695 8358
6th Prize Rs.50/-
0009 1219 2829 4585 6595 8159
0066 1383 2998 4960 6637 8264
0140 1543 3437 5202 6675 8485
0147 1574 3464 5519 6690 8808
0152 1649 3775 5534 6694 8886
0208 1673 3839 5540 6782 8922
0221 1717 3956 5553 6808 8959
0353 1877 4053 5750 6881 9048
0417 1887 4127 5763 7101 9266
0633 1972 4146 5777 7298 9582
0635 1990 4232 6045 7392 9693
0784 2035 4262 6216 7502 9705
0967 2074 4284 6252 7618 9712
0981 2460 4293 6291 7747 9761
0997 2672 4351 6303 7845 9797
1113 2700 4482 6463 7861
1184 2746 4578 6548 8014

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375651
2nd Prize Rs.7000/- 50947
3rd Prize Rs.3500/-
18827 22201 35786 38049 50571
52149 60860 78170 82625 96018
4th Prize Rs.200/-
0132 1516 4276 5365 5934
6503 6961 7638 8172 9856
5th Prize Rs.100/-
2762 4742 6175 6475 6621
6978 7456 7971 8674 9028
6th Prize Rs.50/-
0076 1517 3224 4804 6669 8870
0085 1522 3278 4873 6679 8898
0342 1546 3348 4892 6865 8983
0355 1666 3455 4992 7063 9066
0435 1723 3457 5202 7217 9112
0531 1739 3527 5419 7612 9210
0560 1802 3837 5445 7650 9282
0636 1933 3860 5447 7791 9356
0802 2023 3862 5453 7950 9472
0898 2047 3896 5528 8094 9557
0993 2155 3957 5598 8117 9623
1052 2224 4122 6099 8184 9768
1160 2763 4202 6185 8383 9783
1180 2816 4360 6369 8467 9883
1187 2889 4381 6395 8676 9961
1295 3155 4397 6400 8756
1430 3212 4436 6611 8758

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592485
2nd Prize Rs.7000/- 77601
3rd Prize Rs.3500/-
00286 10860 14083 29820 31277
42365 47645 78879 92980 95522
4th Prize Rs.200/-
0011 0437 1582 2014 2650
3251 5264 6076 7487 9294
5th Prize Rs.100/-
0747 1940 2134 3168 3373
4350 4504 5271 5452 8217
6th Prize Rs.50/-
0030 1447 3031 4446 6462 8379
0152 1470 3041 4785 6601 8423
0174 1670 3166 4851 6608 8561
0212 1888 3349 4863 6730 8591
0247 1986 3564 5057 6827 8602
0488 2073 3566 5060 6900 8777
0648 2167 3645 5358 7057 8873
0850 2220 3666 5396 7167 8882
0885 2277 3855 5398 7334 8977
1026 2278 3901 5503 7581 9031
1117 2352 3961 5751 7618 9145
1241 2528 4047 5855 7660 9299
1292 2567 4155 5907 7889 9423
1320 2600 4182 5978 8003 9647
1350 2611 4231 6024 8029 9911
1380 2670 4287 6143 8183
1413 2883 4376 6438 8300

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 476136
2nd Prize Rs.7000/- 23252
3rd Prize Rs.3500/-
10407 28102 37915 47179 57115
64455 74486 82722 85649 89646
4th Prize Rs.200/-
0121 1235 2004 3706 4494
5061 7318 7592 8025 8693
5th Prize Rs.100/-
0323 4815 4911 6078 7029
7681 8240 8359 8963 9633
6th Prize Rs.50/-
0036 1534 2990 5827 7165 8910
0251 1692 2999 5894 7264 9080
0256 1751 3025 5895 7391 9094
0543 1841 3156 5941 7427 9225
0593 2188 3225 5950 7466 9271
0638 2247 3640 5971 7557 9386
0654 2273 3942 5981 7832 9432
0709 2324 4029 6113 7881 9559
0813 2334 4213 6128 7896 9573
0992 2347 4389 6138 7920 9593
1002 2463 4539 6356 8196 9782
1060 2478 4722 6562 8249 9786
1127 2521 4789 6563 8411 9850
1133 2799 5267 6886 8551 9857
1300 2819 5360 6946 8577 9913
1360 2919 5466 7056 8687
1447 2952 5790 7090 8713

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 854120
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
02051 03650 13138 31039 59953
72566 73500 77671 78836 88625
4th Prize Rs.200/-
0836 1412 2333 2431 2797
4111 4327 6660 7176 9287
5th Prize Rs.100/-
0930 1128 1307 1726 3713
6039 6179 8445 8463 9454
6th Prize Rs.50/-
0040 1778 3360 4659 6565 8958
0112 2059 3361 4851 6581 8962
0145 2100 3586 4937 6895 8990
0221 2212 3590 4960 6916 9123
0223 2218 3591 4966 7093 9172
0338 2433 3827 4990 7188 9246
0451 2437 3834 5035 7448 9277
0485 2440 3965 5260 7536 9303
0492 2502 4026 5465 7828 9322
0604 2540 4079 5504 7999 9370
0852 2623 4150 5510 8012 9430
1150 2692 4167 5530 8174 9491
1162 2967 4184 5917 8196 9720
1205 3013 4397 6046 8561 9961
1309 3041 4443 6357 8617 9962
1314 3068 4527 6466 8886
1437 3311 4593 6549 8911

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 528328
2nd Prize Rs.7000/- 51530
3rd Prize Rs.3500/-
04957 36516 38915 39942 47887
60529 65913 80065 84045 84745
4th Prize Rs.200/-
1301 1859 4995 5464 6158
8132 8404 8433 8872 8917
5th Prize Rs.100/-
1185 1702 3032 4326 5092
5095 5528 5896 6316 7568
6th Prize Rs.50/-
0050 1543 3011 5456 6917 8411
0140 1575 3584 5530 6933 8544
0339 1875 3749 5666 6936 8561
0378 1890 3967 5741 7012 8653
0478 1922 4190 5761 7066 8698
0512 1940 4328 5792 7135 8765
0578 2001 4406 5827 7286 8858
0579 2096 4490 5882 7422 8923
0676 2218 4524 6383 7534 9353
0715 2251 4660 6402 7562 9370
1035 2289 5057 6462 7924 9498
1064 2349 5078 6595 7974 9508
1193 2540 5182 6634 8054 9583
1251 2565 5206 6758 8215 9699
1270 2609 5262 6857 8251 9736
1359 2812 5372 6868 8252
1534 2939 5413 6909 8308

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 761345
2nd Prize Rs.7000/- 83567
3rd Prize Rs.3500/-
26193 37289 37842 48427 59317
59726 72139 72946 83916 94454
4th Prize Rs.200/-
0284 1098 2027 3448 3496
7366 8090 8274 8457 9115
5th Prize Rs.100/-
0195 0454 1459 1773 3556
6834 7794 7799 8579 9513
6th Prize Rs.50/-
0010 1591 3378 5338 6907 8353
0037 1593 3479 5340 7261 8632
0102 1609 3491 5424 7325 8879
0191 1646 3760 5542 7350 9188
0359 1778 3936 5587 7419 9227
0502 1819 4140 5789 7458 9259
0602 1830 4163 5822 7468 9457
0671 1888 4265 5979 7505 9500
0702 2092 4301 6155 7507 9503
0704 2113 4338 6229 7567 9555
0955 2509 4530 6235 7803 9596
1065 2548 4599 6256 7814 9633
1077 2558 4746 6347 7921 9695
1155 2730 4853 6350 7964 9739
1305 2989 5003 6418 7992 9759
1409 3004 5134 6465 8230
1570 3316 5329 6628 8269

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 982760
2nd Prize Rs.7000/- 69403
3rd Prize Rs.3500/-
14552 25304 36251 47725 58243
58833 69858 71909 82571 93416
4th Prize Rs.200/-
1985 2330 3264 5498 7160
7206 7340 7705 9839 9914
5th Prize Rs.100/-
0629 1240 3474 4057 6018
7635 8020 9305 9758 9908
6th Prize Rs.50/-
0097 1915 3997 5217 6956 8328
0178 2122 4043 5235 7074 8602
0270 2282 4083 5394 7120 8612
0322 2364 4174 5413 7164 8762
0345 2481 4190 5531 7172 8829
0388 2570 4344 5553 7265 8850
0441 2616 4372 5651 7287 8951
0565 2707 4593 5849 7294 9269
1127 2713 4616 5987 7334 9412
1360 2832 4705 6268 7365 9450
1364 3022 4737 6308 7426 9455
1464 3025 4808 6388 7740 9617
1530 3406 4875 6531 7796 9691
1538 3407 4880 6822 7803 9888
1714 3714 4894 6894 7889 9892
1781 3728 4930 6895 7992
1847 3924 5042 6952 8262



## జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు : నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఐదేళ్ళ పాలనే ఏపీకి అతి పెద్ద విపత్తు అని మంత్రి నాదెండ్ల మనోహర్ విమరి ్శంచారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా క్రింద గత ప్రభుత్వం రూపాయి కూడ చెల్లించలేదన్నారు. 2020 ఖరీఫ్‌నుండి రైతులకు పంట భీమా కూడ ఇవ్వలేదని చెప్పారు. వరద భాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అర్థం లేని విమర్శలతో వైకాపా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న వరద భాధితులను ఆదుకోవాలన్న ఆలోచనే జగన్‌కు లేదన్నారు. ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని చెప్పారు. ఎక్కడ కష్టమొచ్చినా జనసేన సైనికులు ముందుంటున్నారని ఆయనతెలిపారు. సహాయ కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములు కావచ్చు.నాయకుడు ఎలా ఉండాలో పవన్‌ను చూసి నేర్చుకోండి. ప్రతి పంచాయితీకి రూ.లక్ష చొప్పున విరాళమిచ్చారు. తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున సాయం చేశారు. ఈ వయసులో సిఎం చంద్రబాబు రాత్రింబడళ్ళు కష్టపడుతున్నారు. బుడమేరు గండ్లు పూడ్చి వాటర్ సీపేజ్ లేకుండా పనులు జరుగుతున్నాయి. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై చ్యలు తీసుకున్నాం అని నాదెండ్ల మనోహర్ చెప్పారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యుడు పిడుగు హరిప్రసాద్, జనసేన పార్టీ నిర్వహణ కమిటీ కన్వీనరు కల్యాణం శివ శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు.




రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం ఇమేజ్

## రైల్వే ఇటిటిసి సీనియర్.. ఇన్‌స్ట్రక్టర్ల పరీక్ష ఫలితాలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం (ఇటిటిసి)లో ఖాళీగా ఉన్న స ఈనియర్ ఇన్స్ట్రాక్టర్ల పోస్టులు భర్తీకి నిర్వహించిన పరీక్ష ఫలితాలకు సంబంధిత ఉన్నతాధికారులు విడుదల చేశారు. విజయవాడ నగరంలోని జోనల్ రైల్వే విద్యుత్ విభాగానికి చెందిన రైల్వే ఇటిటిసి కేంద్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ ఇన్స్ట్రాక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు జులై 02న రాత పరీక్షను నిర్వహించి, రాత పరీక్షలో 60 శాతం పై చిలుకు మార్కులు సాధించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని ఉత్తీర్ణులు పరిగణలోకి తీసుకొని ఫలితాలను విడుదల చేశారు. విజయవాడ డివిజన్‌కు చెందిన వారు ఏడుగురు,సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన వారు ఐదుగురు, గుంతకల్లు డివిజన్ నుంచి మరో ముగ్గురు అభ్యర్థులు క లిపి మొత్తం 15 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు.

ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు : తోకల దుర్గారావు, కె.రాంబాబు, ఎ.ప్రభోద్‌కుమార్, కె.శ్రీనివాస్, వై.శంకర్‌రావు, జి.శ్రీనివాసరావు, జి.నాగరమేష్, ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రీని వాసులు, జి.ఆనందు, సిహెచ్.శ్రీనివాసరావు, పి.ఆనందరావు, ఎజి.శ్రీపతి, టిఎస్ఎస్‌వి. జుపసాద్‌రావు, దాసం సతీష్‌లు ఉత్తీర్ణులు అయ్యారు. వీరికి సంబంధించిన మూడేళ్ల వార్షిక పనితీరు అంచనా నివేదిక (అపార్స్) వివరాలను ఆయా డివిజన్‌ల సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణీత కాల వ్యవధిలోగా జోనల్ ప్రధాన కేంద్రానికి పంపాలని, ఉత్తీర్ణత సాధించిన వారికి త్వరలో తరగతి గదుల బోధనా విధానాన్ని పరీక్షించేందుకు డెమో పరీక్షను నిర్వహించి ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలు కనబరిచిన అభ్యర్థులను సీనియర్ ఇన్స్ట్రాక్టర్లుగా ఎంపిక చేస్తామన్నారు.

## గత ప్రభుత్వం కారణంగానే ఆరోగ్యశ్రీకి రూ.2500 కోట్ల బకాయిలు!

### మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై వైఎస్ జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపించారు.ఐదేళ్లు జగన్ అధికారంలో ఉన్నారు. 8840 కోట్లు వైద్య కళాశాల నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉండగా 2120 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని ఆరోపించారు. దాంట్లో కూడా 700 కోట్లు బకాయిలు పడ్డారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చి మూడు నెలలు మాత్రమే మీరు ఐదేళ్లు పులివెందులలో ఆసుపత్రి కట్టారు, కళాశాలలు కట్టలేదని విమర్శించారు. పులివెందులలో సీట్లు అడ్డుకున్నారని ఆరోపణలు చేస్తున్నారని కళాశాల నిర్మాణం కాకుండా, వసతులు లేకుండా విద్యా ప్రమాణాలను ఎలా ప్రారంభించాలని ప్రశ్నించారు. రాజమంత్రిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వైద్య కళాశాల నిర్మాణంలో ఉందని, ఎన్ఎంసీకి నివేదికలు ఇచ్చారని తెలిపారు. వైద్య విద్య అందించాలంటే ప్రమాణాలుంటాయిని, వాటిని పాటించకుండా చేస్తే ప్రజల ప్రాణాలతో ఆడుకున్నట్టేనని వ్యాఖ్యానించారు సత్యకుమార్ యాదవ్ వైద్య విద్యకోసం ఎదురు చూస్తున్న విద్యార్తులు దీనిపై అవగాహన చేసుకోండని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 12 కళాశాలలో రాబోయే ఏడాదికి విద్యా సంవత్సరం ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇక మద్యంపై 10 లక్షల కోట్లు గత ప్రభ్తువం అప్పుపెట్టివెళ్లిందని గుర్తు చేశారు. ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని ఆరోపించారు. 13 సార్లు గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని యాజమాన్యాలు చెప్పినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 2500 కోట్లు బకాయిలు పెట్టింది వెళ్లిందని 652 కోట్లు మేం బకాయిలు చెల్లించామని వివరించారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే వేలాది కోట్లుబకాయిలు చెల్లించడం భారమే, కానీ, గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తామని అన్నారు. సదరన్ సర్టిఫికేట్ల అంశంలో సర్వే జరుగుతుందని తప్పుడు సర్టిఫికేట్లు పెట్టినవారి పెన్షన్‌లు తొలగిస్తామని ఎవరైన ఫేక్ సర్టిఫికెట్స్ ఇచ్చారని తేలితే వైద్యులపైన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్.హెచ్చరించారు.

## తిరుమల సమాచారం

### శుభలేఖ పంపితే శ్రీవారి ఆశీర్వచనం కానుక అందుకోవచ్చు

**- నెలరోజుల ముందే టిటిడికి పంపాలి**




**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాత వార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతూ ప్రతిరోజూ కల్యాణోత్సవం జరిపించుకుంటున్న తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీర్వచనం కోసం భక్తులు ఉవ్విళ్ళూరుతుంటారు. మరీ ముఖ్యంగా యువతీ యువకులు కాబోయే నూతన దంపతులు తమ పెళ్ళిరోజుకు నెలరోజుల ముందు శుభలేఖతో కూడిన చిరునామాను టిటిడికి పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీర్వదించిన వివాహకానుకను పూర్తి ఉచితంగా చేరవేస్తారు. ఇందుకోసం వివాహంనిశ్చయమైన నెలరోజులు ముందు మొదటి శుభలేఖను స్వామివారికి పోస్టులో పంపాల్సి ఉంటుంది. టిటిడికి అందిన వెంటనే ఆ చిరునామాకు వధూవరులు చేతికి కట్టడానికి కంకణాలు, అక్షతలు,వివాహ విశిష్టత తెలిపే పుస్తకం, కుంకుమప్రసాదం, పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనం బహుమతి పంపుతారు. శుభలేఖలను భక్తులు ఇఒ, టిటిడి పరిపాలన భవనం, కెటిరోడ్డు, తిరుపతి -517501 చిరునామాకు పంపాల్సి ఉంటుంది.

### 17న అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 17వతేదీ మంగళవారం ఉదయం అనంత పద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

### 18న తిరుమలలో గరుడసేవ



**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలో శ్రీనివాసుడికి అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ 18వతేదీ బుధవారం జరగనుంది. పౌర్ణమి సందర్భంగా ఆరోజు రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ జరుగుతుంది. ఈనెల 18వతేదీ పౌర్ణమిన గరుడసేవ నిర్వహిస్తున్నారు.

### భక్తులతో తిరుమల కిటకిట - వెంకన్న సర్వదర్శనానికి 16గంటలు



**తిరుమల,సెప్టెంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు....వారాంతం కావడంతో గోవిందుని దర్శనం కోసం తిరుమలకు భక్తులు పోటెత్తారు. రెండవశనివారం, ఆదివారం, సోమవారం మిలాద్ ఉన్ నబీ కారణంగా సెలవు రావడంతో ఇష్టదైవం దర్శనం చేసుకోవడానికి లక్షమందికిపైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయానికి తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు కంపార్టుమెంట్లు భక్తులతో నిండాయి. సర్వదర్శనం కోసం 16గంటలు సమయం పడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘు దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ మూడురోజులు కొనసాగుతుందని భావిస్తున్నారు.

## సిఎం సొంత జిల్లాలో సమర్ధనాయకత్వం కరవు!

### - పార్టీ ప్రక్షాళన చేస్తే తప్ప బలోపేతం కాదంటున్న తెలుగుతమ్ముళ్లు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన దక్షత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పార్టీ పరిస్థితి పట్టించుకోవాలని తెలుగుతమ్ముళ్ళు కోరుతున్నారు. తిరుపతి జిల్లాతో బాటు సిఎం ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో పార్టీకి సమర్ధనాయకత్వం అవసరమని చెబుతున్నారు. గత ఐదేళ్ళలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి అధికార వైసిపిని ఎదుర్కోలేక కొందరు తెలుగుతమ్ముళ్ళు, నేతలు కోవర్టులుగా మారారని ఏకంగా కార్యకర్తలు చంద్రబాబు, యువనేత లోకేశ్‌కు మొరపెట్టుకున్న విషయంవిదితమే. అలాంటి నేతల పేర్లను స్వయంగా బయటపెట్టి అధినేతలకు వివరించారు. అయినా అప్పటి పరిస్థితుల్లో రెండు జిల్లాల్లోని పార్టీలో కోవర్టులుగా మారిన, పనితీరు మారని నేతలపై అధిష్టానం వేటు వేయలేకపోయారనేది ఇప్పుడు కొందరు టిడిపి నేతలు, కార్యకర్తల్లో అసహనం,అగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందరి సహకారంతో....కార్యకర్తల ధైర్యంతో ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 14 అసెంబ్లీస్థానాలకు గాను తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మినహాయించి 13 మంది ఎమ్మెల్యేలు టిడిపి వారే. ఇప్పుడు పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు బహిరంగంగానే వినిపిస్తున్న వ్యాఖ్యలు. తిరుపతిలో పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుగుణమ్మ తమ వర్గాన్ని తప్ప పార్టీని ,కార్యకర్తలను పట్టించుకోవడంలో విఫలం చెందారని పార్టీ అధిష్టానంకు ఫిర్యాదులు అందాయి. అంతేగాక తిరుపతి ఎమ్మెల్యే జనసేన పార్టీ ఆరణి శ్రీనివాసులు టిడిపి నేతలను, కేడర్‌ను పక్కన పెట్టి, తన వారిని అందలం ఎక్కిస్తున్నారనే విధంగా వ్యవహరిస్తున్నారనేది కార్యకర్తల వాదన. చంద్రబాబునాయుడు శరిష్మాతో పూర్తిగా అధికారంలోకి వచ్చిన టిడిపి ఇప్పుడు చిత్తూరు జిల్లాలో పార్టీని ప్రక్షాళన చేస్తే తప్ప పనిచేయని వారిని, కోవర్టులను పక్కన పెట్టలేరని కార్యకర్తలు బహిరంగంగా చెబుతున్నారు. దీనిపర్యవసానమే చిత్తూరు ఎంపిగా టిడిపి దగ్గుమళ్ళ ప్రసాదరావు గెలవగా, తిరుపతి రాజంపేట పార్లమెంట్ స్థానాల్లో వైసిపి ఎంపిలు గెలిచారనేది ఇందుకు నిదర్శనమంటున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎంపి అభ్యర్థిని కోల్పోవాల్సి వచ్చిందని తెలుగుతమ్ముళ్ళ వ్యాఖ్యలు. ఇక రాజంపేట ఎంపి అభ్యర్థిని పార్టీలో నేతలు సమన్వయంతో లేకపోవడంతోనే ఓడిపోయారనేది అంచనా. జడ్పీ ఛైర్మన్, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు అన్నీ వైసిపి చేతిలో ఉన్నాయి. పైగా పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాధ రెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిలను ఎదుర్కోవడానికి ఇప్పుడున్న పార్లమెంట్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు వైసిపినేతలను ఎదుర్కోవడం కష్టమని ప్రజలు ,టిడిపి కార్యకర్తలు ఘంటాపథంగా చెబుతున్నారు. పెద్దిరెడ్డి ప్రభావంతోనే తిరుపతి ,రాజంపేట ఎంపిలు గెలిచారనేది ఎన్‌డిఎ కూటమికి తెలిసిన విషయం. ఆయన వ్యవహారంపై రెండు జిల్లాల్లో టిడిపి నేతలు ఎవరూ కూడా విమర్శించే స్థాయిలో లేరనేది కార్యకర్తల్లో ఆవేదన. చిత్తూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జి సిఆర్ రాజన్ వైసిపిని ఎదుర్కొనే స్థితిలో లేరంటున్నారు. తిరుపతి పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్ పై పలు ఆరోపణలు అదిష్టానం వద్దకెళ్ళాయి. పార్టీ నాయకత్వంలో లోపం కొట్టొచ్చినట్లు కనిపించినా జగన్‌పై వ్యతిరేకత మెజార్టీతో టిడిపి గెలిచిందని జనం విశ్వాసం. ఇప్పుడు బాబు సొంత జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయాలంటే కొత్త నాయకత్వం అవసరమని తమ్ముళ్ల అభిప్రాయం.

## తెలుగు సాహిత్య పరిమళం కవయిత్రి మొల్ల సాహిత్యం : మంత్రి కొల్లు రవీంద్ర

### తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహం విజయవాడలో ఆవిష్కరణ



కవయిత్రి మొల్ల విగ్రహ ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర ఇన్‌సెట్ మొల్ల విగ్రహావిష్కరణ

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తొలి తెలుగు కవయిత్రి మొల్ల. తెలుగుజాతి గర్వించే కవ యిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాస్త్ర శాఖామాత్యులు కొల్లు రవీంద్రఅన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి. నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి. తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం . అచ్చ తెలుగు పదాలతో రామాయణం రచించిన మొదటి కవియిత్రి మొల్ల,. ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి. కొల్లు రవీంద్ర రాష్ట్ర ఎక్సైజ్ గనులు, భూగర్భశాస్త్ర శాఖామాత్యేలు మహా కవయిత్రి ఆతుకూరి మొల్ల మాండలికంలో రచనలు చేసిన తొలి తెలుగు కవయిత్రి అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అభినందనమయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్‌కు కుమ్మరిశాలివాహన సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్యఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవియిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులుచదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలనేఇ మంత్రొ కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు ప్రపంచదేశాల్లో ఇప్పటికి మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణ ఒక్కటే అని అన్నారు. మహా కవియిత్రి మొల్ల అని తెలుగు రచయిత కావడమన అదృష్టమన్నారు.ఎంఎల్సీలు దువ్వారపు రామారువు కె.ఎస్.లక్ష్మణరావు ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్ గద్దే రామ్మోహన్ యార్లగడ్డ వెంకట్రావ్ కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. మంత్రి అతిధులను ఘనంగా సత్కరించారు.

## మాజీ సిఎం జగన్ విదేశ పర్యటనపై అస్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ జగన్ విదేశీ పర్యటనపై అస్పష్టత నెలకుంది.ఆయన విదేశాలకు వెళ్ళేందు సీబీఐ కోర్టు అనుమతిని పొందారు.ఈ క్రమంలో ఆయన పాస్‌పోర్టు సమస్య పరిష్కారం అయింది.అయితే ఆయన విదేశీ పర్యటనపై ఎటువంటి ప్రకటన వెలువడలేదుఈ నేపథ్యం జగన్ మరోసారి బెంగుళూరు వెళ్ళారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బెంగుళూరుకు వెళ్ళడం జగన్‌కు ఇది తొమ్మిదోసారి కావడం గమనార్హం.జగన్ లండన్ పర్యటపపై ఇంకా క్లారిటీ రాలేదు.నిజానికి జగన్ 3 నుండి 25 మధ్య లండన్ వెళ్తానంటూ అభ్యర్ధనకు హైదరాబాద్ సిబిఐ కోర్టు అనుమతి తెలిపింది.

## శ్రీకాళహస్తి యాగశాలలో 'పవిత్రోత్సవాల' పూజలు



యాగశాలకు పట్టు వస్త్రాలను తీసుకెళుతున్న డిప్యూటీ ఇఒ కృష్ణారెడ్డి,డాక్టర్ స్వామినాధన్, సురేష్ గురుకుల్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం యాగశాలను ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో యాగశాలను ఏర్పాటు చేసారు. ఆలయంలో నిర్వహిస్తున్న సేవలు,అభిషేకాల్లో తెలిసి తెలియక జరిగే అపచారాల నివృత్తికి ప్రయాశ్చిత్తంగా పవిత్రోత్సవాలను నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో యాగశాల ఏర్పాటు చేసారు. ఇక్కడ పూజలకు ఆలయంలోని ఈశాన్య మూల ఏర్పాటు చేయబడిన యాగశాలలో హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ హోమాలతోపాటు కలశస్థాపన జరిపారు. ప్రతి రోజూ ఇక్కడ హోమాలు నిర్వహిస్తారు.చివరి రోజు ఇక్కడ పూర్ణాహుతి జరిపి ఆలయాధికారులు,ధర్మకర్తల మండలి సిబ్బందికి పవిత్రాలు అందిస్తారు. పూజా కార్యక్రమాల్ని ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచనలతో పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షించారు. ఆలయ ఇఒ ఎన్‌వి యస్ఎన్ మూర్తి, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు ఉన్నారు.అలంకార మండపం నుంచి పవిత్రాలను యాగశాల వద్దకు చేర్చారు.అక్కడ ప్రత్యేకంగా కలశాలను ఏర్పాటు చేసారు. పూజలు, హోమాలు నిర్వహించారు.

**పవిత్రాల ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా శనివారం ఆలయంలోని నాలుగు ప్రకారాల్లో పవిత్రాలను ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సారధ్యంలో ఊరేగింపు జరిపారు.ఆలయంలో సంప్రదాయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో యాగశాల వద్ద శనివారం ఉదయం అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పూజలు నిర్వహించగా సుగంధ ద్రవ్యాలను తట్టల్లో నాలుగు ప్రకారాల్లో ఊరేగింపు జరిపారు. ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్(అచ్చితా గురుకుల్) ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్, నాగభూషణం యాదవ్ వెంటరాగా ఊరేగింపు జరిపి యాగశాలలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు.

## తిరుపతిలోని సినిమాథియేటర్‌లో ప్రియురాలు కోసం ఇద్దరు విద్యార్థులు ఘర్షణ

### -ఎంబియూ విద్యార్థులుగా గుర్తించిన పోలీసులు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి సమీపంలోని ఎంబియులో వైద్యకోర్సును అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు ప్రియురాలైన తోటి విద్యార్థిని కోసం ఘర్షణ పడ్డారు. తిరుపతినగరంలోని ఓ సినిమాథియేటర్‌లో శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. థియేటర్‌లోనే యువతి సమక్షంలో మరో స్నేహితుడిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో సంచలనంగా మారింది. తిరుపతి ఈస్టు పోలీసుల వివరాల మేరకు.....ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన లోకేశ్ (18)చంద్రగిరి సమీపంలోని ఎంబియూలో పారామెడికల్ కోర్సు చదువుతున్నాడు. అదే తరగతిలో చదువుకుంటున్న తిరుపతిజిల్లా సూళ్ళూరుపేటకు చెందిన (18)యువతి, కార్తీక్(18)ఇద్దరూ కూడా అదే యూనివర్సిటీలో పారిమెడికల్ కోర్సు చదువుతున్నారు. కార్తీక్,యువతి కలసి శనివారం మధ్యాహ్నం తిరుపతిలోని సినిమాథియేటర్‌కు వచ్చారు. అదే థియేటర్‌కు లోకేష్ కూడా రావడంతో వారిద్దరూ వెనుక సీట్లో కూర్చున్నారు. సినిమా చూస్తుండగానే కార్తీక్ పథకం ప్రకారం తెచ్చుకున్న కత్తితో లోకేశ్‌పై దాడిచేసి పొట్టభాగంలో పొడిచాడు. దీంతో అక్కడ కొంత ఘర్షణ జరిగింది. కత్తితో పొడిచిన వెంటనే కార్తీక్, యువతి పరారయ్యారు. రక్తంతో ఉన్న విద్యార్థిని థియేటర్ సిబ్బంది వెంటనే రుయా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి ఈస్టు పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన లోకేశ్‌ను తరలించారు.

### 16న గుజరాత్ పర్యటనకు సిఎం చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఈ నెల 16నగుజరాత్ పర్యటనకు వెళ్ళనున్నారు.కేంద్ర నూతన,పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో గాంధీనగర్‌లో జరిగే 4వ గ్లోబల్ రెన్యువల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్,ఎక్స్‌పో (ఆర్‌ఈ-ఇన్వెస్ట్ 2024)లో ఆయన పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు 16న ప్రధాన మోడీ ప్రారంభించనున్నారు. ఉపరాష్ట్రపతి జగన్‌దీప్ ధన్‌ఖడ్ ప్రారంభోన్యాసం చేయనున్నారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్,గుజరాత్,మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్నాయి.

## భవిష్యత్తులో వరద ప్రవాహానికి అడ్డులేకుండా కల్వర్టులు నిర్మిస్తాం :మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద నీరు దాదాపు తగ్గిపోయిందని ఏపి పూరపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్ళల్లో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామన్నారు.విజయవాడ నగరం లోని కండ్రిక,బోస్‌నగర్,జరనలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతో పాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకుంటూ వెళ్ళారు.

CSB Bank Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 23rd September 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 12.09.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| VISAKHAPATNAM | | | | | |
| 1 | NATTI APPALARAJU | 3413045 | 1 | 19874 | 4.6 |
| KAKINADA | | | | | |
| 2 | ILAPAKURTY GAVARRAJU | 7429968 | 4 | 210889.91 | 43.81 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

ANDHRA PRADESH | 15 September 2024

15-9Pg6exHMNWJQE.qxd:15-9Pg6exHMNWJQE.qxd 1/1/02 8:49 AM Page 1



# నగరంలో గ్యాస్ లీకేజీ కలకలం!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పైపులైను నుంచి గ్యాస్ లీకేజ్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కలకలం రేపింది. అపారమైన చమురు, సహజ వాయువులు నిక్షేపాలు వెలికి తీసి రవాణా వ్యవస్థలో తరచుగా జిల్లాలో పైపులు నుంచి గ్యాస్ లీకేజ్ సంభవించడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ఈ మామిడి కుదురు మండలంలోని నగరం గ్రామంలో బైపాస్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా వంతెన నిర్మిస్తున్నారు. ఈ వంతెన సమీపంలోని కాలువ నీటిలో శనివారం బుడగలు రావడాన్ని గమనించిన స్థానికులు గ్యాస్ లీకేజీ అవుతుందన్న పుకార్లు వ్యాపించాయి.

దీంతో ఓఎన్‌జీసి అధికారులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని వారు తీసుకుని వచ్చిన పరికరంతో పరీక్షలు నిర్వహించి అది గ్యాస్ లీకేజీ కాదని తేల్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో గ్యాస్ లీకేజీ సమాచారం వైరల్ కావడంతో స్థానికంగా కలకలం రేపింది.

# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు

**- విజయవాడలో కుప్పం టిడిపి తరపున ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, నేతలచే పంపిణీ**



విజయవాడలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు

**కుప్పం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** :సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున సహాయక కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. విజయవాడ నగరం 30వ డివిజన్‌లో రెండు వేల మంది వరద బాధితులకు 1500రూ.ల విలువ చేసే నిత్యావసర వస్తువులను ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీ కాంత్, ఎ మ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం తదితరులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబునాయుడు తరహాలో కుప్పం ప్రజలు ముందుకు వచ్చి అండగా నిలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున వరద బాధితులను ఆదుకునేందుకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు.

కాగా కుప్పం తెదేపా తరపున వరద బాధితులకు దుప్పట్లు, టవళ్లు, ప్లేట్లు, గ్లాసులు, సోపులు, బకెట్లు, ఇతర అవసరమైన సామగ్రిని కిట్ల రూపంలో పంపిణీ చేశారు.

కార్యక్రమాల్లో రాష్ట్ర నేత గోపీనాథ్, కుప్పం మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతమ్ సింగ్, తిలక్‌వర్మ సూపర్ సెంచరీలు

**- పటిష్ట స్థితిలో ఇండియా ఏ - రెండో ఇన్నింగ్స్‌లో 380/3 డిక్లేర్డ్**

**- ఇండియా డీ లక్ష్యం 488 - అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీ...ఇండియా బీ 309/7 - బౌలింగ్‌లో రాణించిన ఇండియా సీ బౌలర్ అన్షుల్**

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో జరుగుతున్న ఇండియా డీ జట్టు క్రీడాకారులు ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సూపర్ సెంచరీలు చేశారు.దీంతో ఇండియా ఏ జట్టు పటిష్ట స్థితిలో ఉంది.ఇండియా సీ,బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా బీ జట్టు క్రీడాకారుడు



అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీతో కదంతొక్కాడు.ఇండియా బీ జట్టు ఎదురీదుతోంది.ఇండియా సీ బౌలర్ అన్షుల్ 5 వికెట్లు తీసుకున్నాడు.

**ఇండియా డీ లక్ష్యం 380/3:** శనివారం మూడో రోజు ఓవర్‌నైట్ స్కోర్ 115/1తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు 98 ఓవర్లలో రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 380 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది.జట్టులో ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సెంచరీలతో అదరగొట్టారు.ప్రతమ్ సింగ్ 189 బంతుల్లో 12 ఫోర్లు ఒకసిక్సర్ సహాయంతో 122,తిలక వర్మ(నాటౌట్) 193 బంతుల్లో 9 ఫోర్ల సహాయాంతో 111 పరుగులు చేశారు.మరో బ్యాట్స్‌మెన్ శాశ్వత్ రావత్ 88 బంతుల్లో 64(7ఫోర్లు) అర్థ సెంచరీతో అకట్టుకున్నాడు.ఇండియా డీ జట్టు బౌలర్లలో సౌరబ్ కుమార 2,శ్రేయస అయ్యార్ ఒక వికెట్ తీసుకున్నారు.మొదటి ఇన్నింగ్స్ అధిక్యం కలుపుకోని ఇండియా ఏ జట్టు,ఇండియా డీ జట్టుకు 488 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.కాగా ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు 19 ఓవర్లలో వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది.జట్టులో యస్ దుబె 15,రికీ బుయి 44 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.ఇండియా బౌలర్ ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీసుకున్నాడు.

**అభిమన్యూ మెరుపు సెంచరీ:** ఇండియా సీ తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా బీ కెప్టెన్ అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీతో అదరగొట్టాడు.ఓపెనర్‌గా బరిలో దిగిన ఈశ్వరన్ చేడచక్కని షాట్లతో అలరించాడు.262 బంతుల్లో 12 ఫోర్లు సిక్సర్ సహాయంతో 143 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు.మరో ఓపెనర్ నారాయణ్ జగదీషన్ 70 పరుగులు చేశాడు.వీరిద్దరు మినహా మిగతా బ్యాట్స్‌మెన్‌లు పెద్దగా రాణించలేదు.ఇండియా సీ బౌలర్ అన్షుల్ కాంబోజ్ 5 వికెట్లు తీసుకోని,ఇండియా బీ జట్టును కట్టడి చేశాడు.ఆట ముగిసే సమయానికి ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 309 పరుగులు చేసింది.ఇండియా సీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 525 పరుగులు చేసిన విషయం విధితమే

# దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి కార్యదర్శి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం ఏపి ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనానంతరం ఇఓ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు పలికారు.



ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్నకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- ఆలయాభివృద్ధికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాభివృద్ధికి ఆలయ ప్రధానార్చకులు ఎల్‌విఎస్ బద్రీనాథ్‌బాబు కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- ఆకట్టుకున్న హారికథాగానం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం హరికథాభాగవతార్ నెమ్మలూరు చంద్రశేఖర్ ప్రదర్శించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు భక్తితన్మయాలతో హరికథాగానాన్ని ఆద్యంతం వీక్షించి హర్షాతిరేకాలను వెల్లడించారు. ఇటువంటి కళా ప్రదర్శనలను అందించడానికి ఇఓ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర్‌ను సన్మానించి దుర్గమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ కళాకారులను కళలను భక్తులకు చేరువ చేయడానికి శ్రీ అమ్మవారి కళావేదికపై ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హరికథాగానానికి తబలా తో లక్ష్మినారాయణ , హార్మోనియంతో వై అప్పారావులు సహకరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో టైరు బరస్ట్ జరిగిన ఘటన**

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో కొత్తపల్లికి సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ఐదు మందికి గాయాలయ్యాయి. కర్నాటక రాష్ట్రం దొడ్డబళ్ళాపురం నుండి తమిళనాడు రాష్ట్రంలోని కంచీపురంలో దైవ దర్శనానికి ఒక కుటుంబం ఇన్నోవా వాహనంలో బయలుదేరింది. ఈ ఇన్నోవా వాహనం బంగారుపాళ్యం మండలం కొత్తపల్లి వద్దకు వచ్చే సరికి ఇన్నోవా ముందు టైరు ఒక్కసారిగా పగలడంతో స్పీడుగా వెళ్తున్న ఇన్నోవా అదుపు తప్పింది. అదుపు తప్పిన ఇన్నోవా రహదారిపై వున్న డివైడర్‌ను స్పీడుగా వెళ్ళి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దొడ్డ బళ్ళాపురంకు చెందిన కెజి గంగరా జయ(56), కెఎన్ లక్ష్మీ(35)లు మృతి చెందారు. ఈ ప్రమాదంలో కె.జి.శ్రీనివాసమూర్తి(51), కెఎన్.తనూజ(36), కె.జి.సుచిత్ర(48'), ఎన్.ఉషా (32', కెజి ధరణి(22)లు గాయపడ్డారు. వీరిని ప్రథమ చికిత్స నిమిత్తం బంగారు పాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి నుండి గాయపడిన వారిని కోలార్, బెంగళూరు ఆసుపత్రులకు తర లించారు. మృతి చెందిన ఇద్దరి మృతదేహా లను శవ పరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి భక్తుల కళ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. రెండు వారాలుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది.సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే నాలుగువేలకు పైగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. వరుస సెలవులు ప్రారంభం కావటంతో ఆలయాలకు రద్దీ పెరుగుతుంది. ఈ నేపధ్యంలో శనివారం ఆలయంలోని స్వామి అమ్మవార్లతో పాటు ఇక్కడ వెలసిన అభయ వెంకటేశ్వరునికి అభయమిచ్చి ఆదుకో స్వామి అని కష్టాలు,కన్నీళ్ళురాకుండా కాపాడమని శనీశ్వరుని భక్తులు వేడుకున్నారు. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని



ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి.ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. శనివారం శివయ్య సన్నిధి భక్తులతో కిట కిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారుతుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలో లా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు

సూచిస్తున్నారు. .వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు.వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు.

# వరద బాధితుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించిన తెలుగు జవాన్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఇండియా-చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తూ దేశ సేవలో ఉన్న జవాన్‌లు వరద భాధితుల గురించి తెలుసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చిన విన్నూత్న విషయమిది. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడతో పాటు పట్టణంలో వరదలో అనేక ఇళ్ళులు నీట మునిగి చాలా నష్టం జరిగిందనే విషయం తెలుసుకున్న ఐటిబిపిఎఫ్(ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్‌లు చలించిపోయారు. వరద భాధితులకు సాయపడాలనే ఉద్దేశ్యంతో,సమాజం పట్ల తమకున్న సేవా భావాన్ని తెలియచేయడం కోసం తమ వంతు సహాయంతో రూ.30వేలను విరాళాలుగా సేకరించి భాధిత కుటుంబాలకు ఐటిబిపిఎఫ్ ఏఎస్ఐ హలవత్ నాగేశ్వరరావు(కూసుమంచి,ఖమ్మం జిల్లా)ద్వారా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖర్‌బాబుకు వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు రూపేణా అందించారు. ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ వరద భాధితుల సహాయార్థం గొప్ప మనసుతో సమాజానికి తమ వంతుగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో విరాళం ఇచ్చిన ఐటిబిపిఎఫ్ తెలుగు జవాన్లకు హవలత్ నాగేశ్వరరావు ద్వారా అభినందనలు తెలిపారు.



# టాలివుడ్ నటి సమంతకు ఉమన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 17:** దక్షిణాది చలనచిత్రనటి సమంతా రూత్‌ప్రభుకు ప్రతిష్టాత్మక ఐఐఎఫ్ఎ అవార్డు లభించింది. సమంతను వుమన్ ఆఫ్‌ది ఇయర్ ఆవార్డుతో సత్కరించనున్నట్లు ఇండియన్ ఫిలిమ్ అకాడమీ ఉత్సవం అవార్డుల కమిటీ ప్రకటించింది. అబూ దాబిలోని యాస్ ఐలాండ్‌లో ఈనెల 27వ తేదీ జరిగే అవార్డులప్రధానోత్సవంలో సమంతకు ఈ పురస్కారం ప్రధానంచేస్తారని నిర్వాహకులు తెలిపారు. చలనచిత్ర రంగంలో సమంత సాధించిన అనితర సాధ్యమైన లక్ష్యాలకు గుర్తుగా ఈ అవార్డును బహూకరిస్తున్నట్లు ఐఐఫ్ కమిటీ ప్రకటించింది. దక్షిణాది చలనచిత్ర రంగాన్ని మొత్తం విశ్వవ్యాప్తంచేయడంలో ఐఐఫ్ఎ కీలకంగా పనిచేస్తోందని, తనను ఈ అవార్డుకు ఎంపికచేయడం ఎంతో ఆనందంగా ఉందని తాను ఎంతో థ్రిల్ ఫీలవుతున్నట్లు ఆమె చెప్పారు. అయితే తనహద్దులు బాధ్యతలను కూడా ఈ అవార్డు గుర్తు చేస్తుందని, మరింతగా బాధ్యతాయుతంగా వ్యవహ రిస్తూ చలనచిత్ర రంగంలో మరింత ముందుకు వెళ్లాలన్నదే తన లక్ష్యమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన సిటాడెల్, హనీబన్నీ, బంగారం రెడీ అవుతున్నాయి.

# విద్యుత్ కేంద్రాలకే కొరత లేకుండా బొగ్గు

## సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం తెలిపారు. ఇందుకు అనుగుణంగా రోజుకు 2 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గును ఉత్పత్తి, రవాణా చేయల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బొగ్గు తీసేందుకు వీలుగా భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా నిల్వ ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు పంపులను వినియో గించాలని సూచించారు. ప్రధానంగా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడం లో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అదే సమ యంలో వర్షాల వల్ల గత మూడు నెలలో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్తగూడెంలోని వికెఓసికి తొలి దశ అటవీ అనుమతులు లభిం చినందున రానున్న రెడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 శాతానికి సుంకం పెంపు

## రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచడంతో తెలంగాణ రైతులకు భారీ ఊరట లభించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. కేంద్రానికి తాము చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుందని, అందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపినట్లు శనివారం ఒక ప్రకటనలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 నుండి 27.5 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వల్ల దాన్ని సాగు చేసే రైతులు నిరాశపడ్డారని, ఫలితంగా ఈ సాగుపై ప్రతికూల ప్రభావం పడిందని వివరించారు. రాష్ట్రంలో పామాయిల్ సాగును లాభాసాటిగా మార్చి రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి కోరినట్లు వెల్లడించారు. దీంతో తన విన్నపం మేరకు స్పందించిన కేంద్రం 27.5 శాతానికి పెంచిందని పేర్కొన్నారు. ఫలితంగా ప్రస్తుతం టన్నుకు 14,392 రూపాయలుగా ఉన్న పామాయిల్ గెలల రేటు సుంకం పెంపు వల్ల కనీసం 1,500 నుండి 1,700 రూపాయల వరకూ పెరిగి, 16,500 రూపాయలు దాటే అవకాశం ఉందన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 9,366 మంది రైతులు లబ్దిపొందు తారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం 44,400 ఎకరాల మర పామాయిల్ తోటలు ఉండగా, తద్వారా 2.80 లక్షల టన్నుల గెలలు దిగుబడి అవుతున్నాయని తెలియచేశారు.

# ఎమ్మెల్యేలు రోడ్డెక్కి తన్నుకుంటే చర్యలు తప్పవు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హెచ్చరిక

**కరీంనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బాధ్యత గల ఎమ్మెల్యేలు బజారు నపడి తన్నుకోవడం బాధ కలిగించిందని వ్యాఖ్యానించారు. శనివారం ఉమ్మడి, కరీం నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవ హారంపై ఆయన స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కోట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందని బీఆర్ఎస్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును కూడా గుంజుకు న్నారని మండిపడ్డారు. ఆసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని తాము కోరుకుం టున్నామని, అందుకే తాము కేసీఆర్ సభకు రావాలని కోరుతున్నామన్నారు.

# తెలంగాణలో నేటి నుంచి మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు షురూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ఉదయం గాంధీభవన్‌లో లాంఛనంగా ప్రారంభిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారావ్ తెలిపారు. తెలంగాణలో అత్యధిక మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా ఎదుగాలనికోరారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తే మరిన్ని సంక్షేమపథకాలు కొత్త రంగాల్లో అభివృద్ధికి బాటలువేస్తుందని ఆమె తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం మెంబర్‌షిప్‌లాంఛ్ ప్రోగాంలోగోను ఆమె విలేఖరుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భగాఆమె మాట్లాడుతు తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కలిగించిందని అదే విధంగా రూ.500 గ్యాస్ , రూ.200 యూనిట్లు ఫ్రీగా కరెంటు ఇస్తున్నదని దీనివల్ల కేంద్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల పెరిగిన ద్రవ్యోల్బణంతో పెరిగిన ధరలనుంచి కొంత ఉపశమనం లభించిందన్నారు.

# వడ్ల టెండర్లలో రూ.750కోట్ల కుంభకోణం

**నిధులను స్వాహా చేసే ప్రయత్నం**

**ఇప్పటికే భారీ నష్టాల్లో సివిల్ సప్లై కార్పొరేషన్**

**సిబిఐ విచారణ చేయాలని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35లక్షల టన్నుల వడ్ల టెండర్‌లలో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ.750కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని ఆరోపించారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొన్నవారికి వేల కోట్ల రూపాయల సామర్థం ఉండాలని నిబంధనలు విధించి, తమ అనుయాయలకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారన్నారు. ఎక్కువ మంది బిడ్డింగ్‌లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశ ముండదని, నిబంధనలు విధించి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా చేశరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువ ధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయలను అక్రమాలకు, అవకతవకలకు కారణమైందన్నారు.

90 రోజుల్లో 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ.7250కోట్ల ప్రభుత్వం ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గర నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై శనివారం నాటికి గడువు దాటిపోయిందని, గడువు దాటిపోయినా ప్రభుత్వం బిడ్డర్లకు కనీసం పెనాల్టీలు ఎందుకు వేయలేకపో యిందని ప్రశ్నించారు. అదేవిధంగా కట్టినటువంటి డిపాజిట్‌ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదన్నారు. మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టి వడ్లు కొనుగోలు చేసిందో అంత వాళ్ల దగ్గరున్న స్టాక్‌కు డబ్బు చెల్లిస్తామన్న కూడా ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్‌పెడితే బిడ్డర్లు 90 రోజుల్లో రూ.7245 కోట్ల బిడ్డర్లకు ప్రభుత్వంకు చెల్లించి వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా, కానీ అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ.2230 కోట్లు చెల్లించి బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిచేసి కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండిపడ్డారు. అంటే క్వింటాలుకు రూ.227 చొప్పున టన్నుకు రూ.2270 బిడ్డర్‌లు మిల్లర్ల దగ్గర నుంచి అదనంగా వసూలుచేశారన్నారు. ఈ అదనంగా వసూలు చేసిన డబ్బు ఎక్కడి వెళ్లిందన్నారు. 2024-25 ఖరీఫ్‌లో దాదాపు 75లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందకే గోదాంలను ఖాళీ చేసేందుకు టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వ మాటాల్లో చిత్తశుద్ధి లేదన్నారు. బిడ్డర్లు దక్కించుకున్న వ్యక్తులు ఇప్పటి వరకు కనీసం 10లక్షల టన్నుల ధాన్యం కూడా లిఫ్ట చేయలేదన్నారు.

2023-24 ఖరీఫ్‌లో కొన్నటువంటి 30లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ 2023-24 రబీలో కొన్నటువంటి 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయన్నారు. మరి త్వరలో 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారన్నారు. ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రాబోయే పంట మళ్లీ రోడ్డు పాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.

అంతేకాకుండా క్వింటాలుకు 2007 రూపాయలు చొప్పున కొన్న బిడ్డరు, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్‌తో కలిపి ధర పెరగనుండడంతో ఈ వడ్లను ఈ సైక్లింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే వేల కోట్ల నష్టాలో ఉన్న సివిల్ సప్లై కార్పోరేషన్ దాదాపు 55 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో కార్పోరేషన్ పూర్తిగా అథ పాతాళానికి పోవడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగినటువంటి అవకతవకలపై న్యాయ నిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితతో గవర్నర్ దృష్టి తీసుకెళ్తామని, అదేవిధంగా సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేయడానికి బిజెపి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు సంగప్ప, విఠల్, మురళీధర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

15-9Pg5.qxd:15-9Pg5.qxd 1/1/02 8:13 AM Page 1



# మీ సోదరిగా వచ్చా..ఇదే నా చివరిప్రయత్నం



## వైద్యుల నిరసన శిబిరంలో సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారంకేసులో డిమాండ్ల సాధనకోసం వైద్యులుచేస్తున్న నిరవధిక ఆందోళనలో అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్షా శిబిరానికి వెళ్లి వైద్యులనుద్దేశించి ప్రసంగించారు. నేను ముఖ్యమంత్రిగా మీవద్దకు రాలేదని, మీ పెద్దసోదరిగా మాత్రమే వచ్చానని అన్నారు. స్వాస్థ్యభవన్‌ఎదుట జూనియర్ వైద్యులు గత నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యాహ్నం నిరసన శిబిరానికి సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. ఆమెను చూడగానే న్యాయం కావాలి అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలుచేసారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఇదే నా చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో తాను కూడా విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చలకోసం చాలారోజులనుంచి ఎదురుచూస్తున్నా భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్‌చేసేందుకు ఇక్కడకు వచ్చాయి. ముఖ్యమంత్రిగా కాదు మీ దీదీ అంటే సోదరిగా వచ్చా నాకు సిఎం పదవి ముఖ్యం కాదు నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడిపించడంలేదు. బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నట్లు మమతా బెనర్జీ అన్నారు.

ఎండా,వానాల్లోను మీరు రోడ్లపై ఆందోళనచేస్తుంటే నాకు ఎన్నో నిద్రలేని రాత్రులు ఎదురయ్యాయని, మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనంచేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీకర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దుచేస్తున్నా. దర్యాప్తును వేగవంతం చేయాలని సిబిఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లోచేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెనర్జీ అన్నారు. తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకూ రాజీకొచ్చే ప్రసక్తేలేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సిఎం అక్కడినుంచి వెళ్లిపోయారు. మీనిరవధిక ఆందోళన వల్ల అటు మీ కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నాయని, అనేకమంది రోగులు వైద్యం అందక చనిపోయారని అన్నారు. తానేమి ఉత్తరప్రదేశ్ తరహా కార్యాచరణ అమలుచేయనని మీరు ఎంతోశ్రమిస్తున్నారని, మీరెంత ముఖ్యమో నాకు తెలుసునని ఆమె అన్నారు. ఇదే నాచివరి ప్రయత్నం అని మీకు నాపై నమ్మకం ఉంటే మీ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ ఉందని, పదవ తేదీవరకు మాత్రమే గడువు ఇచ్చిందని గుర్తుచేసారు. మీరు ఇబ్బందిపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదని, మీసోదరిగా మిమ్మల్ని విజ్ఞప్తిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆమె చెప్పారు. తానుసైతం 26 రోజులపాటు సింగూర్‌లో ఆందోళన చేసానని ఆనాడు తనవద్దకు ప్రభుత్వపరంగా ఎవ్వరూ రాలేదని ఆమె అన్నారు. ఆమె దీక్షాశిబిరానికి రావడంపై వైద్యులు స్వాగతించారు. పారదర్శకమైన సమావేశం జరగాలని, ఐదు డిమాండ్లపై చర్చలుజరగాలని వారు చెప్పారు. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంలో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, వారిలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌పైనా కఠిన చర్యలుండాలని డిమాండ్‌చేసారు. అలాగే కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్‌గోయల్ రాజీనామా చేయాలని, ఆరోగ్యశాఖ కార్యదర్శి నారాయణ్ స్వరూప్‌నిగమ్ కూడా రాజీనామా చేయాలన్నారు. హెల్త్‌కేర్ వర్కర్లు పనిచేసే చోట సరైనభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెదిరింపుల ధోరణులు నిర్మూలించాలని వారు కోరుతున్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, కేరళ సిఎం పినరయ్ విజయన్ తదితరులు

# 15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

## వేలకోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు శంకుస్థాపన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:**ఓవైపు హర్యానా, జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూనే ప్రధానిమోడీ ఆదివారం నుంచి మంగళవారం వరకూ మూడు రాష్ట్రాల్లో పర్యటనకు వెళుతున్నారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 660కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు భూమి పూజ, మరికొన్నింటిని జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే జార్ఖండ్ నుంచే ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటనలోభాగంగా ఎనిమిది వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేస్తారు. అలాగే ప్రపంచ స్థాయి పునరుత్పత్తి ఇంధన ఇన్వెస్టర్ల సదస్సును ఆయన ప్రారంభిస్తారు. ఈసందర్భంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కూడా ప్రారంభిస్తారు. మహిళా సంక్షేమానికి ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తున్నారు. అలాగే భువనేశ్వర్‌నుంచే ప్రధానమంత్రి 26 లక్షలమంది ప్రధానిమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు కుటుంబాల ఎంపికకోసం ఈసందర్భంగా గృహనిర్మాణ శాఖ రూపొందించిన ఆవాస్‌ప్లస్2024 యాప్‌ను కూడా ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారులతో ముచ్చటిస్తారు. అహ్మదాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించి గిఫ్ట్‌సిటీవరకూ మెట్రోలో ప్రయాణిస్తారు. ఒక్క గుజరాత్‌లోనే ఎనిమిది వేలకోట్ల విలువైన ప్రాజెక్టులుప్రారంభిస్తారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లా హజారిబాగ్ పట్టణంలో కోచింగ్ డిపోకు శకుంస్థానచేయడంతోపాటు మాధుపూర్ బైపాస్ లైన్‌కు శంకుస్థాపనచేస్తారు. గిరిధ్ జైసిధ్ హజారిబాగ్ పట్టణాలమధ్య దూరాన్నిఈ బైపాస్‌లైన్ తగ్గిస్తుంది. గుజరాత్‌లో భుజ్‌నుంచి అహ్మదాబాద్‌కు వందే మెట్రో రైలును ప్రారంభిస్తారు. మొట్టమొదటిసారిగా 20 కోచ్‌ల వందేభారత్‌ను వారణాసినుంచి ఢిల్లీకి ప్రవేశపెడుతున్నారు. ఒడిశాలో కోటిమంది మహిళలకు లబ్దిచేకూరేందుకు వీలుగా మొట్టమొదటిసారి సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ స్కీం కింద 21ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ఐదేళ్లపాటు 50వేల రూపాయలు అందుకుంటారు. రెండు సమాన వాయిదాల్లో పదివేల వంతున ఆతర్వాత అందిస్తారు.అలాగే భువనేశ్వర్‌లోనే 2800 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు భూమి పూజనిర్వహిస్తారు. జాతీయ రహదారులప్రాజెక్టులకు సంబంధించి వెయ్యికోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 14 రాష్ట్రాలపరిధిలో సుమారు పది లక్షలమంది లబ్దిదారుల పిఎం ఆవాస్‌యోజన పక్కాగృహాల లబ్దిదారుల గృహప్రవేశం వర్చు వల్‌గా ప్రారంభిస్తారు.

# మోడీ పర్యటనవేళ జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ల మోత!



**శ్రీనగర్, సెప్టెంబరు 14:** కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో మరో నాలుగురోజుల్లో అసెంబ్లీ ఎన్నికలుప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో వరుసగా ఉగ్రదాడులు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. మరోవైపు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్ పర్యటనకు ముందు ఈపరిణామాలు చోటుచేసుకోవడంగమనార్హం. బారాముల్లా జిల్లాలోని పట్టాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘావర్గాలనుంచి పక్కాసమాచారం వచ్చింది. దీంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు అర్థరాత్రి దాటిన తర్వాత సంయుక్త ఆపరేషన్‌చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుఝామున భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హత మైనట్లు ఆర్మీ నార్తర్న్ కమాండ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకుముందు కతువా జిల్లాలో రైజింగ్‌స్టార్ కార్ప్స్ జమ్ముకాశ్మీర్ పోలీసులు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. సుదీర్ఘంగా కొనసాగిన ఈఎన్‌కౌంటర్‌లో ముందు రోజు రాత్రి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు కిష్త్వార్ జిల్లాలో ఉగ్రవాదులతోజరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. వారిలో ఒకరు జూనియర్‌కమిషన్డ్ అధికారి కావడం గమనార్హం. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారంతో యాంటి టెర్రిస్ట్ ఆపరేషన్ చేపట్టగాఈఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధానిమోడీ శనివారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. దోడా జిల్లాలో జరిగే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. కిష్త్వార్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో యాంటి టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

ఈ ప్రాంతాల్లోవరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని ఈజిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి. జమ్ము కాశ్మీర్‌లో ఈనెల 18న తొలివిడతపోలింగ్ జరుగుతుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్ రాంబన్, దోడాతోపాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24స్థానాలకు పోలింగ్‌జరగనుంది.



## అంతరిక్షం నుంచే ఓటు వేయనున్న సునీతా విలియమ్స్!

**వాషింగ్టన్, సెప్టెంబర్ 14:** బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తాజాగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాలో త్వరలోనే జరగబోయే ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ ఎన్నికల్లో తాము అంతరిక్షం నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సునీత, విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఐఎస్ఎస్ నుంచే ఓటు వేయాలనుకుంటున్నట్లు వీరిద్దరు తెలిపారు. బ్యాలెట్ కోసం మా అభ్యర్థనను కిందకు పంపించాం. అమెరికా పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం మా కీలక కర్తవ్యం. మా విధిని నెరవేర్చు కునేందుకు నాసా సహకరిస్తుంది అని విల్‌మోర్ వెల్లడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ ఓటు మాబాధ్యత. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురుచూస్తున్నా అని ఆనందం వ్యక్తం చేశారు.

## టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం

### అభిమానులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** మద్యం విధానానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిన్న రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సిఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై ఢిల్లీలో నిషేధం ఉండటమే ఇందుకు కారణం. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

## ఏమో.. నా మనసు మారొచ్చేమో!

### కమలాహారిస్‌తో మరో డిబేట్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి డిబేట్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ హోరాహోరీగా తలపడ్డారు. ఈ క్రమంలో తాను కమలా హారిస్‌తో మరో డిబేట్‌కు సిద్ధంగా లేనని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఆయన తన మాట మార్చేశారు. తన మూడ్‌బాగుంటే చర్చలో పాల్గొంటానని వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియాలో విలేకరుల సమావేశంలో ఆయన కమలాహారిస్‌తో మరో చర్చకు సిద్ధమేనా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# అమెరికాలో మన జర్నలిస్టును అవమానించిన కాంగ్రెస్



## ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 14:** అమెరికాలో మన జర్నలిస్టును కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్‌స్వాతంత్ర్యానికి సారథులుగా ప్రకటించుకునేవారు ఈ పరిస్థితికి కారణమయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం జమ్మూకశ్మీర్ పర్యటనలో జర్నలిస్టుపై దాడి గురించి ప్రస్తావిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ఎంపి రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఒక జర్నలిస్టుపై దాడి జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ బృందం ఆ ఘటనకు పాల్పడినట్లు వాటి సారాంశం. వారు ప్రేమ దుకాణాలు నడుపుతున్నామని ప్రచారం చేసుకుంటుంటారు. కానీ అమెరికాలో మన జర్నలిస్టును అవమానించారు. ఈ ఘటన విదేశీ గడ్డపై మన గౌరవాన్ని తగ్గించింది. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదు' అని ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. వారు కేంద్రంలో అధికారంలోకి రావాలనుకునేది ప్రజలను జైలుకు పంపడానికా? లేక ప్రజల కోసం పనిచేయడానికా? అని ప్రశ్నించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు వెల్లడించారు. ఎలాంటి ఎజెండా లేనప్పుడు ప్రజలను జైలుకు పంపాలని అనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఖర్గే 400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు? వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు అని బిజెపిపై విమర్శలు చేశారు. నాలుగు రోజుల్లో తొలివిడత ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో ఈరోజు ప్రధాని మోడీ దోడా జిల్లాలో పర్యటించారు.

వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి అని దుయ్యబట్టారు. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

# వైద్యులపై దాడికి కుట్ర..




## టిఎంసి సంచలన ఆరోపణలు

**కోల్‌కతా, సెప్టెంబర్ 14:** నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. మమతాబెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసిందుకు కొన్ని విపక్ష శక్తులు యత్నిస్తున్నాయని విమర్శించింది. ఈ ఆరోపణలకు ఒక వీడియో క్లిప్‌ను రుజువుగా చూపింది. ఈనేపథ్యంలో ఆరోగ్యవిభాగం ప్రాంగణం సమీపంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కుట్రతో ప్రమేయం ఉందని అనుమానిస్తోన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి టిఎంసి ఓ ఆడియో క్లిప్‌ను విడుదల చేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల సంభాషణ వినిపించింది. స్వస్థ్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడికి ప్లాన్ చేసినట్లు అందులో వినిపించింది. దీనిని సుమోటోగా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్లిప్‌తో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ సిపిఎం నేత కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే స్వస్థ్ భవన్ వద్ద మంగళవారం నుంచి వైద్యులు నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో మెడికల్ సెక్టార్‌లో జరుగుతోన్న అవకతవకల గురించి వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆరోగ్య విభాగంలోని ఉన్నతస్థాయి అధికారులపై వేటు వేయాలని వారు పట్టుబడుతున్నారు. అలాగే బాధితురాలి కుటుంబానికి న్యాయం దక్కాలంటూ వారు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారితో చర్చలు జరిపేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే చర్చల విషయంలో ప్రభుత్వం, వైద్యుల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. దీనికి ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ జూనియ్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాకు సైతం పంపారు.

# ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్‌కుంభకోణంపై సిట్ ఛార్జిషీట్



**బెంగళూరు, సెప్టెంబరు 14:** జనతాదళ్ సెక్యూలర్ ఎంపిప్రజ్వల్ రేవణ్ణపై సెక్స్ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) 1690 పేజీలతో మూడో ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టుకు ఛార్జిషీట్‌ను నివేదించిన సిట్ కొన్ని అనూహ్యమైన వివరాలను కూడా పొందుపరిచింది. ఈ నివేదికలో బాధితుల వివరాలను కూడా వెల్లడించింది. లైంగికంగా విపరీతంగా వేధించేవాడని అకృత్యాల సమయంలో మహిళలు నవ్వాలని బెదిరిస్తుండేవాడని, అనేక సార్లు తుపాకిని చూపించి మాపై అత్యాచారాలుచేసినట్లు బాధిత మహిళలు వాంగ్మూలం ఇచ్చినట్లు ఛార్జిషీట్‌లో వివరించింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో రేవణ్ణ ఈ లైంగిక దాడులన్నింటినీ విడియోలు తీసి వాటిపై ఎవరికి చెప్పినా వాటిని సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించేవాడన్నారు. ప్రజ్వల్‌కు ఉన్న హోలేనరిసిపుర నివాసంలోని మూడో అంతస్తు గదిలో ఈ అకృత్యాలు జరిగేవని ప్రతి మహిళపై జరిగే అత్యాచారాన్ని ముందు జాగ్రత్తగా విడియోలు తీసేవాడని మహిళలు తెలిపినట్లు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ ఛార్జిషీటులో ఒక ఎమ్మెల్యే సాక్ష్యం కూడా పొందుపరిచారు. ప్రజ్వల్ ఒక బాధితురాలితోజరిగిన వాగ్వాదాన్ని స్వయంగాచూసానని, ఇద్దరూ హాజరయిన ఒక కార్యక్రమంలో ఆమహిళను గెస్టుహౌస్‌కు రావాలని బెదిరించారని, ఆ తర్వాత ఆమెను బెదిరించి లైంగికంగా లోబరుచుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించినట్లు ఛార్జిషీట్‌లో సిట్ వెల్లడించింది. తమ దర్యాప్తులో సుమారు 120 సాక్షులను ప్రశ్నించామని, సుదీర్ఘ వాంగ్మూలాలు సేకరించినట్లు వెల్లడించింది.

పదేపదే అత్యాచారంకింద సెక్షన్ 376(2)ఎన్, బెదిరింపులు 506, ఆమోదనీయం కాని లైంగిక వైఖరి 354(ఎ)(1), నేరపూరితంగా ఒత్తిడి లొంగుబాటు 354(బి),354(సి),ఐటి చట్టం పరిధిలోని పలు సెక్షన్ల కింద కేసులునమోదు చేసినట్లు ఛార్జిషీటులో పొందుపరిచారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్‌రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 19న కర్ణాటక హైకోర్టు విచారణచేయనున్నది.

# ఆధార్ అప్‌డేషన్‌కు మరో మూడునెలలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్‌చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగుస్తున్నవేళ మరోమారు ఈ గడువును పొడిగించారు. ఆధార్ జారీ సంస్థ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఒక ప్రకటనచేస్తూ 2024 డిసెంబరు 14వరకూ పెంచుతున్నట్లు తెలిపింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాల మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకోవచ్చు. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్‌చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువుపత్రాలు అందించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్‌ద్వారా మాత్రమే లభిస్తాయి. పేరు, పుట్టినతేదీ,చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిసాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో 50 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందు ఆధార్ వెబ్‌సైట్‌లో ఆధార్‌నెంబరుతో లాగిన్ అయిన తర్వాత రిజిస్టరు అయిన మొబైల్ నంబరుకు ఒటిపివస్తుంది. ఆ తర్వాత క్లిక్‌చేస్తే వివరాలన్నీ స్క్రీన్‌పైకి వస్తాయి. వివరాల్లో సవరణ ఉంటే చేసుకుని ఉన్న వివరాలను మరోసారి పరిశీలించుకుని నెక్స్ట్‌పై క్లిక్‌చేయాలి. తర్వాత డ్రాప్‌డౌన్ లిస్ట్‌లో డాక్యుమెంట్లు ఎంచుకోవాలి. డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్‌చేసి సబ్మిట్‌పై క్లిక్‌చేయాలి. 14 అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబరు వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకూ వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవచ్చు.

# అణ్వాయుధాల తయారీ పెంపునకు కిమ్ ఆదేశం

**ప్యాంగాంగ్(ఉ.కొరియా), సెప్టెంబరు 14:** నిత్యం క్షిపణులు శక్తివంతమైన బాంబుల పరీక్షలతో కవ్వించే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు. అణ్వాయుధాల తయారీలో కీలకమైన యురేనియం శుద్ధికేంద్రాన్ని సందర్శించి శత్రుదేశాలపై మరింత ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసారు. ఆ కేంద్రానికి కిమ్ వెళ్లిన చిత్రాలను శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతున్న దృశ్యాలను ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యకలాపాలగురించి కిమ్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యురేనియం శుద్ధి కేంద్రం సాంకేతికస ఆమర్థ్యం పట్ల కిమ్ సంతృప్తి వ్యక్తంచేసారని మీడియా సంస్థ వివరించింది. ఈ కేంద్రానికి సంబంధించి చాలా ఏళ్లుగా గోప్యత పాటించిన ఉత్తరకొరియా కొత్తగా ఆచిత్రాలు బయటపడటంపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. శుద్ధికేంద్రం సందర్శించిన తర్వాత ఒక రాకెట్ లాంచర్‌ప్రయోగాన్ని కిమ్ వీక్షించారు. అనంతరం ప్రత్యేకదళాలు శిక్షణపొందుతున్న ప్రాంతానికి వెళ్లి వారితోగ్రూప్ ఫోటో దిగారు. ఈ క్రమంలోనే గన్‌చేతపట్టి కాల్పులు జరిపారు. యురేనియం శుద్ధికేంద్రం ఎక్కడ ఉంది. దానివద్దకు కిమ్ ఎప్పుడు వెళ్లారన్న వివరాలు సంస్థ వెల్లడించలేదు.

2010లో యోంగ్‌బ్యోన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రాన్ని ఉత్తరకొరియా తొలిసారి బాహ్య ప్రపంచానికి చూపించింది. అప్పట్లో దానిని అమెరికా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఇటీవలి కాలంలో యోంగ్‌బ్యోన్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో శుద్ధీకరణ సౌకర్యాలను మరింత విస్తరించుకున్నట్లు ఉపగ్రహ చిత్రాల ఆధారంగా తెలుస్తోంది.

## యథేచ్ఛగా నిల్వమాంసం అమ్మకాలు

### ప్రజలు ఆరోగ్యంతో చెలగాటం - చోద్యం చూస్తున్న వెటర్నరీ , మున్సిపల్ అధికారులు



ఆరిలోవ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఆదివారం వచ్చిందంటే చాలు మటన్, చికెన్ కొనేందుకు మాంసం ప్రియులు ఎగబడతారు. ఎంత ఖరీదైన కొనేందుకు వెనకాడరు. ఇదే అదునుగా చేసుకొని హనుమంతవాక హైవే రోడ్డులో కుళ్లిన తలకాయలు, కాళ్ళు, నిల్వమాంసాన్ని యథేచ్ఛగా అమ్మకాలు జరుపుతూ ప్రజలు ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. అప్పటిలో హనుమంతవాకలో పశువదశాల ఉండేది. అయితే ఇక్కడ ఉన్న పశువదశాలను మారికవలసకు తరలించి ఏళ్ల గడుస్తున్న కొంత మంది మాత్రం ఇక్కడ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మారికవలస పశువధశాలలో వధించిన మేకలను ఇక్కడ అమ్మకాలు జరుపుతున్నామని కొనగోలదారులను మోసం చేస్తున్నారు. అధిక ఆదాయం కోసం వారాల కొలిది నిల్వ చేస్తున్న మేక తలకాయలు, కాళ్లు, నిల్వ మాంసం అమ్ముతున్నారు. ఇంత బహిరంగంగా కుళ్లిన మాంసాన్ని అమ్ముతున్నా వెటర్నరీ మున్సిపల్ అధికారులు మాత్రం అటువైపు చూడకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి మాంసం తింటే వివిధ వ్యాధులతో రోగాలు బారిన పడడం కాయమని కొనుగోలదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒడిశా నుండి దిగుమతి అయిన కుళ్లిన కాళ్ళు, తలకాయలు, నిల్వ మాంసం అమ్మకాలు చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనధికారికంగా కుళ్లిన మాంసాన్ని విక్రయిస్తున్న వ్యాపారులపై కేసులు పెట్టాలని కోరుతున్నారు.

**గత నెలలో అమ్మకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకున్నాం జీవీయంసీ వెటర్నరీ అధికారి కిషోర్...**

హనుమంతవాక హైవేలో ఇష్టానుసారంగా నిల్వమాంసం అమ్మకాలు జరుపుతున్నా వారిపై గత నెలలో చర్యలు తీసుకున్నామన్నారు. నిల్వ తలకాయలు, మాంసాన్ని సీజ్ చేసి జరిమానా కూడా విధించామని జీవీయంసీ వెటర్నరీ అధికారి కిషోర్ తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగ రీత్యా విజయవాడ వెళ్ళవల్సి వచ్చిందని, నిల్వ మాంసం అమ్మకాలు జరుపుతున్న వారిపై సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అక్టోబర్ 6న వైజాగ్ జూ మారధాన్

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



వైజాగ్ ట్రైల్ రన్నింగ్ అసోసియేషన్ అధ్వర్యంలో అక్టోబర్ 6వ తేదీన వైజాగ్ జూ మార్థాన్ 3వ ఎడిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు కార్యక్రమ నిర్వాహకులు రేస్ డైరెక్టర్ డా. కృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు మారథాన్ సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు విశాఖ లోని ఓ ప్రయివేటు హోటల్లో జరిగిన సమావేశంలో నిర్వాహుకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కు నుంచి ఈ మారథాన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈమార్గాలో నాలుగు రకాలు ఉన్నాయని 21కే, 10కే 5కే, 3కే పేరిట ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మారథన్‌లో పాల్గొనే క్రీడాకారులు నగర ప్రజలంతా ఆసక్తి ఉన్న వారంతా ముందగా తమ పేర్లను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విట్రా.రన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. విజేతలకు 3లక్షల క్యాష్ ప్రైజ్ ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు యోగేష్ రవి, శ్రీరామ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం పాలెంలో ఘనంగా అన్నసంతర్పణ



### ముఖ్య అతిథిగా గరే గురునాథ్ హాజరు

మధురవాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గణపతి ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పిఎం పాలెంలో వేపాచెట్లు పార్కు వద్ద విజేత సూపర్ మార్కెట్ రహదారి సమీపంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు కెవిఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్ పాల్గొని ఆయన చేతల మీదుగా ప్రసాదాన్ని అందజేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆరోవార్డ టిడిపి బిసిసెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, కుప్పక రామకృష్ణ మైనార్టీ సెల్అబ్బుల్ భాష కొల్లి బాబ్జి పాపారెడ్డి, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు భరణి పరశురాం ఎస్ కె హిమబిందు బేబి పోలిపిల్లి గౌరీ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రులు

### భారీ అన్నసంతర్పణ... బారులు తీరిన కాలనీ వాసులు

మధురవాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



కొమ్మాది వైఎస్సార్ కాలనీలో వైఎస్ఆర్ యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా శ్రీవరసిద్ధి వినాయక నవరాత్రులు ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతెంది. ఇందులో భాగంగా సామూహిక సహస్ర కుంకుమార్చన గణపతి హోమం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ధాతలు పిళ్లా యోగేశ్వరరావు, అబ్బిరెడ్డి, సురేష్ షరీఫ్, సహాయ సహకారంతో సుమారు 3వేల మందికి పైగా భక్తులుకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈకార్యక్రమం లో భక్తుల కోలనీ వాసులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## 17న తెలుగుశక్తి ఆధ్వర్యంలో టిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలను వాల్తేర్ అప్ లాండ్స్‌లో గల టిఎస్సార్ నివాసంలో ఈనెల 17వ తేదీ ఉద యం 9 గంటలకు తెలుగుశక్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చనున్నట్టు తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపాఉ. ఈ కార్యక్రమానికి టిఎస్సార్ అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## ఎన్‌విపి లా కళాశాలలో నేషనల్ మూట్‌కోర్టు పోటీలు ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



ఎన్‌విపి న్యాయ కళాశాలలో వ్యవస్థాపకుని పేరిట 'నేషనల్ మూట్ కోర్టు పోటీలు–2024'లను ఎయు రెక్టార్ ప్రొఫెసర్ కిషోర్‌బాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విజయవంత మైన న్యాయ వాదిగా ఉండటానికి అవసరమైన లక్షణాలను తన సందేశం లో వివరించారు. గౌరవ అతిధి ప్రొఫె సర్ వై.వి.సత్య నారాయణ, మాజీ వైస్‌చాన్సలర్ దామోదరయ్య, విశ్వవిద్యాలయం వ్యవస్థాపక అధ్యాపకులు ఎన్‌విపి న్యాయక ళాశాల వైస్‌చాన్సలర్ తాము ఎదగడానికి మంచి అవకాశాన్ని ఇచ్చారని, అతనితో పాటు నలు గురు వ్యవస్థాపక అధ్యా పక సహచరులు కూడా పేరు పొందారని పేర్కొన్నారు. వివిధ యూనివర్శటీలకు వైస్ చాన్సలర్‌గా సేవలందించే స్థాయికి ఎదిగారన్నారు. దేశవ్యాప్తంగా ఎన్‌విపి న్యాయకళాశాల పూర్వవిద్యార్థులు అడ్వకేట్ రవీంద్రప్రసాద్, విశాఖ బార్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షుడు అడ్వకేట్ బాబు పాల్గొని వారి న్యాయవృత్తిలో విజయం సాధించడానికి ఈ కళాశాల మంచి పునాదిని అందించిందన్నారు. కాలేజి కరస్పాండెంట్ డా.ఎస్‌పి.రవీంద్ర మాట్లాడుతూ ఈ నేషనల మూ ట్‌కోర్ట్ సోటీలో పాల్గొన్న విద్యార్థులకు వారిని ప్రోత్సహించిన యాజమాన్యాలకు రవీంద్ర కృజుతలు తెలిపారు. ఈన్యాయకళాశాల ఇప్పటి వరకు 12000 మంది న్యాయవాదులను తయారుచేసిం దన్నారు. 15 మంది ప్రము ఖ విశ్రాంత న్యాయమూర్తుల సమక్షంలో న్యా విద్యార్థులు వాదప్రతివాదనలతోతమ ప్రతిభను కనబరిచారు.

## విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారానికి యాజమాన్యాలు సత్వర చర్యలు చేపట్టాలి

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



విద్యార్థులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యల ఫిర్యాదుల పరిష్కారానికి యాజమాన్యాలు సత్వర చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండుసీతారాం పేర్కొన్నారు. ఎంవిపికలనీఓని శ్రీసత్యసాయి విద్యావిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు సంయుక్తంగా పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన బాలల హక్కుల పరిరక్షణలో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది పాత్రపై జరిగిన అవగాహనా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్. వరలక్ష్మి అధ్యక్షతవహించారు. అనంత రం విద్యార్థులకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యార్థ ఫిర్యాదుల బాక్స్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది కీలక పాత్రధారులుగా నిలవాలని పిలుపుని చ్చారు. తమ కమిషన్‌కు ఉపాధ్యాయులు, స్కూల్ వాచ్‌మెన్లు, బస్‌డ్రైవర్లు, తదితర సిబ్బందిపై అనేక ఆరోపణలతో లేఖలు అందుతూనే ఉన్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నామన్నారు. వీటిపై అవగాహన కోసం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సిపిలకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు.

## అన్నదానం మహాదానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

భోత్రా షిప్పింగ్ కంపెనీ, శ్రీసాయి సమేత చారిటబుల్‌ట్రస్టు (ఈస్ట్‌పాయింట్ కాలనీ) సంయుక్తంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఎయిర్‌పోర్టు అథారిటీ పార్కింగ్ ఏరియాలో శనివారం భారీ అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోత్రా షిప్పింగ్ కంపెనీ ప్రతినిధి అజిత్ బోత్రా, శ్రీసాయి సమేత చా రిటబుల్‌ట్రస్టు ఈస్ట్‌పాయింట్ కాలనీ సెక్రటరీ అబ్బులు మాట్లాడుతూ 'అన్న దానం మహాదానం' అన్నారు. ఈ సందర్భంగా 1500 మందికి పైగా అన్నదా నం నిర్వహిం చినట్టు తెలిపారు.

## బుద్ధ గయ విముక్తి కోసం 'శాంతియుత కొవ్వొత్తులతో' ప్రదర్శన

### రాష్ట్ర కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



భారత జాతీయ టివి ఛానళ్ళు బుద్ధ గయ విముక్తి ఆందోళ నను బహిర్గతం చేయకూడదంటున్నాయని, టివి చాణెళ్ళు తప్ప నిసరిగా ఈ విషయాన్ని ప్రసారం చేయాలని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ విజ్ఞప్తిచేసారు. ఈ విషయమై శనివారం సాయంత్రం అప్పుఘర్ బౌద్ధ విగ్రహం నుండి 'కొవొత్తులతో శాంతియుత ప్రదర్శనను నిర్వహిస్తున్నామన్నారు. బుద్ద గయ ఆక్రమణ, ప్రపంచమే కాదు భారతీయ బౌద్ధులమైన మనకు కూడా తెలియని విషయాన్ని నేడు ఆలిండియా బౌద్ధ వేదిక ఈ విషయాన్ని వెల్లడించిందన్నారు. అన్ని బౌద్ధు సంస్థలు బౌద్ద గయాను విముక్తిచేయడం తమ కర్తవ్యంగా భావిస్తాయన్నారు. మరుగున పడిన మా ఉద్యమంను జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా తెలియచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బోరవేణుగోపాల్ గౌతమ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బుద్దిస్టులు పాల్గొని తమ నిరసనను తెలియచేసారని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు బోర వేణుగోపాల్ గౌతమ్ కోరారు.

## ఘంటసాల సుమధుర స్వరాలు గౌరవ అధ్యక్షుడిగా కట్టా మల్లేశ్వరరావు

### అలరించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి



జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

నగరానికి చెందిన ఘంటసాల సుమధుర స్వరాలు సంగీత సంస్థ ఆధ్వర్యంలో శనివరం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో 'కిత్తే హై గుల్ యహా' శీర్షికన నిర్వహించిన హిందీ తెలుగు సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా అలనాటి నేటి మేటి తెలుగు హిందీ చిత్రాల్లోని గీతాలను సీనిరయ్ గాయని, గాయకులు ఆలపించి సంగీత ప్రియులను మెప్పించారు. సోషల్ మీడియా రాష్ట్ర ఛైర్మన్ సన్‌మూర్తి సభాధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఘంటసాల సంస్థ గౌరవ అధ్యక్షులుగా బిసి, ఎస్టీ, ఎస్సీమై నార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ కట్టా మల్లేశ్వరరావును కార్యవర్గం ఎంపిక చేసినియమించున్నట్టు కార్యదర్శి పిబి.ఖాన్, అధ్యక్షురాలురాజేశ్వరి, కార్యదర్శి పి.సత్యవతి ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా కట్టామల్లేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

## 24న ఎస్పీబాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతి

### మాధవపెద్ది సురేష్‌కు ఆత్మీయ సత్కారం

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఈనెల 24న గానగంధర్వుడు స్వర్గీయ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకుని యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'ఎస్‌పి బిజమ్' పేరిట కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం 6.30 గంటల నుండి సినీ సంగీత విభావరి ఏర్పాటు చేస్తున్నట్టు యాక్మి అధ్యక్షుడు యాక్మి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్‌కు యాక్మి ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక 'డాక్టర్ ఎస్పీబాలసుబ్రహ్మణ్యం సంగీత పురస్కారం'తో సత్కరించనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర పోలీస్ కమిషనర్ శంకర్ బ్రత బాగ్చి, గౌరవ విశిష్ట అతిధిగా మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు, సభాధ్యక్షులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పాల్గొంటారన్నారు.. మిలీనియం శేఖర్ బృందంచే నిర్వహించనున్న సినీ సంగీత విభావరిలో ఈటివి స్వరాభిషేకం ఫేమ్ గాయకులు రాము, నాదప్రియ, హజ్రత్, యాక్మి ఆనంద్ పాల్గొని ప్రేక్షకులను వారి గళాలతో అలరించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఆహ్వానపత్రికను యాక్మి అధ్యక్షులు ప్రతాప్‌కుమార్, సంస్థ కార్యదర్శి ఆనంద్‌కుమార్ మాజీ స్పీకర్ యనమలరామకృష్ణుడుకి వారి నివాసంలో అందచేసారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఐవేల్యూఇన్ఫోసొల్యూషన్స్ డిఆర్‌హెచ్‌పి దాఖలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సేవలు పరిష్కారాల ఇంటిగ్రేటర్‌లో ఒకటిగా ఉన్నసంస్థ ఐ వేల్యూ ఇన్ఫో సొల్యూషన్స్ లిమిటెడ్ ప్రారంభం పబ్లిక్ ఆఫర్ కోసం క్యాపిటల్ మార్కెట్స రెగ్యులేటర్ సెబీ వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ప్రమోటర్ వాటాదారులు సునీల్‌కు మార్ పిళ్లేకృష్ణరాజ్ శర్మ, శ్రీనివాస్, శ్రీరామరే కలిసి ఈక్విటీ షేర్లను ఆఫ్‌లోడ్ చేస్తున్నారు. ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ సుందరా లిమిటెడ్ ప్రైవేట్ ఈక్విటి సంస్థ క్రేడార్ అనుబంధ సంస్థ ఐ వేల్యూ ఇన్ఫో సొల్యూషన్స్ అనేది ఒక ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ సొల్యూషన్స్ సెప్షలిస్ట్ ఇది డిజిటల్ ఆప్లికేషన్‌లు డేటాను భద్రపరచడం నిర్వహించడం కోసం సమగ్రమైన ప్రయోజనం నిర్మిత పరిష్కారాలను అందిస్తోంది డిజిటల్ అప్లికేషన్‌లు డేటా పనితీరు లభ్యత స్కేలబిలిటీ భద్రతను నిర్ధారించే లక్ష్యంతో వారి అవసరాలకు అనుగుణంగా పరిస్కారాలను గుర్తించడం సిఫార్సు చేయడం అమలు చేయడం వంటివి చేస్తుంది.

## విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో స్వల్ప ప్రమాదం



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో ఉన్న వీసీటీపీఎల్‌లో జరిగిన లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని విశాఖ కంటైనర్ టెర్మినల్ పేర్కొంది. శనివారం మధ్యాహ్నం లిథియం బ్యాటరీ ఆన్‌లోడ్ చేస్తున్న సమయంలో కొటైనర్‌లోని ఒక బాక్స్‌లో ఒక్కసారిగా పొగలు వ్యాప్తించడంతో సంబంధిత అధికారులు పోర్ట్ ఫైర్ విభాగాన్ని అప్రమత్తం చేసి వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టడంతో ప్రమాదం తప్పింది. మొదటి పొగ రావడంతో అప్రమత్తం అయిన సంబంధిత టెర్మినల్ సిబ్బంది ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. త్వరితగతిన పోర్టు ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో చర్యలు చేపట్టడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు ఈ ఘటనతో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టెర్మినల్ పేర్కొంది. చైనా నుంచి కోల్‌కత్తా వెళ్ళాల్సిన కంటైనర్ లోడ్ గత నెల 28న విశాఖకు చేరిందని సంబందిత అధికారులు తెలిపారు. పోర్టు ఫైర్ సిబ్బంది శాయశక్తుల ప్రయత్నించి ప్రమాదం తప్పించారని అధికారులు పేర్కొన్నారు. ఘటన జరిగినవెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసి పోర్టు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది.



## జ్ఞానాపురంలో భారీ దీపారాధన ...

జ్ఞానాపురం, సెప్టెంబరు 14 , ప్రభాతవార్త



జ్ఞానాపురంలో వినాయకునికి దీపాలంకరణ కార్య క్రమాన్ని మహిళలు, యువత రంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరిల్, బరిల్ వీదుల్లో వినాయకుని నవరాత్రుల సంధర్భంగా శనివారం రాత్రి దీపారాధన ను ఘనంగా నిర్వహించారు. ఎంతో అపురూపంగా గీసిని వినాయకుని విగ్రహ నమూనా, శివలింగం నమూనాలను రంగు రంగుల ముగ్గులతో అలంకరించి మహిళలు, యువత పెద్ద ఎత్తున దీపాలను వెలిగించారు. ఈ కాంతివత్సరంలో యువత కేరింతలు కొడుతూ విఘ్నేశ్వరునికి జేజేలు పలికారు. అలాగే మహిళలు కూడా గణేష్ మహారాజుకు జై .. జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, శ్రీను, రాంబాబు, లఖిల్, అనుదీప్, గౌతమ్, పుష్కర్, జస్వంత్, అనీష్, మనోజ్, రాహుల్, వరుణ్‌లతో పాటు విజయకుమారి, శ్రీలక్ష్మి, రోహిణి, లావణ్య, మోహిణి, బార్గవి తదితరులు పాల్గొని దీపాలను వెలిగించారు.



## సూపర్ స్టార్‌ను ఆవిష్కరించిన స్టార్‌హెల్త్ పాలసీబజార్

ఆరిలోవ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కస్టమర్లకు మరింత విలువ చేకూర్చే లక్ష్యంతో వారి ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా, వ్యక్తగతీకరించిన దీర్ఘకాలిక ఆరోగ్య బీమా పథకం సూపర్ స్టార్‌ను స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెట్, పాలసీబజార్ ఆవిష్కరించాయి. పాలసీదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ గేమ్ చేంజర్ ప్రోడక్టు రూపొందించబడింది. ఇది అసమానమైన ఫ్లెక్సిబిలిటీ, కస్టమైజేషన్‌ను అందిస్తుంది. వ్యక్తులకు, కుటుంబాలకు 5 ఏళ్ల దీర్ఘకాలానికి ఇది లభిస్తుంది. జీవితంలోని వివిధ దశల్లో కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా మారే విధంగా మాడ్యూలర్ కవరేజ్‌ను అందించడం ద్వారా ఆరోగ్య బీమా విభాగంలో సూపర్ స్టార్ ఇన్సూరెన్స్ ప్లాన్ కొత్త మార్పులకు నాంది పలుకుతుంది. పూర్తిగా డిజిటల్ ప్రోడక్ట్ అయిన సూపర్‌స్టార్ పథకాన్ని పాలసీబజార్ వెబ్‌సైట్, స్టార్‌హెల్త్‌కి చెందిన పోర్టల్‌లో ఇక్కడ కొనుగోలు చేయొచ్చు.

## డీఆర్‌హెచ్‌పీని దాఖలు చేసిన హెక్సావేర్ టెక్నాలజీస్

ఆరిలోవ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన గ్లోబల్ డిజిటల్, టెక్నాటజీ సేవల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ లిమి టెడ్ విభిన్న శ్రేణి కస్టమర్లను కలిగి ఉంది. ఇందులో 31 ఫార్చ్యూన్ 500 సంస్థలతో సహా క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి డీఆర్‌హెచ్‌పీని దాఖలు చేసింది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా ముంబై ప్రధాన కార్యాలయ సంస్థ యొక్క 9,950 కోట్ల ఐపిఓ అనేది సీఏ మాగ్నమ్ హోల్డింగ్స్, ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హుల్డర్ ద్వారా అమ్మకానికి పూర్తి ఆఫర్. హెక్సావేర్ అమెరికా, యూరప్, ఆసియా–పసిఫిక్ అంతటా వినియోగదారులకు సేవలు అందిస్తోంది, 16 కార్యాలయాల మద్దతుతో 38 డెలివరీ కేంద్రాలను కలిగి ఉన్న గ్లోబల్ డెలివరీ ఉనికిని కలిగి ఉంది. జూన్ 30, 2024 నాటికి హోల్–టైమ్ డైరెక్టర్‌శ్రీకృష్ణ రామకార్తికేయన్ నేతృత్వంలో 28 దేశాల్లో 31,870 మంది ఉద్యోగుల బృందం ఉంది. హెక్సావేర్ తన వ్యాపారాన్ని ఆరు ఆపరేటింగ్ విభాగాల ద్వారా నిర్వహిస్తుంది.

## అమ్మో .. రైల్వేస్టేషన్

జ్ఞానాపురం, సెప్టెంబరు 14 , ప్రభాతవార్త

విశాఖ రైల్వేస్టేషన్ శునకేశ్వరులకు ఇష్టారాజ్యమైంది. శునకాలు(కుక్కలు) నిత్యం ఫ్లాట్‌ఫారాలపై తిష్టవేసుకుని కూర్చున్నా అదికారులకు ఏమీ పట్టడం లేదు. శునకాలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్టు పిర్యాదులు అందుతున్నా నామమాత్రపు పర్యవక్షణ మినహా కుక్కలు స్టేషన్ ఆవరణలోకి రాకుండా నిరోదించే పరిస్థితి లేదు. శునకాలకు అవసరమైన తిండి పుష్కలంగా రైల్వే స్టేషన్‌లో లబించడంతోనే కుక్కలు స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. జ్ఞానాపురం వైపు ఉన్న 8వ నెంబర్ ఫ్లాట్‌ఫాంవైపు కుక్కల హడావుడి మరింతగా పెరిగింది. పరుగెత్తి రైలు అదిరోహించే ప్రయాణికుల వెంబడి కుక్కలు పడటంతో ప్రయాణికులు బెంబేలెత్తుతు న్నారు. అంతేకాకుండా తిండికోసం కుక్కలు అరుచుకుంటూ పరుగులు పెడుతున్న దృష్యాలు భయంగొల్పేలా ఉంటున్నటు ప్రయాణికులు చెబుతున్నారు. కుక్కలే కదా ఏమీచేస్తాయని లైట్ తీసుకున్న వారికి కుక్కలు స్టేషన్ లో చుక్కలు చూపిస్తున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. కుక్కల అరుపులకు, పరుగులకు వృద్ధులు, చిన్నారు లు భయ పడుతున్నారు. స్టేషన్‌లో ఒకటో నెంబర్ ఫ్లాట్‌ఫాంతో పాటు ఎనిమిదో నెంబర్ ఫ్లాట్‌ఫాంపై శునకరా జులు రాజ్యమేలు తున్నారు. వీటిని నిరోదించే యంత్రాంగం స్టేషన్‌లో లేదనే చెప్పాలి. సాదారణ శానిటేషన్ విభాగం స్టేషన్‌లో పనిచేస్తున్నప్పటికీ కుక్కల నిర్యూలణపై సిబ్బంది దృష్టి క్రేందీకరించడం లేదు. అడపాతడపా మీడియా కథనాలు వచ్చినప్పుడు అదికారులు స్పందిస్తున్నా ... పూర్తిస్థాయిలో కుక్కలను స్టేషన్‌లోకి రాకుండా నిరోదించే పరిస్థితి కనిపించడం లేదు. ఇదే పరిస్తితి ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతున్నా స్టేషన్ అధికారులు స్పందించడం లేదు. పలుమార్లు కుక్కల ప్రయాణికులకు కరిచి సంధర్భాలు ఉన్నట్టు ప్రయాణికులు చెబుతున్నా రు. ఇలాంటి పరిస్థితిని, ప్రయాణికులకు మెరుగైన సౌఖర్యం కల్పించి, కుక్కల నుంచి భద్రత కల్పించాల్సిన బాధ్యత అదికారులపై ఉంది. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాదికారులు స్పందించి శునకాల నివారణా చర్యలపై దృష్టి సారించాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.

## పంచగ్రామాల సమస్యకు త్వరలో పరిష్కారం

సింహాచలం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

పంచగ్రామాల సమస్యకు తొందరలోనే పరిష్కారం లభించనుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. కర్ణాటక మాజీ డిప్యూటీ సిఎం ఆర్ అశోక్, ఎంపీ మునిస్వామిలతో కలిసి శనివారం ఆయన సింహాచలం నృషింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ 2014 –19లో దేవస్థానానికి ప్రభుత్వం చూపించిన ప్రత్నామ్నాయ భూములు వేరే వాటి కోసం కేటాయించారని ప్రస్తుతం కొత్త భూములను గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. సమాన విలువ గల పత్యామ్నాయ భూములను ఇచ్చి పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని వెల్లడించారు.

**ప్రసాద్ పనులు వేగవంతం**

రూ.54కోట్లతో ప్రసాద్ స్కీం కింద సింహాచలం దేవస్థానంలో చేపట్టిన నిర్మాణాలకు గుడువు దగ్గరకు వచ్చేసిందని వాటిపై సమీక్షించి పనులను వేగవంతం చేస్తామని గంటా తెలిపారు. దివ్యక్షేత్రం చేస్తామని గంటా తెలిపారు. దివ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్ ప్రసాద్ స్కీం పనులను సమన్వయం చేసుకుంటూ భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన వివరించారు. వరద సహాయ కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షించడం వల్ల విజయవాడ త్వరితగతిన కోలుకుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రకు కూడా వరద హెచ్చరికలు ఉన్నా సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో ముప్పు తప్పిందన్నారు. స్థానిక కార్పొరేటర్ పివి నరసింహం టిడిపి వార్డు అధ్యక్షుడు పి శ్రీనివాస్ సీనియర్ బీజేపీ నాయకుడు జె పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి సేవాభావం అవసరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరికి సేవా భావం అవసరమని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం పూర్ణమార్కెట్ వర్తక సంఘం సెక్రటరీ గంగాడ గోవింద్ ఆధ్వర్యంలో వినాయక మహోత్సవాలు పురస్కరించుకొని వినూత్నంగా ప్రేమ సమాజంలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా వృద్ధులకు చీరలు నైట్ వస్త్రాలు, పళ్ళు స్వీట్స్‌ను అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడు తూ ప్రేమ సమాజంలో మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గోవిందుని అభినందించారు. అదేవిధంగా మరింత మంది ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో స్థానిక నేతలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కాపు కుల ఐక్యత కోసం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బీచ్ రోడ్డు నొవాటల్ హోటల్ సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఇంటర్, ఐఐటి, నీట్ తదితర పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చి ప్రోత్సహించడాన్ని అభినందిచ్చాఆరు కాపు యువతకు 5శాతం రిజర్వేషన్ కాపు కార్పొరేషన్‌లో టీచర్లకు డైరెక్టర్ పదవులు వంటి కోర్కెల పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని రంగాల్లో కాపులు ఐక్యతతో అభ్యున్నతి సాదించాలని పిలుపునిచ్చారు. 20వేల మంది కాపులున్న టీచర్స రాజకీయంగా కూడా ప్రభావం చూపించగల రని పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు బలోపేతం కావాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జి పంచకర్ల సందీప్ 98వ వార్డు కార్పొరేటర్ పి వి నరసింహం కాపు సామాజికవర్గం రాస్రట నాయకులు దాసరి రాము, దొరరాజు, కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్‌లో టయోటా డ్రీమ్ కార్ విజేత చిత్రలేఖన పోటీలు

విశాఖపట్నం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

టయోటా సంస్థ ప్రతి సంవత్సరం 15సంవత్సరాల లోపు వయసు గల విద్యార్ధిని విద్యార్థులకు టయోటా డ్రీమ్ కార్ చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2024వ సంవత్సరంనకు గాను నిర్వ హించిన 17వ గ్లోబల్ టయోటా డ్రామ్ కార్ అర్ట్ కాంటెస్ట్‌లో శ్రీప్రకాష్ విద్యానికేతన్ రెండవసారి తన ప్రతిభను చాటుకోవడం గర్వించదగినది ఈపోటీలు యువ ఆవిష్కర్తలు ఆలోచనాపరులు కలలు కనేవారి సృజన్మాతకతను పెంపొందించడం లక్ష్యముగా పెట్టుకుంది ఇది పిల్లలకు భవిష్యత్తు గురించి వారి అలోచనలను పంచుకునే అవకాశాన్ని ఇవ్వడమే కాకుండా వారి కలలను ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. ఈపోటీలలో 90దేశా ల నుంచి 7లక్షల 12వేలకు పైగా విద్యార్ధిని విద్యార్థులు పాల్గొనగా 26మంది విద్యార్థులు తుది జాబితాకు ఎంపిక చేయబడ్డారు. అందులో భారతదేశంలోనే ఏకైక బెస్ట్ ఫైనలిస్ట్ అవార్డును విశాఖపట్నం శ్రీప్రకాష్‌కు చెంది న 8వ తరగతి విద్యార్ధిని పి లక్ష్మి సహస్ర కైవసం చేసుకుంది. టయోటా మెమరి కార్ అనే అంశాన్ని ఆదారంగా చేసుకొని మన జ్ఞాపకాలను భద్రపరచుకునే కారుల తాను చిత్రించిన చిత్రం తన ఊహాలకు ఆలోచనలకు ప్రాణ ం పోసి భారతదేశానికే వన్నె తెచ్చిన విజేతగా నిలిచింది. టయోటా కిషోర్ మోటర్స్ ఆంధ్ర స్టేట్ హెడ్ నిఖిల్ బాబ్ లాడి, బెస్ట్ ఫైనలిస్ట్‌గా నిలిచిన పి లక్ష్మి సహస్రకు ఆయన చేతుల మీదుగా 3వేల యుఎస్‌డి డాలర్సును ట్రోఫిని బహుమతి ప్రధానం చేశారు. అంతేకాకుండా శ్రీప్రకాష్‌కు చెందిన 13మంది విద్యార్థులను ఫైనలిస్టులుగా గుర్తించి నగదు బహుమతిని ప్రధానం చేశారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ భారతదేశంలోనే బెస్ట్ ఫైనలిస్ట్ అవార్డు గ్రహీతయైన పిలక్ష్మి సహస్రను ఫైనలిస్ట్‌గా ఎంపికైన 13మందిని అభినందించారు.

## మాట నిలబెట్టుకుంటాం

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులు సంఘాలతో జరిగిన చర్చలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ గాజువాక ఎమ్మె ల్యే పల్లా శ్రీనివాసరావు, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీభరత్ స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తు గురించి ఎలాంటి అపోహాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కేంద్ర స్టీల్ మినిస్టర్‌తో జరిగిన చర్చల్లో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే కేంద్రం నుంచి అర్ధిక సహాయం అందిం చినప్పటికీ ప్లాంట్ భవిష్యత్తు కాపాడటం మనందరి బాధ్యత అని స్పష్టంగా చెప్పారు. అది మాత్ర మే కాకుండా డబ్బులు సమకూరడం స్థిరమైన పరిష్కారం కాదని స్టీల్‌ప్లాంట్‌ను తిరిగి లాభాల బాట పట్టి ంచడానికి కార్మికులు ఉద్యోగులు కృషి కీలకం అని వివరించారు. ప్రస్తుతం మూడు ఫర్నేస్‌లు పూర్తి స్ధాయిలో పనిచేస్తే ప్లాంట్ లాభాల్లోకి రావడం ఖాయం అని శ్రీభరత్ ధీమా వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ప్రభుత్వం స్థానికులు కార్మికులు అందరితో కలిసి కట్టుబడి పనిచేస్తామని తెలియజేశారు. ఇంకా ప్రస్తుత పరిస్థి తులను అనుసరించి ప్లాంట్ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చ ర్యలు తీసుకో వడం అనివార్యమని తద్వా రా ఉత్ప త్తి సామర్థ్యాన్ని పెం చుకోవాలనే ఇ సూచించారు. ప్లాంట్ నిర్వహ ణలో పారదర్శ కత సమర్థత సమన్వయం మార్గదర్శకంగా ఉండాలని దా నివలన దీర్ఘ కా లిక విజయా న్ని సాధించవ చ్చని ఆయన అభిప్రాయ పడ్డారు.

## నేడు పద్మశ్రీ ఘంటసాల బయోపిక్ ప్రివ్యూ షో

జగదాంబ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రఖ్యాత సినీ నేపథ్యగాయకులు, పద్మశ్రీ ఘంటసాల జీవిత విశేషాల్ని వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నంలో భాగంగా మాజీ పోలీసు అధికారి సిహెచ్.రామారావు దర్శక నిర్మాణ భాధ్యతలు చేపట్టిన సంగతి తెల్సిందే. ఈనెల 15వ తేదీ ఉదయం 8 గంటలకు విశాఖనగరంలోని సంగమ్, శరత్ థియేటర్‌లో 'ది గ్రేట్ ఘంటసాల ప్రివ్యూ షో' ప్రదర్శిస్తారని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నాతిరుమల రావు తెలిపారు. గాయనీ గాయకులు, ఘంటసాల అభిమానులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VOONNA SUVARNAMALA W/o. Voona Venkata Raju, R/o. 9-8-67/7, Eswar Enclave, T-1, Gajuwaka, Vizag Changing my name from Voonna Suvarnamala to Voona Suvarnamala W/o. Voona Venkata Raju henceforth being called as VOONA SUVARNAMALA for all purposes.

(Ro.No. 23906)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 15 సెప్టెంబరు, 2024
7



## శ్రీప్రకాష్‌లో టయోటా డ్రీమ్ కార్ చిత్రలేఖన పోటీలు

- 90 దేశాల నుంచి 7 లక్షల మంది విద్యార్థులు హాజరు
- తుది జాబితాకు 26 మంది ఎంపిక
- ఏకైక బెస్ట్ ఫైనలిస్టు అవార్డును (విశాఖ) పి. లక్ష్మీ సహస్ర కైవసం




6లో

## శ్రీనరత్తన గణపతిగా శ్రీ సంపత్ వినాయగర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీనరత్తన గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ స్వామి శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. గణపతి కచేరి ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో 2200 మందికి నారాయణ సేవ చేపట్టారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కె. శిరీష, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి.ఆర్‌చోలాన్, దేవాలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పంచగ్రామాల సమస్యకు..

# త్వరలో పరిష్కారం

- భీమిలి ఎమ్మెల్యే , మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు
- సింహాచలేశుడి సన్నిధిలో పూజలు



6లో

# మాట నిలబెట్టుకుంటాం

- స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం కట్టుబడి పనిచేస్తాం
- కార్మికులు, సంఘాలతో జరిగిన చర్చలో ఎంపి శ్రీభరత్, టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



6లో

# ప్రతి ఒక్కరికీ సేవాభావం అవసరం

- దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- ప్రేమ సమాజంలో అన్నసమారాధన ... పలువురి వృద్ధులకు చీరలు, పండ్లు, స్వీట్లు పంపిణీ



6లో

# కాపులు అన్నిరంగాల్లో రాణించాలి

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర స్థాయి కాపు అసోసియేషన్ సమావేశం



6లో

## సింహాచలం ఈవో శ్రీనివాసమూర్తి మాతృసంస్థకు ..

సింహాచలం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీవరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఈవో నిధులు నిర్వహిస్తున్న ఎస్. శ్రీనివాసమూర్తి డిప్యూటేషన్ పూర్తి కావడంతో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయంలో హాజరుకావాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈయన సుమారు సంవత్సరం పాటు సింహాచలం దేవస్థానంలో ఈవోగా విధులు నిర్వహించారు.



# వికటించిన వైద్యం..?

- ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యక్తి మృతి... బంధువుల ఆందోళన
- న్యాయం చేయాలని పోలీసులకు వినతి
- మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

9లో




విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో

# స్వల్పప్రమాదం

- వెంటనే అప్రమత్తమైన విశాఖ టెర్మినల్ త్వరితగతిన చర్యలు చేపట్టిన పోర్టు ఫైర్ సిబ్బంది
- ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా

6లో



మురళీనగర్, మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. ఐదు వేల నగదు పురస్కారాలను అందజేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, వెలమ సంఘం నాయకుడు లెక్కల నాయుడు బాబు, 49 వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, వెలమ సంఘం పెద్దలు, తదితరులు - విశాఖపట్నం, ప్రభాతవార్త

## సరియా జలపాతంలో ఇద్దరి గల్లంతు

అనంతగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక సరియా జలపాతంలో శనివారం ఇద్దరు గల్లంతయ్యారు. స్నేహితులతో కలిసి జినాబడు పంచాయితీలోని సరియా జలపాతం చూసేందుకు వెళ్లారు. దీంతో జలపాతంలో దిగే సమయంలో విజయనగరానికి చెందిన సాయికుమార్ (30) అందులో పడిపోయారు. ఈ క్రమంలో స్నేహితుడ్ని రక్షించేందుకు విశాఖపట్నంకు చెందిన నేవీ ఉద్యోగి దిలీప్ కుమార్ (30) జలపాతంలో దూకగా.. ఇద్దరూ గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అన్నదానం.. మహాదానం

- శ్రీసాయి సమేత చారిటబుల్ ట్రస్టు సెక్రటరీ అబ్బులు





6లో

# అమ్మో.. రైల్వేస్టేషన్!

- 1, 8వ ప్లాట్‌ఫాంలపై కుక్కల స్వైరవిహారం
- భయపడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



6లో

## ఉపాధ్యాయుల ఉదారత - చట్రాపల్లి బాధితులకు భరోసా

### నిత్యావసర సరుకులు దుస్తులు అందజేత

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలో గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడిన ఘటన యావత్తు ఏజెన్సీనే కదిలించి కంటతడి పెట్టిస్తుంది. తమకు తోచిన సహాయం అందించాలనే ఆలోచనను ప్రతి ఒక్కరి మదిలో కలిగిస్తుంది. చట్రాపల్లి ఘోర విపత్తుతో కట్టుబట్టలతో వీధిన పడ్డ బాధితులకు భరోసాగా నిలవాలని మండలంలో ఉపాధ్యాయులు కంకణం కట్టుకున్నారు. చేయి చేయి కలుపుకొని నిత్యవసర సరుకులు,దుస్తుల రూపంలో భారీ సహాయాన్ని అందించి ఉదారత చాటుకున్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమని బాధితులకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కష్టం వస్తే అయిన వారే కనికరించని ఈ రోజుల్లో ఉపాధ్యాయులు భారీ మొత్తంలో సహాయం అందించడంతో పలువురు అభినందిస్తున్నారు. మానవత్వంతో మనసును చాటుకున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ చట్రాపల్లి ఘోర విపత్తు తమను కలచివేసిందని గిరిజనులకు తమకు తోచిన సహాయం అందించడం ఆనందింపజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, రామన్న, సంఘాల నేతలు ముక్కలి కామేశ్వరరావు, రాజారావు,రామరాజు, పెద్దబ్బాయి, వీరయ్య దొర, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వినోద్ కుమార్, రవి, ధారబాబు, మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్లను తగ్గించడం అన్యాయం

### అల్లూరి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి:

పాడేరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయసాధన దిశగా, వైఎస్ఆర్ అధినేత,మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి, వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో మన అందరికి తెలుసని, ముఖ్యంగా మనం వైద్యం గురించి మాట్లాడుకుంటే 2019 నుండి 2024 వరకు సిఎం హోదాఉంటూ వైద్య రంగంలో ఎన్నో చారిత్రాత్మక మార్పులు తెచ్చారని కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ నందు 3 వేలకు పైగా వ్యాధులను చేర్చడంతో పాటుగా, ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకువచ్చి పేదలకు వైద్యం అందించడంలో కాని, పిహెచ్ సి, హెల్త్ సెంటర్లు, జిల్లా అస్పత్రులను మల్టీ స్పెషాలిటీ అస్పత్రులుగా తీర్చిదిద్దడం వంటివి చేసి పేద వారికి కూడా వైద్యాన్ని చేరువచేసారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుడా కేవలం 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, కానీ జగన్ అధికారం చేపట్టక 2019 నుండి 2024 వరకు 17 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకురావడం జరిగిందని అది ఒక చారిత్రాత్మక అంశమని భాగ్యలక్ష్మి తెలిపారు. 2023-2024 సంవత్సరానికి గాను విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం మరియు నంద్యాల వైద్య కళాశాలలకు ఒక్కొక్క కళాశాలకు 150 సీట్లు మొత్తంగా 750 మెడికల్ సీట్లను అప్పటి సిఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కానీ 2024-2025 సంవత్సరానికిగాను పాడేరు, పులివెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లి కళాశాలల సీట్ల విషయంలో కేవలం పాడేరు మరియు పులివెందుల కళాశాలకు మాత్రమే 50 సీట్ల చొప్పున కేటాయించారని, ముఖ్యంగా గిరిజన ప్రాంతమైన పాడేరు మెడికల్ కళాశాలకు 150 సీట్లకు గాను కేవలం 50 సీట్లకు మాత్రమే పరిమోటం చేసారని అన్నారు. గిరిజన ప్రాంతం నందు వైద్యానికి ఎంతో అవసరం ఉన్నదని ఒకప్పుడు గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షలాగా ఉండేదని, కానీ జగన్ అధికారం లోకి వచ్చాక వైద్యరంగానికి ఎంతో ప్రాధాన్యతని ఇచ్చి 108, 104, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వంటి వాటితో పాటుగా అన్ని వైద్య కళాశాలలకు ప్రాధాన్యతను ఇచ్చి మౌలికసదుపాయాలు కల్పించి పేదలకు నాణ్యమైన మెరుగైన వైద్యం అందించారని, కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆమె ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం మౌలికసదుపాయాలు కల్పించలేమని లేఖలో చెప్పడం వల్లే వాటిని రద్దు చేశామని నేషనల్ మెడికల్ కమిషన్ తెలపడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వ దుర్మార్గం బయటపడిందని తెలిపారు. దానిని కప్పిపుచ్చుకునేందుకే జగన్ నిందలు వేస్తుందని ప్రజలందరూ దీనిని గమనించాలని తెలిపారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానానికి జమాల్ ఖాన్ రూ.13 వేలు వితరణ

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని, మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదానానికి గాను,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ రూ.13.వేల రూపాయలు వితరణగా అందించారు. శనివారం జమాల్ ఖాన్ వడ్డిగూడెం గ్రామంలో పర్యటించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖాన్ ను కలుసుకొని,ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఉత్సవాల కోరిక మేరకు ఆయన అన్నదాన కార్యక్రమం కోసం రూ.13.వేలు అందించి, గణేషుని పై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్.పిటిసి సభ్యులు,టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొర్రా సూరి, బొర్రా ఆదినారాయణ, గుటాల గంగరాజు, బొర్రా దుర్గారావు, ముత్యాల శ్రీధర్, బొర్రా శేఖర్ జెకెసిటి ట్రస్ట్ సభ్యులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి నగర్‌లో భారీ అన్న సమారాధన

విశాఖపట్నం,సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



జీవీఎంసీ ఐదో వార్డు పరిధిలో శివశక్తి నగర్ లో ఎస్ ఎస్ ఎన్ బాయ్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జోన్ కమీషనర్ సేవా సంఘం అధ్యక్షుడు, బి ఎల్ బి ఆర్ రియల్ ఎస్టేట్ అధినేత బగాది లక్ష్మణరావు ఆర్థిక సహాయంతో చేపట్టిన అన్న సమారాధనకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా బగాది లక్ష్మణరావు , జనసేన రాష్ట్ర నాయకులు నక్క శ్రీధర్, కొర్లాయి సురేష్, బి టి బి శ్రీకాంత్, ఈమంది శ్రీను, నిర్వాహకులు బి సురేష్, మనీ, సాయి, శ్రీను, ధన , శేఖర్ తదితరులు పాల్గొన్నారు అన్నదాత బగాది లక్ష్మణరావు మాట్లాడుతూ యువత తర తమ భేదాలు లేకుండా భక్తి శ్రద్ధలతో శ్రీ వినాయక ఉత్సవాలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయక మన్నారు. ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

## తద్ద రోడ్డు నిర్మాణానికి చర్యలు : గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని గుంటసీమ పంచాయితీ తద్ద గ్రామ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆ పంచాయితీ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు అన్నారు. పంచాయితీ నిధులు కేటాయించి మట్టి రోడ్డు నిర్మాణానికి శనివారం గ్రామ పెద్దల సమక్షంలో రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్పంచ్ ఎన్నికల్లో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుని ఇచ్చిన హామీ ఇవ్వడంతో గుంటసీమ నుండి తద్ద గ్రామం వరకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. మాట ప్రకారం నిర్మాణం చేపట్టడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నెమలిపురి సింహాచలం, కిషోర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషదినోత్సవం

పాడేరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో హిందీ భాషదినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.చిట్టి అబ్బాయి అధ్యక్షతలో హిందీ శాఖ వారి నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి.చిట్టి అబ్బాయి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందీ భాష ఆవశ్యకతను గుర్చి విద్యార్థులకు తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మరియు తెలుగు శాఖాధిపతి అయినా టి.ఎన్.రసూల్ , హిందీ భాషా జాతీయ భాష కావడానికి అర్హతలు తెలిపి మరియు హిందీ భాష రానీ వాళ్ళు ,తమ రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రానికి వెళ్ళే ,భారత దేశంలో పడే ఇబ్బందుల్ని తెలిపారు. ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్, ఆంగ్ల శాఖ అధిపతి కోటేశ్వరరావు మాట్లాడారు. హిందీ భాష దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాధాకుమారి, గోవిందరాజులు, గౌరీ శంకర్, అచ్యుతరావు, సునీత దేవి పాల్గొని ప్రసంగించారు.

## 19 న పాడేరు జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా


పాడేరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



పాడేరు జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన సంయుక్త జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ డీ ఆర్ డి ఎ పి డి మురళి, ముర్కెన్ఎల్ డి ఎం నాయుడు గోడపత్రికను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యంలో పాడేరు జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజ్ లో ఈ నెల 19 తేదీన (గురువారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు 5. కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. కావున జిల్లాలోని 18 నం., నుండి 30సం., మధ్య గల 10 వ తరగతి, ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతి యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జి. ప్రశాంత్ కుమార్ కోరారు.మరిన్ని వివరాలకు 6302636174, 9398338105 సంప్రదించాలన్నారు.

## ఆశ్రమ విద్యార్థులకు పెర్మిలిన్ ఫ్లష్ సబ్బులు పంపిణీ

పాడేరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చర్మవ్యాధుల నివారణకు పెర్మిలిన్ ఫ్లష్ సబ్బుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని 117 ఆశ్రమ పాఠశాలలో సుమారు 3500 మంది విద్యార్థులు చర్మవ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి ముందుగా సబ్బుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశాల మేరకు అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలలో స్కాబీస్ తో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించారు. రూ 5 లక్షల విలువైన సబ్బులను ఐ టి డి ఏ కొనుగోలు చేసింది. చర్మవ్యాధులు విస్తరించకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్ని పాఠశాల విద్యార్థులకు సబ్బులు పంపిణీ చేశారు. అరవిందరావు డిగిమెరిగ పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో చర్మవ్యాధుల నివారణ సబ్బులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ టి డబ్ల్యూ ఎల్. నిర్మల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన వైస్ ఎంపీపీ

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పాపి నాయుడు ను మండల వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు నూతన ఎస్ ఐ ని కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో పోతంగి పంచాయతీ ఉపసర్పంచ్ జగ్గు నాయుడు, నాయుడు తదితరులు పాల్గొన్నారు. నులిపురుగుల దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించిన అధికారులు (నక్కపల్లి: ప్రభాతవార్త) నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అందజేసిన అవగాహన గోడపత్రికను ఏవో దెందుకూరు సీతారామరాజు ఈవో పి ఆర్ డి సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు అనంతరం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో కార్యదర్శులు, మెడికల్ సిబ్బంది తో సమావేశం మాట్లాడారు 17 న మండలం నందు అన్ని పాఠశాల లో , అంగన్వాడీ కేంద్రం లలో నులిపురుగులు నివారణకు ఆల్బండజోల్ టాబ్లెట్ లు పిల్లలు తీసుకొనే విధంగా చర్యలు తీసుకునే విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని కార్యక్రమం నిర్వహించాలని సీతారామరాజు సూచించారు, ఈ కార్యక్రమం లో గోడిచర్ల ప్రాధమిక వైద్యధికారి డాక్టర్ శ్రావణి సంధ్య, వైద్య సిబ్బంది శ్రీనివాస మూర్తి, లక్ష్మణ మూర్తి , కార్యదర్శులు, మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్

### ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి

అనకాపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ను నిర్వహించనున్నట్లు ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 17-9-24 (మంగళవారం) ఉదయం 10-00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నేటి వరకు నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోరారు. మంగళవారం ఉదయం 10-00 గంటల నుండి నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు వారి సిబ్బంది, నక్కపల్లి తాసిల్దార్ మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## పాము కాటుకు వ్యక్తి మృతి

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



శివ ఫైల్ ఫోటో

వరి పొలాలకు వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైన ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని డొంకాడ గ్రామానికి చెందిన సఖి రెడ్డి చిన్ని( 30) పొలంలోకి వెళుతుండగా పాము కాటేసింది. ఈ విషయం గమనించి నాయన ఇంటికి వస్తున్న సమయంలో స్పృహ కోల్పోయాడు విషయం గమనించిన కుటుంబ సభ్యులు కాకినాడ ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు హెచ్సీ వెంకట్రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## సిఐ అప్పన్నను సత్కరించిన జనసేన నేత 'శివ దత్తు'

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



పాయకరావుపేట సిఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి అప్పన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు శనివారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఆయన కలిసిన వారిలో పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

## 16న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

అనకాపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

ప్రతి సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని తేదీ 16-9-2024న ప్రభుత్వ సెలవు రోజు దృష్ట్యా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. 16 న మిలాద్ అన్ నబీ ప్రభుత్వ సెలవు రోజు కారణంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఆనందపురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త





అందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీ శ్రీ భరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని గంభీరంలో సాంస్కృతిక కార్నివాల్ విజేతలకు శనివారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుంచే భక్తి భావాన్ని అలవర్చితే సన్మార్గంలో పయనిస్తారని చెప్పారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించన భక్త దాస ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి 24 వరకు నిర్వహించిన చిత్ర లేఖనం, భగవద్గీత శ్లోక పఠనం, పౌరాణిక వేష ధారణ, గాత్ర సంగీతం పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, హరే కృష్ణ మూవ్ మెంట్ అధ్యక్షుడు నిష్కించన భక్తదాస, వాసుపల్లి ముత్యాలరావు, బి ఆర్ బి నాయుడు, తాళ్లూరు అప్పారావు, శివాజీ, ఎర్ర రాజు, కొట్యాడ రెడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంపాడులో అన్న సమారాధన : తరలి వచ్చిన భక్తులు..

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామంలో ఉన్న శెట్టిబలిజ పేటలో వినాయక కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున వినాయకుని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. హలో ఓకే ఈ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 5వేల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తోపాటు గ్రామ పెద్దలు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు అయినంపూడి బంగారు రాజు (మని రాజు) టిడిపి మండల నాయకులు అయినంపూడి అప్పలరాజు, అయినంపూడి సురేష్ రాజు, శెట్టిబలిజ వినాయక కమిటీ సభ్యులు కొసెట్టి లోవ,పటాలు దొంగ, అప్పన్న ,కృష్ణ, పింకీ లోవరాజు, దొంగల అప్పారావు, రాయుడు దుర్గ, వినాయక కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఛైర్మన్‌గా కొణతాల అప్పలరాజు

అనకాపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అనకాపల్లి జిల్లా ఛైర్మన్ గా కొణతాల అప్పలరాజు నియమితులయ్యారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్,పాత పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న మోడీ ఆఫీసులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సమావేశానికి రాష్ట్ర డెవలప్మెంట్ కన్వీనర్, ఉమ్మడి విశాఖ జిల్లా ఇంచార్జి కోడూరు రాధా పుష్పవతి, రాష్ట్ర డెవలప్మెంట్ కన్వీనర్ (వెస్ట్ గోదావరి), బొలుసు సత్యనారాయణ, గాజువాక సంస్థ ఛైర్మన్, డి కృష్ణంరాజు, విశాఖ జిల్లా అభివృద్ధి కమిటీ కన్వీనర్, పెద్దిరెడ్డి ప్రసాద్, పాయకరావుపేట యూనిట్ చైర్మన్ బాలేపల్లి చిన్న బాబు, ఉక్కు నగర అధ్యక్షులు, పదగల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరు అవ్వడం జరిగింది. కోడూరు రాధా పుష్పవతి మాట్లాడుతూ ఎన్. రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సభ్యులతో, జిల్లాలవరకు పూర్తిస్థాయిలో121 యూనిట్లు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. 1.సర్వదర్శిని, 2.రక్తదాన శిబిరాలు, 3.పేదలకు వైద్య పరీక్షలు, 4. పిల్లల చదువులకు సహకారం, 5. శాంతి ర్యాలీలు, 6.చైతన్య కార్యక్రమాలు, 7. ఆత్మీయుల కలయికలు. 8. ఉచిత బాడీ ఫ్రీజర్లు, 9. ఫ్యాక్ట్ రేపోనికి ఉచిత శాంతి రథం, 9 అంశాలతో ఈ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ సంస్థకు అనకాపల్లి జిల్లా నుంచి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కొణతాల అప్పలరాజు ని జిల్లా ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. పెద్దిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ కొణతాల అప్పలరాజు గారిపై ప్రగాఢ విశ్వాసం ఉందని, సంస్థ అభివృద్ధికి కృషి చేస్తారని అప్పలరాజు గారు సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా 20 వేల రూపాయలు కొణతాల అప్పలరాజు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ రిటైర్డ్ ఎస్పీ గోపాల్ రావు,రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాఘవ్, స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ సీనియర్ మేనేజర్ డి.శివరాం, బొడ్డేడ నాగేశ్వరావు, కట్టా సాయి, బొట్ల సంతోష్ యాదవ్, బుద్ధ చంద్ర, జగదీశ్, పల్ల బాబాజీ, కాండ్రేగుల అరుణ, సంఘ సేవకుడు జి.శివ, డి.జగదీష్, బొడ్డేడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లాగరాయిలో పౌష్టికాహార మాసోత్సవం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



లాగరాయి అంగన్వాడీ కేంద్రం.. లో సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆహారం, వైద్యపరీక్షలను చేయించుకొని ప్రసవానికి ముందుగా పి.హెచ్.సి చేరి వైద్యసేవలు పొందాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్.ను ఏర్పాటు చేశారు. పోషకాహార వలన కలిగే ఉపయోగాలను యం.ఎల్. హెచ్.పి. భాగ్య అవగాహన కల్పించారు. లాగరాయి హైస్కూల్ హెచ్.ఎం నాయుడు, సచివాలయ కార్యదర్శి శ్రీకాంత్, యం.ఎల్.హెచ్.పి భాగ్య, వార్డ్ మెంబర్లు వి.బాలమ్మ, ప్రసాద్, జీరెడ్డి రమణ, తల్లులు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ

నర్సీపట్నం సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



నర్సీపట్నం రూరల్ సీఐ బాధ్యతలు చేపట్టిన ఎల్. రేవతమ్మ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శాంతిభద్రతల విషయమై చర్చించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, గొలుగొండ ఎస్సై రామారావు, కృష్ణదేవిపేట ఎస్సై దివ్యలు కూడా పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణింపుతోనే గుర్తింపు...!

### వాలీబాల్ కిట్ ను అందజేసిన 'నేను సైతం' డైరెక్టర్ సురేష్ పట్నాయక్

కొయ్యూరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



క్రీడలలో రాణించి, యువత జీవితంలో మంచి గుర్తింపును పొందాలని నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్ ఆకాంక్షించారు శనివారం మండలంలోని ,డౌనూరు గ్రామానికి చెందిన యువతకు నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.శివప్రసాద్ ఆదేశాలతో, గ్రామ పెద్దలతో కలిసి వాలీబాల్ కిట్ ను పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ- యువత చెడు వ్యసనాలకు బానిసవకుండా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు జీవితంలో మంచి గుర్తింపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వరద బాధితులకు చెట్టినాడ్ సిమెంట్ రూ.కోటి సాయం..

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్కును అందచేసిన అసంస్థ సిఎండి రామస్వామి...

కసింకోట సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



వరద బాధితుల సహాయార్థం చెట్టినాడ్ సిమెంట్ యాజమాన్యం తమ వంతు సాయంగా సీఎం సహాయనిధికి కోటి రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంస్థ సిఎండి డాక్టర్ ముత్తయ్య రామస్వామి అందించడం జరిగిందని అసంస్థ ప్రతినిధులు ప్లాంట్ హెడ్ ప్రసాద్ బాబు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహ రాజులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అసంస్థ ప్రతినిధులు ప్లాంట్ హెడ్ ప్రసాద్ బాబు,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహ రాజులు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయని,ఎన్నో కుటుంబాలు, ఎంతో మంది నిరాశ్రయులయ్యారని వారి సహాయార్థం తమ సంస్థ వంతుగా ఈ విరాళం సిఎండి ఇవ్వడం జరిగిందన్నారు.

## అనారోగ్యంతో గిరి మహిళ మృతి..

### కుటుంబానికి పరామర్శించిన తెలుగుదేశం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు.

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని గుంటగన్నెల పంచాయితీ గుంటగన్నెల గ్రామానికి చెందిన కాంగు. గోరమ్మ (45) అనే గిరి మహిళ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఆమె మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో ఆమె చనిపోవడంతో ఆమె భర్త తో పాటు ముగ్గురు పిల్లలు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి తడబారిక్. గెన్ను, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుజాత సాల్మన్ గన్నెల గ్రామానికి సందర్శించి ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న కచ్చితంగా పరిష్కరిస్తామని వారు చెప్పారు.

## జద్దంగిలో హిందీ భాషా దినోత్సవం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం.జద్దంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హిందీ ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ అద్వరంలో హెచ్.ఎం. రాజు అధ్యక్షతన హిందీ దివాన్ సందర్భంగా 60 మంది విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు.విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాజు, ఎస్.సత్యనారాయణ, బాలబ్బాయి, సింహాద్రిరావు, పద్మావతి, ఎనీమా, వసంత ,భగవాన్ మూర్తి, దేవుడమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల టిడిపి సీనియర్ నాయకులు మృతి

రాజవొమ్మంగి సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం అప్పలరాజుపేట గ్రామ టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కేదారి చంద్రరావు మరణించారు. శనివారం చంద్రరావు పార్థీవదేహానికి నివాళులు అర్పించి, పలువురు పార్టీలకు అతీతంగా కుటుంబీకులకు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, చీడిపల్లి అప్పారావు, వైస్సార్సీపీ కనిగిరి దుర్గాప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

## వరదలతో పాడైన పొలాలను పరిశీలించిన సిపిఎం బృందం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



భారీ వర్షాలు, శబరి, గోదావరి వరదలకు పాడైపోయిన పంట పొలాలను శనివారం సిపిఎం బృందం పరిశీలించింది. మండలంలోని తోటపల్లి, ముద్దులగూడెం గ్రామాల వెంబడి, రైతులు సాగు చేసిన వరి పొలాలు వరద తగ్గుముఖం పట్టడంతో బయటపడ్డాయి. కుళ్లిపోయిన వరి పేర్లను సిపిఎం నాయకులు పరిశీలించి, రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. ఒక్క తోటపల్లి, శ్రీరామగిరి గ్రామంలోనే 100. ఎకరాల మేర వారి పైరు పాడైపోయిందన్నారు. మండలం వ్యాప్తంగా చూసుకుంటే 3.వేల ఎకరాల పై బడి వరి పంట పూర్తిగా పాడైపోయిందని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేపించి పంటలు కోల్పోయిన రైతులకు వరి ఎకరాకు, రూ.20. వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మిర్చి నారుమళ్ళు కోల్పోయిన రైతులకు,నారు మడికి రూ. 50. వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పర్యటనలో సిపిఎం నాయకులు సోడి మల్లయ్య, కుంజ కన్నయ్య, గుండిపుడి లక్ష్మణ్ రావు, టి. కాంతారావు, నాళ్ళారపు ప్రకాష్ రావు, రైతులు మల్లి, సత్యనారాయణ, పడకం మల్లయ్య, పులి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్‌పురంలో భారీ అన్నసమారాధన

గొలుగొండ సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హై స్కూల్ రోడ్ లో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఉత్సవాలు 9వ రోజు కావడంతో భక్తులందరికీ అన్న ప్రసాదాలు అందజేశారు. అలాగే తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రసాదాలు స్వీకరించారు.

## వడ్డాణపు కృష్ణ కుటుంబానికి జెకెసిటి సంస్థ రూ.5.వేలు చేయూత

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని చింతరేవు పల్లి గ్రామంలో మరణించిన వడ్డాణపు కృష్ణ (60) బాధిత కుటుంబానికి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, తమ జెకెసిటి సంస్థ ద్వారా స్థానిక తెలుగుదేశం నాయకుల చేతుల మీదుగా రూ.5.వేల రూపాయలను వితరణగా అందించారు. శనివారం టిడిపి నాయకులు చింతలపల్లి గ్రామానికి వెళ్లి, స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు సమక్షంలో నగదును అందించారు. ఈ కార్యక్రమంలో జెకెసిటి సభ్యులు, టిడిపి నాయకులు సర్పరాజ్, ఆ పార్టీ ముత్యాల రామారావు, ముత్యాల చంద్రశేఖర్, గొంది చంద్రయ్య, బొర్రా నరసింహారావు, కొట్ల బాలయ్య, శీలం కృష్ణ, ముత్యాల శంకర్రావు, బింగి విష్ణుమూర్తి, గద్దం కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యువకుని అనుమానాస్పద మృతి

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. విశాఖ రైల్వే స్టేషన్ ఎనిమిదవ నెంబర్ ప్లాట్ఫారం దగ్గర లోని ఆర్పీ పేట ఏరియా రైల్వే స్టేషన్ నుంచి వాషింగ్ లైన్ ఏరియా వే అవుట్ సైడ్ ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు చెట్టుకు వేలాడుతూ మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి శనివారం ఉదయం కంచరపాలెం సిఐ వానపల్లి రామారావు, తన సిబ్బందితో చేరుకొని యువకుని మృతదేహాన్ని పరిశీలించారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. చనిపోయిన యువకుడు ఉత్తరాది ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. అయితే యువకుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. సిఐ వానపల్లి రామారావు నేతృత్వంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం


భీమునిపట్నం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర భూగర్భ, గనులు , ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర యొక్క కృషి ఫలితంగా సెట్ ను రద్దుపరిచి, ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ శాఖను మళ్లీ పునరేకీకరణ చేసినందుకు ఈ రోజు భీమునిపట్నం, ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ స్టేషన్ నందు ముఖ్యమంత్రి ,ఎక్సైజ్ శాఖ మంత్రి , ఫోటోలకు సిబ్బంది అందరు కలిసి పాలాభిషేకం చేసి మా కృతజ్ఞతలు తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వి.చిన్నంనాయుడు, సిబ్బంది పాల్గొనడమైనది.

## చింతరేవుపల్లిని ఇంకా వీడని వరద, పారిశుద్ధ్య పనులు వేగవంతం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని చింతరేవుపల్లి గ్రామాన్ని గోదావరి,శబరి వరద ఇంకా వీడలు లేదు. గోదావరి, శబరి రెండు నదులు కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల చింతరేవుపల్లి, గుండుగూడెం, తుష్టిగారిగూడెం, ప్రత్తిపాక, కన్నాయిగూడెం గ్రామాల వద్ద వరద రోడ్లను ముంచెత్తి, పోటెత్తి ఉంది. దీంతో పై గ్రామాలకు చెందిన ప్రజలు, గత పది రోజులుగా ఎటు వెళ్ళేందుకు రహదారి మార్గం లేక రోజు నరకయాతన అనుభవిస్తున్నారు. శనివారం స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు పై గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపించారు. వీధుల వెంట బ్లీచింగ్ చల్లించారు. ఇందులో భాగంగా 100. కుటుంబాలకు చెందిన నిర్వాసితులకు 1.లీటర్ కిరోసిన్, 1.లీటర్ పాలు, ఒక్కో ప్యాకెట్టు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వి.ఆర్.ఒ వినోద్, వి.ఆర్.ఎ ప్రసాద్, స్థానికులు కోటం జయరాజు, కొట్ల బాలరాజు, గుటాల నవీన్ కుమార్, గుటాల ముత్యాలరావు, కొట్ల సాయి గ్రామస్తులు పాల్గొన్నారు.




## అరుణాచలంలో అనితమ్మ ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

అరుణాచలం ఆలయంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితమ్మ కుమార్తె, కుమారుడు నిఖిల్ ల తో కలసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నేతలతో కలిసి అరుణాచలంలో స్వామివారిని దర్శించుకున్నారు.

# చత్రాపల్లి గిరిజనులకు అండగా ప్రభుత్వం

**బియ్యం,నిత్యావసర సరుకులు దుస్తులు అందజేసి పరామర్శ**

**తెదేపా మాజీ మంత్రి మాణికుమారి,రాష్ట్ర నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు,రమేష్ నాయుడు**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త




కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, పశు సంపద, ఆస్తులు నష్టపోయిన చత్రాపల్లి గిరిజనులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి మత్స్యరాస మాణికుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కిల్లు రమేష్ నాయుడు,కొట్టగుల్లి సుబ్బారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు అన్నారు.శనివారం ఐదు మండలాల నేతలతో కలిసి చత్రాపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులకు పరామర్శించారు. పునరావాస కేంద్రాలలో ఉన్న చత్రాపల్లి గిరిజన కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రాపల్లి గ్రామంపై కొండచరియలు విరుచుకుపడడం చాలా బాధాకరమన్నారు.మహిళ మృతి చెందడం, ముగ్గురు తీవ్రంగా గాయపడడం విచారకరమన్నారు.చత్రాపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహాయ సహకారాలు,గ్రామంలో ప్రతి కుటుంబానికి పక్కా గృహం నిర్మించలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.అధిక వర్షాలకు ధ్వంసమైన రహదారులు పునరుద్ధరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చత్రాపల్లి గిరిజనులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీలేరు– జీకేవీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయ న్నారు.కొండకు దిగువన ఇళ్లు నిర్మించుకోవడం వల్ల పెను ప్రమాదం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదంలేని స్థలాన్ని కేటాహించాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతామని బాధితులకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడొద్దని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల అధ్యక్షులు గిలిసింగి సత్య నారాయణ, కొయ్యూరు తెలుగు నాడు విద్యార్థి విభాగం అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్రు పుల్లయ్య,నడింపాలెం సర్పంచ్ రాము,జీకేవీది తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కొర్ర బలరాం,ముక్కల మహేష్, రామూర్తి,సోమేలి రమణ మూర్తి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, వెంకటలక్ష్మి, గంగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్సుడే వేడుకలు





భీమునిపట్నం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డా. కుమార్ పట్చిగొల్ల , నెట్ జీరో ఇండస్ట్రీ ఇన్నోవేషన్ సెంటర్, (%ఙ్ణీ××జ%), తీస్సిడే యూనివర్సిటీ, %ఖఖ%, నుండి విచ్చేసి ఇంజనీర్స్ డే యొక్క ప్రాముఖ్యతను గురించి, సస్టైనబుల్ ఎనర్జీ వాటి ఉపయోగము గురించి వివరించారు అలాగే మునిసిపల్ ఘన వ్యర్థాలు శక్తి అంశంలో నాఫ్తలీన్ బంతుల వంటి ఉపయోగకరమైన పదార్థాలలో దుష్ట వ్యర్థాలు వ్యర్థ గ్యాసిఫికేషన్ ప్రదర్శన గురించి వివరించారు. ఇంజనీర్లు అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేస్తారని ఆయన నొక్కి చెప్పారు. ఇంజనీర్లు అంకితభావంతో ఉండాలి. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురలీకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో మన భారత జాతి గర్వించదగిని మోహోన్నతమైన వ్యక్తి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని విద్యార్థులకు హితువు పలికారు. ఈ కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డా. సురేష్ , ఆధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివీస్ ఆర్థికసాయంతో ఐదు టైర్లు అందజేత

భీమునిపట్నం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త




భీమునిపట్నం మండలం చిప్పాడ దివీస్ లేబోరేటరీస్ సంస్థ శనివారం భీమిలి పోలీస్ స్టేషన్ కు 32,500 విలువగల ఐదు టైర్లను సి.ఎస్.ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ బీమిలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ కి అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా పోలీస్ పెట్రోలింగ్ వాహనం మీద ఏదైనా సమస్యను పరిష్కరించడానికి వెళ్ళినప్పుడు వాహనం యొక్క టైర్లు అరిగిపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి దీనికి పరిష్కారానికై దివీస్ జి.ఎమ్ వై.ఎస్ .కోటీశ్వరరావు ని కొత్త టైర్లు అడగగానే స్పందించి ఐదు టైర్లను ఏర్పాటు చేసినందుకు దివీస్ సంస్థకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ హరీష్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో సమస్యలు పరిష్కారం : జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య



అనకాపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

: రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా జడ్జ్ శ్రీవిద్య పేర్కొన్నారు. కోర్టు ల చుట్టూ తిరిగే పని ఉండదని సూచించారు. నేషనల్ లోక్ అదాలత్ లో భాగంగా అనకాపల్లి కోర్టులో శనివారం అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ కక్షిదారులు పలు సూచనలు చేశారు. అనవసరమైన గొడవలు పెంచుకొని బంధువులను పోగొట్టుకోవద్దన్నారు. కోర్టు చుట్టూ తిరిగితే ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడతారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కక్షిదారుల ప్రయోజనార్థం నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ విజయలక్ష్మి, అధ్యక్షులు ఎం జె వి ఎస్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో మెయింటెనెన్స్ కేసు రూ.3 లక్షలు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఇప్పించారు. దీనికి కక్షిదారులు సంతోషం వ్యక్తపరిచారు.

## మానవ హక్కుల కౌన్సిల్ సభ్యుల సమీక్ష సమావేశం...

**రాష్ట్ర కార్యదర్శి శ్యాంప్రసాద్**

అనకాపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన ఆదివారం స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో మానవ హక్కుల కౌన్సిల్ సభ్యుల సమీక్ష నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ, సేవా భావం, చట్టాలపై అవగాహన కల్పించడం, చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడకుండా సమాజ హితం కోరే విధంగా కృషి చేయాలని గురించి మానవ హక్కుల కౌన్సిల్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో హాజరయ్యేవారు తప్పనిసరిగా మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులుగా గుర్తింపు కార్డు సర్టిఫికెట్ నమోదు రసీదు లేదా అఫిడవిట్ తప్పక తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశం అనకాపల్లి ఎలమంచిలి నర్సీపట్నం పాయకరావుపేట చోడవరం తదితర ప్రాంతాలు నుండి కొత్తగా వచ్చేవారిని దరఖాస్తులతో రావాల్సిందిగా కోరారు.

## సీతారాం ఏచూరి జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు**

మాధవధార, సెప్టెంబర్, 14,ప్రభాతవార్త



సీతారాం ఏచూరి విద్యా వ్యవస్థలో సామాజిక మార్పుకు విద్యార్థి నేతగా ఎనలేని కృషి చేశారని సీతారాం ఏచూరి జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. నిరుపేదలకు,అణిచివేతకు గురైన సామాజిక తరగతులకు కూడా ఉన్నత విద్యా అవకాశాలు హక్కుగా సిద్ధించాలని పరితపించి ఆ దిశగా పోరాడిన నవతరం నేత ఏచూరి అని కొనియాడారు. ప్రజా గొంతుకగా నిలిచిన సీతారాం ఏచూరి మన దేశ రాజకీయాలలో నవతరం నాయకుల్లో న్యాయమైన వ్యక్తిగా ఉన్నందున ఆయన జీవిత చరిత్రను తెలుగు పాఠ్యాంశంగా చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నారు.

## చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



చింతూరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా:జమాల్ ఖాన్ కు చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చేస్తున్న సేవలను అభినందిస్తూ ఒక పెద్ద సన్మాన కార్యక్రమం బహిరంగంగా దుస్సాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి లాడే శ్రీనివాసరావు మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఆపదలో ఆదుకునే ఆపద్భాంధవుడు అవతారం ఎత్తి నేనున్నానని అంటూ అందరికీ ఆదుకొని మనస్సున్న మంచి మనిషి అని,మొన్నటి వరదల్లో ఆయన చేసిన సేవలు అమోఘమని, మన నాలుగు మండలాలలో లోనే కాకుండా విజయవాడ నగరంలో బుడమేరు కాలువ వరద వచ్చిన కనివిని ఎరగని వరదలతో అతలాకుతలం అయినా సింగ్ నగర్ కాలనీ వాసులకు దాదాపు 500 వందల మందికి నిత్యావసరాలు అందించిన తీరు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యపరుస్తుంది ఆయన యొక్క నిస్వార్థ సేవలను రాష్ట్రం అంతటా కొనియాడుతున్నారు.డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేను ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేస్తున్నాను,నాకు ఓపిక ఉన్నంత కాలం సేవ చేస్తూనే ఉంటానని,మీకు ఎప్పుడు ఏ సహాయం అయినా కావాలని వచ్చే నాకు తెలియజేస్తే అర్ధరాత్రి అపరాత్రి అనే భేదం లేకుండా, కుల మత బేధాలు లేకుండా సహాయం చేస్తానని, మీరందరూ అభిమానం చూపడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో చింతూరు దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్రా రమేష్,ఉపాధ్యక్షులు ఇంటి కుమార్, పట్రా వెంకటేశ్వర్లు, జిల్లా నాగేంద్ర, ఆనంద్ కుమార్, గొంది నాగేశ్వరరావు,నక్క వీరబాబు,గొంది శ్రీనివాస్, పప్పుల రాము, పసుపులేటి సూరి, ముత్యాలు,శెట్టి రాంబాబు, నక్క రజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు యువత ఆధ్వర్యంలో జమాల్ ఖాన్‌కు సన్మానం

చింతూరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



చింతూరు శబరి వంతెన పై రూ లక్ష వెచ్చించి దశాబ్దాల చింతూరు వాసుల చిరకాల కోరిక తీర్చినందుకు చింతూరు యువకులు ఆయనను శనివారం ఘనంగా సన్మానించారు. ఎన్నో ప్రభుత్వాలు పరిష్కరించలేని శబరి వంతెన లైట్లు సమస్యను తన దృష్టికి రావడంతో వచ్చిన 15 రోజుల్లో పరిష్కరించినందుకు కృతజ్ఞతగా చింతూరు యువత ధన్యవాదములు తెలిపి శాలువా తో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## 6వ రోజుకు జనవాణి

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అధ్వర్యంలో నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న జనవాణి కార్యక్రమానికి శనివారం నాటికి ఆరవ రోజు కు చేరుకోవడంతో పెద్ద ఎత్తున స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు కార్యాలయం చేరుకొని వినతలు అందజేస్తున్నారు. శివ దత్తోపాటు వినతలు స్వీకరించిన వారిలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, దావరాసింగ్ రాజా, బంగారి రాజు, సుంకర సాయి తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో 220 ఎకరాల్లో పంట నష్టం : తహసీల్దార్ అంబేద్కర్

నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం లో సాధారణ సాగు 4400 కాగా 4480 ఎకరాల్లో వరి సాగు. లో ఉండగా సెప్టెంబర్ మొదటి వారం లో కురిసిన వర్షాలకు నక్కపల్లి మండలం లో సుమారు 220 ఎకరాల్లో వరి నీట మునిగి నష్టం జరిగిందని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. వీటిని గ్రామ కమిటీలు గ్రామ రెవెన్యూ అధికారి ,గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్ ద్వారా ఆయా పొలాలు ను పరిశీలించి 33శాతం పైన పొలాలు ను ఒక హెక్టారు కు 17000 రూపాయలు పరిహారం అందుతుందని చెప్పారు. పంట నష్టం జాబితా లో 230 రైతులకు నమోదు చేసి పై అధికారులకి పంపడం జరిగిందని. ఈ పరిశీలనలో, వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ,ఆయా గ్రామాల్లో గ్రామ కమిటీ సభ్యులతో ఆయా గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## తాళ్లవలస పంచాయతీలోని పలు గ్రామాలలో ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం




భీమునిపట్నం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీ లో ఎరుసు పేట, గొల్లల తాళ్లవలస లో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములు సందర్భముగా శనివారం మధ్యాహ్నం ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు , చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమి టీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 1వ వార్డు కార్పొరేటర్ అక్రమానీ రామునాయుడు, తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ, ఎక్స్ మార్కెట్ కమిటీ సభ్యుడు గొలగాని రాము, గొలగాని వేమలయ్య, ఎక్స్ ఎంపీటీసీ గొలగాని సన్యాసిరావు, 6వ వార్డు నెంబర్ గొలగాని ఆనంద్ ,కిలారి వెంకట్రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మూలగరువు నిర్వాసితులకు నిత్యావసర సామగ్రి పంపిణీ

**తహసిల్దారు కుమారస్వామి**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి నష్టపోయిన ములగరువు నిర్వాసితులకు జిల్లా కలెక్టరు అదేశాల మేరకు మేరకు శనివారం మూలగరువు గ్రామానికి వెళ్లి గ్రామంలో పదిహేను కుటుంబాలకు కూరగాయలు,నిత్యవసర సరుకులు తహసీల్దార్ కుమారస్వామి నిర్వాసితులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు.బాధితులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒకొక్క కుటుంబానికి ఇరవై ఐదు కేజీల బియ్యం,కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు,నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి పంపిణీ చేసామన్నారు.గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందులేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు,ఆర్ఐ మహదేవ్,వీఆర్వో సత్యనారాయణ,వీఆర్ఏ సూర్యనారాయణ, కూటమి నాయకులు తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంగివలసలో ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం



భీమునిపట్నం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త

శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి సందర్భంగా సంగివలస గ్రామంలో యువజన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఈరోజు అనగా 14 – 09 –2024 శనివారం మధ్యాహ్నం 12 గం.ల నుండి తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు చే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చోడిపిల్లి సాయి జై శంకర్, కోల అప్పలకొండ, ఊళ్ళ నరసింగరావు, యువజన కమిటీ సభ్యులు ఊళ్ళ దుర్గారావు, కోల అప్పారావు, మేడ సూరిబాబు,మేడ అప్పలస్వామి,కోల గోపి, దాసరి వెంకటేష్, సీరం రాంబాబు, సారిపల్లి శ్రీను, కోల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొనడంతో గాయాల పాలైన కానిస్టేబుల్

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త




విధి నిర్వహణలో ఉన్న ఓ కానిస్టేబుల్ ని ఆటో ఢీ కొనడంతో గాయాల పాలయ్యాడు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ విభాగంలో కానిస్టేబుల్ శ్రీహరి విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం మురళి నగర్ నుండి కైలాసపురం వెళ్లే సిఐఎస్ఎఫ్ క్వార్టర్స్ దారిలో వినాయకుని నిమజ్జనానికి వెళ్లే ఊరేగింపులను తోటి సిబ్బందితో కలిసి శ్రీహరి పర్యవేక్షిస్తున్నారు. ఇంతలో వెనక నుండి వచ్చిన ఆటో శ్రీహరిని ఢీ కొనడంతో ఒకసారిగా మూడు పల్టీలు వేసి కిందపడి గాయాల పాలయ్యాడు. వెంటనే సిబ్బంది గమనించి అతనిని కేర్ ఆస్పత్రికి తరలించారు. శ్రీహరి వీపు భాగంలో తీవ్ర గాయం అవ్వడంతో వైద్యులు కుట్లు వేశారు. ప్రస్తుతం శ్రీహరి చికిత్స పొందుతున్నారు. శ్రీహరి పిర్యాదు మేరకు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ సిఐ దాశరధి నేతృత్వంలో కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో హోంమంత్రి 'అనితమ్మ'



నక్కపల్లి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరుణాచలేశ్వర స్వామి దర్శనం చేసుకుని, గిరి ప్రదక్షణ కుటుంబ సభ్యులతో కలిసి చేస్తు స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక దీపారాధన చేశారు. ఆమెతోపాటు ప్రత్యేక గిరిప్రదక్షిణ పాయకరావుపేట నియోజకవర్గం చెందిన టిడిపి కుటుంబ సభ్యులు నాయకులు ఉన్నారు.

## మూలగరువు వరద బాధితులకు పరామర్శ - ధైర్యంగా ఉండాలని భరోసా

**సర్పంచ్ సుభద్ర ఎంపీటీసీ రాజులమ్మ**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరదల బారిన పడి ఇల్లు కోల్పోయిన మూలగరువు గ్రామాన్ని జీకేవీది సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ రాజులమ్మ పరామర్శించారు. ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఇంతటి ఘోర విపత్తు జరిగిన ధైర్యంగా ఎదుర్కొన్న గ్రామస్తుల ధైర్యసహసాలకు మెచ్చుకున్నారు. వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఎదురైన తమకు సమాచారం అందించాలన్నారు.పంట నష్ట పరిహార వివరాలను సేకరించి వాటిని స్వయంగా పరిశీలించారు ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యే అవసరం కూటమికి లేదు..!



**ప్రజలను మభ్య పెట్టేందుకే తప్పుడు ఆరోపణలు- టిడిపి**

కొయ్యూరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

164 మంది ఎమ్మెల్యేలు ఉన్న కూటమి ప్రభుత్వానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును కొనుగోలు చేసే అవసరమేమి ఉంటుందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి, మండల మహిళా నాయకురాలు కినిబిరి వరలక్ష్మి, నియోజవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి ఏలూరు రత్నం ప్రశ్నించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ –కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కూటమి పెద్దలు దగ్గరకు వెళ్లి టిడిపిలో జాయిన్ అవ్వడానికి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు చర్చలు జరిపిన విషయం వాస్తవం కాదా? అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి అప్పుడు చేరాలని కూటమి పెద్దలు చెప్పారా, లేదా? అనే విషయం ఎమ్మెల్యే విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి ఈశ్వరిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు లేదన్నారు. నియోజకవర్గంలో బలమైన వ్యక్తి కూటమి ప్రభుత్వానికి ఉండగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును కొనుక్కునే అవసరం టిడిపికి లేదన్నారు.ఏజెన్సీ మొత్తం వైసిపి పార్టీకే అండగా ఉంటే, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు టిడిపి ఎలా కైవసం చేసుకుందని వారు ప్రశ్నించారు. పాడేరులో టికెట్ ముందుగా ప్రకటించి ఉంటే టిడిపి గెలిచి ఉండేదని వారన్నారు. ఈశ్వరి పార్టీ మారారని అంటున్నారు,మరి కొయ్యూరు వైసీపీ నాయకులు ఎన్ని పార్టీల నుంచి వైసీపీ పార్టీలోకి వలస వచ్చారో? ముందు అది తెలుసుకోవాలన్నారు.మండలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించేది కూటమి ప్రభుత్వమేనని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ జంక్షన్ వద్ద ఘనంగా దీపారాదన

పాడేరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



శ్రీ మోదవర సిద్ధి వినాయక నవరాత్రి సందర్భంగా పాడేరు పట్టణం పాత బస్టాండ్ అంబేద్కర్ జంక్షన్ వద్ద దీపరాదనకార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ దీపారాధన పురస్కరించుకుని శివలింగాన్ని ఏర్పాటు చేసి మండపం ప్రాంగణం అంతా దీపాలను మహిళలు వెలిగించి దీపారాధనలు మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమం పాడేరు శ్రీ మోదవరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## దేశ భవిష్యత్తు కోసం బిజెపిలో చేరాలి : మాజీ ఎంపీ జివిఎల్ నరసింహారావు

ఆనందపురం, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



భారతదేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందరూ బిజేపిలో చేరాలని మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దిపాలెంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు ఇన్ చార్జ్ జీరు కైలాస రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డును అందజేస్తామని చెప్పారు. ఆన్ లైన్లో కూడా సభ్యత్వం నమోదుకు అవకాశం కల్పించామని చెప్పారు. పార్టీలో పేద, ధనిక తేడా లేదని కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యే పెద్ద ఉదాహరణ అన్నారు. ప్రతి ఒక్కరు ఆరేళ్లకు ఒకసారి సభ్యత్వాన్ని తప్పనిసరిగా నవీకరించు కావాలని తెలిపారు. పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో చాలా సమస్యలు నెలకొని ఉన్నాయని బిజెపి ప్రభుత్వం తోనే వాటికి పరిష్కారాలు లభ్యమవుతాయి అన్నారు. భీమిలి మూడో వార్డు నుంచి పార్టీలోకి చేరిన పలువురకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్ ఛార్జి లక్ష్మీనారాయణ, శీరపు అచ్చన్న, రామ్ మోహన రావు, చక్రవర్తి, ఉప్పాడ అప్పారావు, ప్రసాద్ రావు పట్నాయక్, మీసాల రామానాయుడు, ఏలూరు ధర్మవతి పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో ఘనంగా హిందీ భాష దినోత్సవం

**హిందీ ఉపాధ్యాయుడు లవకుశకు ఘన సన్మానం...**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల–1లో శనివారం హిందీ భాష దినోత్సవం ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు లవకుశకు దుస్సాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాణిక్యాలరావు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో సాధారణ ప్రజలందరినీ ఏకతాటిపై నడిచేందుకు హిందీ భాష ఎంతో తోడ్పడిందని సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351వ అధికారం 8 వ షెడ్యూల్ హిందీని జాతీయ భాషగా గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కువగా మాట్లాడే భాషలో హిందీ భాష రెండవదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, భవాని, గిరీష్, చంద్రశేఖర్, ధనుర్జయ్ పాల్గొన్నారు.

## నర్సీపట్నం రూరల్ సీఐగా రేవతమ్మ బాధ్యతల స్వీకరణ



నర్సీపట్నం సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం రూరల్ సీఐగా రేవతమ్మ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నర్సీపట్నం రూరల్ సిఐ గా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది విశాఖపట్నం నుండి ఆవిడ ఇక్కడకు ట్రాన్సుర్ అయ్యి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ శాంతి భద్రతలు కు మొదట ప్రాధాన్యత ఇస్తానని అన్నారు .

## స్కూల్ గేమ్ టోర్నమెంట్ పై స్పీకర్ సమీక్ష

నర్సీపట్నం సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ సెప్టెంబర్ 25, 26 తేదీల్లో నర్సీపట్నంలో నిర్వహించనున్నారు. దీనిపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నాలుగు మండలాల ఎంఈఓలతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిటీలను వేసి నిర్వహణ బాధ్యతలు వారికి అప్పగించారు. గేమ్స్ సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చూడాలని అన్నారు. ఇతర మండలాల నుండి వచ్చే విద్యార్థులకు టాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని స్పీకర్ సూచించారు. ఈ క్రీడా పోటీలకు బహుమతులు మరియు రిఫ్రెష్మెంట్స్ అన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు బాధ్యత తీసుకున్నారు. గేమ్స్ లో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బాలురు మరియు బాలికలకు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో నాతవరం ఎంఈఓ కె. వరహాలు బాబు, నర్సీపట్నం ఎంఈఓలు నాగేంద్ర, తలుపుల ఎంఈఓ సత్యనారాయణ, గొలుగొండ ఎంఈఓ సత్యనారాయణ, మాకవరపాలెం ఎంఈఓ జాన్ ప్రసాద్, కోఆర్డినేటర్ హెడ్ క్వార్టర్ పీడీ శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే నా ప్రధాన లక్ష్యం



**లేకపోతే పదవికి రాజీనామా చేసి కార్మికుల కోసం పోరాటం చేస్తా**

**ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్**

గాజువాక, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే నా ప్రధాన లక్ష్యం అని,లేకపోతే పదవికి రాజీనామా చేసి కార్మికుల కోసం పోరాటం చేస్తానని ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. కూర్మన్నపాలెం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎంపీ శ్రీభరత్తో కలిసి పల్లా శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ప్లాంట్ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. ప్లాంటును పరిరక్షించడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. కార్మికులు దీనిపై ఎటువంటి సందేహం అవసరం లేదని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్లాంట్ ను ప్రయివేట్ పరం కానివ్వమని అన్నారు. ప్లాంట్ కోసం కేంద్రం నుంచి నిధులు తెస్తామన్నారు. మోదీ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నామని, కేంద్రం ఏపీకి పూర్తి సహకారం అందిస్తుందని విశాఖ ఎంపీ భరత్ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు,పలు యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పనసలపాడు గ్రామస్తుల చైతన్యం..

**ఇసుక అక్రమరవాణాను అడ్డగించిన వైనం**

కొయ్యూరు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త



మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పరిధిలో ఉన్న పనసలపాడు గ్రామస్తుల్లో చైతన్యం వెల్లివిరిసింది. గ్రామ శివారులలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గ్రామస్తులందరూ అడ్డుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మండలంలో ఇటీవల కాలంలో రత్నంపేట, ఆడాకుల తదితర గ్రామాల్లో కొందరు ఇసుకాసురులు విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో షెడ్యూలు ప్రాంతంలో ఉన్న ఇసుకను మైదాన ప్రాంతాలకు తరలిస్తూ, లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ, ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. అయితే ఇసుకను కాపాడాల్సిన అధికారులే ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో పనసలపాడు గ్రామ శివారులలో కొందరు అక్రమార్కులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వార్డు సభ్యురాలు చీమల వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులందరూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఈమేరకు స్పందించిన వీఆర్వో మరియమ్మ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు.

## మండల కేంద్రంలో చాక్లెట్ గణనాధుని నిమజ్జన కార్యక్రమం

**30 కేజీల చాక్లెట్ గణనాథుడు.. భారీగా తరలివచ్చిన భక్తులు....**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త






మండల కేంద్రంలో గల అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి మండపంలో ఏర్పాటు చేసిన 30 కేజీల చాక్లెట్ గణనాథుని ప్రతిమను శనివారం చాక్లెట్ గణపతి దాతల సమక్షంలో పాలు చక్కెరతో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన చాక్లెట్ గణపతి ప్రతిమను అందించిన కొమ్ము. సాయికుమార్, వారి కుటుంబ సభ్యులు వారం రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడిని 40 లీటర్ల పాలు మరియు చక్కెరతో చాక్లెట్ గణనాథుడిని భారీ దీక్షాలో పెట్టి పాలతో కలిగించారు. ఈ నిమజ్జన కార్యక్రమాన్ని చూసేందుకు మండల కేంద్రంతో పాటు సమీప గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. పాలు మరియు చక్కెరతో కరిగించిన చాక్లెట్ గణనాధుని తీర్థప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చాక్లెట్ వినాయక విగ్రహ దాత సాయి కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చాక్లెట్ వినాయకుడిని అల్లూరి యూత్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఇది తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ సభ్యులు సురేష్, సర్ని షణ్ముఖ గోదావరి, గంపరాయి ఉదయ్ కుమార్, గంపరాయి కృష్ణ, సమరెడ్డి గణపతి రాజు, సోనియా ప్రసన్నకుమార్, సోనియా రవికుమార్, నరేష్, మీగడ.శంకర్రావు, అప్పల బత్తుల వరాహ చారి,, దుప్పాటి ,శివ, శ్రీను, పొడుగు మురళి, గుండు, వంతాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఎస్ఐల బదిలీలు

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శంఖబ్రత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ లో ఉన్న కే సురేష్ కుమార్ ను త్రీ టౌన్ లాండ్ ఆర్డర్ కు, ఎయిర్ పోర్టు లాండ్ ఆర్డర్ లో ఉన్న డి వరలక్ష్మిని స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ కు, పద్మనాభం పోలీస్ స్టేషన్ కు అటాచ్ కాబడిన కే శ్రీనివాసరావును వన్ టౌన్ ట్రాఫిక్ కు అటాచ్ చేశారు. దువ్వాడ లా అండ్ ఆటలో ఉన్న సిహెచ్ సూర్యనారాయణ ను పద్మనాభం పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ కు, సైబర్ క్రైమ్ పిఎస్ కు అటాచ్ చేశారు. గాజువాక క్రైమ్ లో ఉన్న కే భాస్కరరావును పీఎం పాలెం లాండ్ ఆర్డర్ కు, మహిళా పిఎస్ లో ఉన్న ఎన్ గౌరీని భీమిలి లాండ్ ఆర్డర్ కు, వన్ టౌన్ లాండ్ ఆర్డర్ లో ఉన్న సిహెచ్ స్వామి నాయుడును పెందుర్తి లా అండ్ ఆర్డర్ కు, రేంజ్ లో ఉన్న ఎస్ సురేష్ ను ఎయిర్పోర్ట్ లా అండ్ ఆర్డర్ కు, గాజువాక ట్రాఫిక్ లో ఉండి దువ్వాడ ట్రాఫిక్ కు అటాచ్ కాబడిన కృష్ణ వర్మను గాజువాక ట్రాఫిక్ కు అలాగే ఎంవిపి లా అండ్ ఆర్డర్ కు అటాచ్ చేశారు. సైబర్ క్రైమ్ లో ఉన్న ఎల్ శ్రీనివాసరావును దువ్వాడ లాండ్ ఆర్డర్ కు, సిటిఎఫ్ లో ఉండి సైబర్ క్రైమ్ కు అటాచ్ కాబడిన రాధాకృష్ణను గాజువాక లాండ్ ఆర్డర్ కు బదిలీ చేశారు

## వికటించిన వైద్యం..

**బంధువులు ఆందోళన - న్యాయం చేయాలని పోలీసులకు వినతి**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త





అనారోగ్యంతో ఓ వ్యక్తి ఆసుపత్రికి వెళ్తే వైద్యుడు లేకపోవడంతో ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బంది వైద్యం చేయడం కొద్ది సేపటికి ఆ వ్యక్తి మృతి చెందడంతో బంధువులు ఆందోళన చేసిన సంఘటన మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. 60 వార్డు ఇందిరా కాలనీ చెందిన సరగడం నాగేశ్వరరావు అనారోగ్యానికి గురికావడంతో శనివారం మధ్యాహ్నం హైమావతి నర్సింగ్ హోమ్ కు చికిత్స కోసం వెల్లడు. ఇక్కడ వైద్యుడు లేకపోవడంతో పనిచేస్తున్న రాము అనే కాంపౌండ్రు ప్రాథమిక వైద్యం చేశారు. ఇంజక్షన్ చేయడంతో ఇంటికి వెళ్లిపోయిన నాగేశ్వరరావు కొద్దిసేపటికి మృతి చెందాడు. దీంతో బంధువులు కాలనీవాసులు ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని సంఘటనపై ఆరా తీశారు. న్యాయం చేయాలని బంధువులు కోరుతుండగా అసలు ఏం జరిగిందో సిసి ఫుటేజ్ ల ద్వారా పరిశీలిస్తామని విద్యాసాగర్ తెలిపారు. వైద్యం వల్ల మృతి చెందినట్లయితే ఫిర్యాదు ఇవ్వాలని పోలీసులు సూచించడంతో మృతుని బంధువులు చర్చించుకుంటున్నారు. మృతున్ని కేజీకి తరలించి విచారణ చేస్తామని విద్యాసాగర్ తెలిపారు.

# సీఎం సహాయ నిధికి, అన్న క్యాంటీన్లకు వితరణ



విజయనగరం, సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి : సీఎం సహాయ నిధికి, అన్న క్యాంటీన్ల నిర్వ హణకు దాతలు వితరణగా ఇచ్చిన విరాళాన్ని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా కలెక్టర్ అంబేద్కర్‌కు అందచేశారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతలు వితరణగా ఇచ్చిన 48 వేల విరాళాన్ని చెక్కు రూపంలో ఆమె అందచేశారు. అన్న క్యాంటీన్ల నిర్వహనకు ఇప్పటి వరకూ తమ ద్వారా 8 లక్షల 51 వేల 369 రూపాయలు అందచేసినట్లు అదితి ఈ సందర్భంగా తెలిపారు. అలాగే, సీఎం సహాయ నిధికి దాతలు వితరణగా ఇచ్చిన 2 లక్షల 47 వేల 435 రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆమె మంత్రి కొండపల్లి చేతుల మీదుగా కలెక్టర్‌కు అందచేశారు.

# దీనిని కూడా రాజకీయం చేయొద్దు : మంత్రి



సాలూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : రానున్న శ్యామలాంబ పండుగ సమయంలో గొడవలు అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముందుస్తు జాగ్రత్తల్లో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు అభ్యర్థన మేరకు ఈ వినాయక ఉత్సవాలు 9 రోజులు చేసి 10వరోజు ఊరంతా కలిసి ఒకరోజు ఘనంగా అనుపోత్సవం చేద్దామని తెలియజేశ్యానని దీనిని కూడా రాజకీయం చేయవద్దని మంత్రి గుమ్మిడి సంద్యారాణి హితవు పలికారు. శనివారం మంత్రి ప్రకటనలో విడుదల చేసిన వివరాలు ఆమె మాటలలో పట్టణంలోని కొన్ని పెద్ద వీధులు మినహా మిగిలిన అన్ని వీధులు వారు కూడా నవరాత్రులు మాత్రమే ఉందచి తదుపరి రోజు అనుపోత్సవానికి సిద్దమయ్యారని తెలిపారు. అలాగే మిగిలిన వారు కూడా శ్యామలాంబ అమ్మవారి పండుగను దృష్టిలో ఉంచుకుని గొడవలు ఘర్షణలు లేకుండా వినాయక నిమజ్జనం పూర్తి చేసి శ్యామలాంబ శ్యామలాంబ పండుగులో బాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు



చీపురుపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : శ్రీ సిద్ది వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు అఖిలపక్ష నాయకులు హాజరై భక్తిశ్రద్దలను చాటుకున్నారు. ప్రత్యేకించి స్థానిక రామాంజనేయ కాలనీలో తెలుగుదేశంపార్టీ బీసీ సెల్ అద్యక్షుడు ముల్లు రమణ, వైఎస్సార్‌సిపి నాయకులు ఇప్పిలి అనంతరం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు హాజరైన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంఅ ఉత్సవాలలో భాగంగా చీపురుపల్లి పట్టణం ఆకులపేట, సెగిడి వీధి, విజయకాలనీలో గణేష్ పెండల్ కమిటీ సభ్యుడు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి బారీ అన్నదానంలో పాల్గొన్న చీపురుపల్లి ఎంపిపి ప్రతినిధి, వెస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి మండల అద్యక్షుడు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ, విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ప్రత్యేకంఅ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడు ప్రధమ పూజ్యుడు, ప్రమద గణాలకు అధిపతి విఘ్నాలను పొగొట్టి విశిష్టదైవం ఆయనున్న ఆరాదించేవారికి కొండంత ఆండ అందుకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, శివాలయం డైరెక్టర్ ప్రభాత్‌కమార్, మీసాల సత్యనారాయణ మాస్టర్, మీసాల సాయి, గౌరి, హరి, ఇప్పిలికృష్ణ, సువ్వాడ శ్రీను పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై ప్రజా సంఘం నాయకులు ఫిర్యాదు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని లక్కవరపుకోట మండల కేంద్రం లో జరుగుతున్న ప్రభుత్వ భూముల అక్రమణపై బిజెపి నాయకులు జి.మహేష్, వికలాంగ సంఘం నాయకులు కె.మధులు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు అలాగే సీఎం చంద్రబాబుకి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళినట్లు శనివారం ఎల్.కోటలో విలేకర్లకు తెలిపారు. అక్రమణల్లో ప్రభుత్వ పోరంబోకు భూములతో పాటు చెరువు గర్భాలు ఉన్నాయని కొన్ని భూముల సర్వే నెంబర్లు మార్చి రియల్ ఎస్టేట్ భూములుగా మార్చేస్తున్నారని ఈ వ్యవహారంలో ఇక్కడి లోకల్ నాయకులు రెవెన్యూ అధికారులు హస్తం ఉండటంతో వీటిపై ఫిర్యాదు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని ఓ విషయం తమ దృష్టికి రావడంతో సామాజిక బాద్యతతో తాము ముందు వచ్చి ప్రభుత్వ భూములు పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎల.కోట రెవెన్యూ సర్వే నెంబర్ 377,15లో 42 సెంట్లు 377-16లో 12 సెంట్లు 66-1లో ఎకరా 44 సెంట్లు 55-4లో ఐదు సెంట్లు అక్రమణకు గురి అయ్యాయని తెలిపారు. తెలిసి ఇన్ని ఉంటు తెలియకుండా ఇంకెన్ని ఉన్నాయో తెలియదని అలాగే బిసీ కాలనీలో నాలుగు రోడఝ్ల అక్రమించి రేకుల షెడ్లు ప్రవహారీలు నిర్మించేశారని సోంపురం జంక్షన్ నుంచి అక్రమణలు ఉన్నాయని ఇలా ఇన్ని రకాల అక్రమణలు జరుగుతున్నా పక్కనే ఉన్న మండల అధికారులు ఏమి చేస్తున్నారో తెలపాలన్నారు. ఇదేవిషయాన్ని తహాశీల్దార్‌కి వివరణ కోరగా వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎస్ఐగా బి.దేవి బాధ్యతలు స్వీకరణ



వేపాడ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : వేపాడ మండలం వల్లంపూడి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బి.దేవి శనివారం బాద్యతలు స్వీకరించారు. ఆమె ఆండ్ర పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్.ఐగా పని చేసిన కె.రాజేష్ బదిలీ అయ్యారు.

# హిందీ భాషను విద్యార్థులు నేర్చుకోవాలి


రామభద్రపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : దేశ జాతీయ భాష గుర్తింపు పొందిన హిందూ భాషను ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని నాయుడువలస ప్రదానోపాధ్యాయుడు జెసి రాజు కోరారు. హిందీ దినోత్సవం హిందీ దీవస్ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో హిందూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందూ దీవస్ అక్షరాలను రంగులతో అలంకరించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముందు మాతృభాష తరువాత జాతీయ బాష హిందూను ఆ తరువాత అంతర్జాతీయ బాష ఇంగ్లీషును నేర్చుకోవాలని అన్నారు. పాఠశాలలో ద్వితీయ బాష హిందీను ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటికీ ఉపాధ్యాయుడు నియంత్రించకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యరకమంలో ఉపాధ్యాయులు రెడ్డి వేణు, కృష్ణంనాయుడు, రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బొత్సను కలిసిన వైసీపీ నేతలు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్.కోట మండలం బొడ్డవర వైసిపి పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందకర్భంగా గ్రామంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యంగా బొడ్డవర నుంచి అమ్మపాలెం, లక్ష్మీపురం వరకు తారురోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని అయితే వైసీపీ ప్రభుత్వం హాయంలో జిల్లా పరిషత్ నుంచి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినా పనులు జరగలేదని ఈ రోడ్డులో మైదాన, గిరిజన గ్రామాలు చాలా ఉన్నాయని రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంఒత రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పలువురు నాయకులు బొత్సకు వివరించారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని బొత్సను కోరారు. ఈ కార్యక్రమంలో జామి వైసిపి మండల అధ్యక్షుడు గొర్లె రవికుమార్, నాయకులు టి.సాంబరాజు, డి.సన్యాసిదేముడు, ఆల్తి బాబురావు, ముషిడిపల్లి మాజీ సర్పంచ్‌లు ఎస్.కనకం, వగ్రి సత్యారావు, పి.రామకృష్ణ, డి.శంకర్, అప్పారావు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన



శృంగవరపుకోట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : ఎస్.కోట న్యాయస్థానం ప్రాంగణంలో మండల న్యాయసేవా కమిటీ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి అధ్యక్షతన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 375 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారించారు. వీటిలో సివిల్ కేసులు 16, చెక్ బౌన్స్ కేసులు 13, మనోవర్తి కేసులు రెండు అలాగే 344 క్రిమినల్ కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదుల సంఘం అద్యక్షుడు జి.సూర్యదేముడు, కార్యదర్శి బి.సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా మద్యహ్నాం కక్షిదారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

# ఘనంగా సుజయ్‌కృష్ణ రంగారావు జన్మదిన వేడుకలు



బొబ్బిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మాజీమంత్రి, ప్రస్తుత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాద్యక్షులు అర్.వి.సుజయ్ కృష్ణ రంగారావు జన్మదిన వేడుకలు బొబ్బిలిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన సోదరులు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కెకెరంగారావు (బేబినాయన) అన్నాక్యాంటిన్ వద్ద పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక రాజా కళాశాలలో అన్నరదానం చేసారు. పలువురు అభిమానులు, తెలుగుదేశం కార్యక్తలు వివిద రూపాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# పండుగ నిర్ణయం ధర్మకర్తలు, పెద్దలదే : మాజీ డీసీఎం



సాలూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : సాలూరు పట్టణ శ్యామలాంబ అమ్మవారి పండుగను నిర్ణయించేది తేదీలను ప్రకటించేది దర్మకర్త యువరాజు, ఊరు పెద్దలదని అలాగే ఆర్థికంగా సహకరించే బాద్యత స్థానిక ఎమ్మెల్యే, మంత్రిదని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2010లో అమ్మవారి పండుగ జరిగిందని తరువాత 2019లో పండుగ జరపాలని అనకున్న కోవిడ్ 19 కారణంగా పెద్దలే వాయిదా వేశారని గుర్తు చేశారు. రెండేళ్ళ తరువాత పండుగ చేద్దామనుకున్న పూజారి కుటుంబంలో పరిస్థితులు ఇతర కారణాలవల్ల వాయిదా పడిందన్నారు. ఇప్పుడు గ్రామ దేవత శ్యామలాంబ అమ్మవారి పండుగ 2025 మే నెలలో జరపాలని దర్మకర్త యువజన నివాసంలో మంత్రి సంద్యారాణి ఆధ్వర్యంలో జరిగిన పెద్దలు నిర్ణయించారని తెలిపారు. వార్లు పెద్దలతో చర్చించి పండుగ తేదీలు ఖరారు చేస్తారన్నారు. పండుగ నిర్వహణలో భక్తులకు మౌలిక వసతులు, శాంతి భద్రతలు తదితర అంశాలు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి బాధ్యత వహించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తరపునుంచి ఎండోమెంటు ద్వారా నిధులు సేకరించాల్సి ఉంటుందని క్లారిటీ ఇచ్చారు.

# వాతావరణ సమతుల్యతకు మొక్కలు పెంపకం అనివార్యం



గరివిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : వాతావరణ సమతుల్యతకు మొక్కలు పెంపకం అనివార్యమని అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. మొక్కలు పెంపకం ఒక ఉద్యమంలా చేపట్టి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక అవంతీస్ సెయింట థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వన మహోత్సవం 2024 కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ప్రాంగణంలో భారీ ఎత్తున మొక్కలు నాటి పచ్చదనానికి అంకురార్పణ చేశారు. ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్ పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, ఎస్.ఎస్.ఎస్ సమన్వయ కర్తలు ఎస్.సత్యం, ఆర్.శివ విద్యార్థులు కలిసి వంద మొక్కలు నాటి పర్యావరణ పరిరణకు శ్రీకారం చుట్టారు. కాగా అనేక మొక్కలతో కళాశాల ప్రాంగణం పచ్చదనంతో పరిడవిల్లుతోంది. వందలాది మొక్కలు అనేక చెట్లు కళాశాల చుట్టూ ఉండటంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఈ కళాశాల సొంతంగా కనిపిస్తోంది. పర్యావరణానికి కళాశాల యాజమాన్యం అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రాణవాయువు ఉత్పత్తికి ఊపిరిపోస్తుంది. కాగా వృక్షో రక్షిత రక్షిత అనే ప్రతిజ్ఞను ప్రిన్సిపాల్ విద్యార్థులతో చేయించారు. ప్రగతికి మెట్లు, నాటిన చెట్టు అంటూ ఆయన పేర్కొన్నారు.

# కర్షక మహర్షి ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రారంభం



పార్వతీపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : నగరంలోని ప్రముఖ కర్షక మహర్షి ఆసు పత్రిలో ఆదివారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా ఉచిత వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు, ఆసుపత్రి డైరెక్టర్ అయిన డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యం ఎంతో ముఖ్య మైందని అయిన ప్పటికీ ప్రస్తుతం మనిషి గడపుతున్న యాంత్రిక జీవితంలో దీనిపై సమయాన్ని కేటాయించక పోవడం చాలా విచారకరమన్నారు. ప్రపంచలో అమెరికా, జపాన్ ఆహార విప్లవం మన దేశం నుంచి ఎక్కువగా అమలు జరుగుతుందన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకుని తమ హాస్పటల్ వద్ద అమృత ఆహారాన్ని అతి తక్కువగా ఖర్చుతో అందజేస్తున్నామన్నారు. తమ ఆసుపత్రికి చుట్టుపక్కల నమూలల ప్రాంతాల నుంచి వచ్చి ఆరోగ్య వంతులుగా తిరిగి వెళుతున్నారన్నారు. ఇదంతా ఎందుకంటే ప్రజల ఆరోగ్యం మా బాధ్యతగా భావించి సమాజం వల్ల వచ్చాం సమాజ రుణం తీర్చుకుంటున్నామన్నారు. తనతో పాటు డాక్టర్ ప్రతిమ దేవి, గుడివాడ ప్రభాకరరావు, నిత్యం హాస్పటల్లఒ అందుబాటులో ఉంటారని అనానరు. ఈ రోజు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై ఆహార ఆరోగ్యాలపై జ్ఞాన సంపాదించుకుంటారని ఆశిస్తున్నామన్నారు.

# మొదటి దశలోనే క్యాన్సర్‌ని గుర్తిస్తే ప్రాణంతకం కాదు



రామభద్రపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : క్యాన్సర్ మొదటి దశలోనే గుర్తిస్తే తగిన చికిత్సతో నివారించవచ్చని అది ప్రాణంతకం కాదని విశాఖపట్నం మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సుభద్ర అన్నారు. శనివారం స్థానిక మండల పరిధిలోని ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాలూరుకు చెందిన ఐఆర్డీయన్ స్వచ్చంద సేవా సంస్థ అద్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు శిబిరాన్ని స్థానిక నవజీవన్ ట్రస్టు తిరుపతి వారి ఆర్థిక సహకారంతో ఐఆర్డీఎస్ నిర్వాహకురాలు చిక్కాల చిన్నమ్మలు శాంతి ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుని ప్రతినిధి పెంకి శేఖరలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభద్ర మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలకు మహిళలకు గర్బిస్త క్యాన్సర్ స్థనాల క్యాన్సర్ ఎక్కువగా ఉంటుందని ఖైనీ, గుట్కాల వంటి మాదక ద్రవ్యాలు సేవిస్తున్న పురుషుల్లో గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా ఉంటుందని మొదటి దశలోనే గురిస్తే తగిన చికిత్సతో క్యాన్సన్ నిర్ధారించవచ్చని అన్నారు. ఈ ఉచిత శిబిరాలకు స్థానిక పిహెచ్‌సి ఈవో మల్లికేశ్వరరావు, సి.హెచ్.ఎస బి.పద్మలత, హెల్త్ సూపర్‌వైజర్లు పిప్రభ, పొట్టా కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ఘనంగా కుంకుమ పూజలు

చీపురుపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణంలోని కొత్తగౌడవీధిలో స్థానిక తెలుగుదేశం పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు గవిడి నాగరాజు సారథ్యంలో ఏర్పాటు చేసిన బారీ గణనాదుని విగ్రహం వద్ద శనివారం నాడు ఘనంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. పట్టణంలోని కొత్తగౌడవీధి రడ్డు విజయకాలనీ తదితర ప్రాంతాల మహిళలు భక్తి శ్రద్దలతో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎండియూ వాహనంతో

# చౌకధరల సరుకు సక్రమంగా అందేనా..?

## వెండియుతో వాహనదారునికే లబ్ధి!

## ప్రభుత్వానికి అదనపు భారం తప్ప.. ప్రజలకు మేలేది?



బొబ్బిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : గతప్రభుత్వం తొలుత వాలంటీర్లతో ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేస్తామని చెప్పివాలంటీర్లను నియమించది .ఆవిషయం ప్రక్కన పెట్టి ప్రతీ 800వందల కార్డులకు ఒక ఎండీయూ వాహానం ఏర్పాటు చేసి లబ్దిదారుల ఇళ్ళవద్దకు నిత్యవసర రేషన్ అంద జేయు విదంగా బళ్ళు లోన్‌ప్రాతిపదికను అందజేసివారు . ఇక్కడ ప్రభుత్వం చెప్పింది ఒకటి వీరు చేసేది ఒకటిగా ఇష్టిరాజ్యంగా రేషన్‌లబ్దిదారులకు వద్ద వేలిముద్రతీసుకొని పక్కత్రోవ పట్టిస్తూన్నారు. రేషన్ సరుకులవలన ఎండియూవాహన దారునకు వచ్చినంత లబ్ది సొమ్ము పెట్టి విడుదల చేసి డీలర్లుకు మిగలలేదని డీలర్లు మాకెందుకు డీలర్‌షిఫ్ అని మోర్రోమంటున్నారు. అయన ప్రభుత్వం ప్రజలకు చేయాలనో లేక వారి లబ్దికో ఇలా ప్రభుత్వం ఎండియూలను నియమించింది. ఎండియూకు నెలకు రూ25వేల ప్రభుత్వం అందజేస్తుంది. సరుకులు వీరిద్వారా పక్కత్రోవ పడుతున్నాయన్నది జగమెరిగిన సత్యం. లబ్దిదారుకల ఇంటివద్దకు వెల్లి సరుకులఅందివ్వాలంటే ఎండియూలు మిషన్ సిగ్నల్‌లేదని ఊరు చివర పెట్టి పదివేల రూపాయులు ఇందన ఖర్చు తీసుకొంటున్నారు. నెలకు ఎన్నిసార్లు ఎక్కడకు ఈవాహనం తిరుగుతొందో లెక్కలు చెప్పేనాదుడు లేడు. దీనివలన ఏమివరిగేది లేదని పలు ఆరోపనులు వెళ్ళవెత్తుతున్నాయి.

ఉభయ జిల్లాలలో విజయనగరంలో 5,81,688 కార్డులుకు 1249 డిపోలు,73 ఎండియూ వాహాలు ఉన్నాయి. పార్వతీపురం మన్యంలో 281,251 కార్డులకు,డిపోలు 49 వాటికి ఎండియూలు ఉన్నాయి.పాత ప్రభుత్వం వల్లు ఎండియూ కే ఎక్కవ లబ్ది చేకురుతొందిని అన్నారు.ఇలా ఎండియూలు సరకులు అమ్ముకొని డీలర్లు చెల్లించవసలసిన సొమ్ము సక్రమంగా చెల్లించని కొన్నిసంఘటనులు కూడా చోటు చేసుకొన్నాయి. పోలీసులకు, మండల , జిల్లాస్థాయి పౌరసరఫరాలు శాఖకు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం సుదీర్గంగా చర్చలు జరుపుతుంది. డీలర్లవద్దకే నిత్యవసర సరుకుల పొందేవిదంగా చర్యలు తీసుకొవాలని పలువురు అంటున్నారు.ప్రస్తుత ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# మధుర స్మృతులను మిగిల్చేలా విజయనగరం ఉత్సవాలు

## - సంప్రదాయ బద్ధంగా శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు



విజయనగరం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి : శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగకు హాజరైన ప్రతీ ఒక్కరికీ మధుర స్మృతులను మిగిల్చే విధంగా విజయనగరం ఉత్సవాలను, శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్స వాన్ని నిర్వహించాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికార యంత్రాంగాన్ని ఆదేశిం చారు. ఈ ఉత్సవాలకు సుమారు ఐదారు లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన ఆదేశించారు. అక్టోబర్ 13,14 తేదీల్లో విజయనగరం ఉత్సవాలు, 14,15 తేదీల్లో శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో ఆడిటోరియంలో శనివారం మొట్టమొదటి సమావేశాన్ని నిర్వహించారు. పలువురి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ విజయనగరం ఉత్సవాలు, అమ్మవారి పండుగ నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాతో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరూ అమ్మవారి పండుగకు హాజరవు తారని, వారికి చక్కని అతిధ్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని సూచించారు. సుమారు రూ.రెండు కోట్ల అంచనా వ్యయంతో పండుగను, ఉత్సవాన్ని నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తు న్నట్లు చెప్పారు. దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు ఈ ఏడాది సెర్ప్, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖను కూడా ఈ ఏడాది భాగస్వాములను చేయడానికి నిర్ణయించామని తెలిపారు. అన్ని రకాల సంప్రదాయాలను పాటిస్తూనే అమ్మవారి పండుగను నిర్వహించాలని, భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి కొండపల్లి ఆదేశించారు. ముందుగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఉత్సవాలు, పండుగ నిర్వహణకు వివిధ శాఖల ద్వారా చేస్తున్న ఏర్పాట్లను మంత్రికి వివరించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను పైడిమాంబ దేవస్థానం చూడాలని, తాగునీరు, విద్యుత్ దీపాలంకరణ, పారిశుధ్య పనులను నగర పాలక సంస్థ నిర్వహించాలని ఆదేశించారు. మూడు రోజుల ముందే పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రహదారులను సిద్దం చేయడం, బారికేడ్ల బాధ్యతలను ఆర్ అండ్ బికి అప్పగించారు. ఉత్సవాల ప్రచార బాధ్యతను సమాచార పౌర సంబంధాల శాఖకు, సిరిమాను తరలించే బాధ్యతను అటవీ శాఖకు, రవాణా ఏర్పాట్లను ఏపిఎస్ ఆర్టీసీ, ప్రాంతీయ ఉప రవాణ శాఖకు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. పండుగ సమయంలో విద్యుత్ పరఫరాకు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కువ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ ఆహారం విక్రయించకుండా హోటళ్లను ముందుగానే తనిఖీ చేయాలని ఆహార నియంత్రణ శాఖకు సూచించారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా, ఒడిశా, చత్తీస్‌గడ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు హాజరవుతారన్నారు. అందుకు తగ్గట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కోరారు. సిరిమానోత్సవం త్వరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ గతంలో ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే అవి పునరావృతం కానీయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పైడితల్లి అమ్మవారి ఆలయ ఈవో డివి.ప్రసాద్, పూజారి బంటుపల్లి వెంకటరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర సేవలకే పరిమితం : పిహెచ్‌సి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : పిజి, వైద్య, విద్య ప్రవేశాల్లో ఇన్ సర్వీస్ కోటాను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ వైద్యులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం తీవ్ర రూపం దాల్చుతుంది. రాష్ట్ర ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కె.కె.సాగర్‌వర్మ, ఎస్.సంతోష్‌కుమార్ నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలియజేయడంతో పాటు అత్యవసర వైద్య సేవలను మాత్రమే పరిమితమయ్యాయి. జివో 85 ద్వారా తమ మూడేళ్ళ సర్వీసు అర్థం లేకుండా పోయిందని పీజిలో చదివే అవకాశాలు తగ్గించడం వల్ల తీవ్రంగా నష్టపోతామని వైద్యాధికారులు సంఘం ప్రకటించింది. గడచిన రెండు నెలల నుంచి ప్రభుత్వానికి దశలవారీగా విజ్ఞప్తులు చేసినప్పటికీ పరిగణలోనికి తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో 14వ తేదీన అత్యవసర కేసులు మాత్రే చూశారు. ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# స్వచ్ఛతా హై సేవను విజయవంతం చేయాలి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛ హై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపిపి ఉరిటి రామారావు తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ నివాసగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛత హై సేవలో భాగంగా మండలంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారని వీటిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపిడివో జి.పైడితల్లి, ఇవోపిఆర్‌డి గోపాలరావు, సర్పంచ్‌లు బి.మహేశ్వరరావు, కె.ఇందుమతి, కె.రవీంరద తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

ఒడిశా రాష్ట్రం నుంచి కర్ణాటకు తరలి వెళ్తున్న గంజాయి గుట్టు రట్టు చేశారు. ఇచ్ఛాపురం సీఐ ఎం.చిన్నంనాయుడు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిమోగో జిల్లా మారవగత్తినకు చెందిన ఎన్.రాజేష్ గౌడ్ అదే కర్ణాటక హరేజ్ గ్రామానికి చెందిన జి.మధు అలియాస్ మనులు శనివారం స్టేషన్ రోడ్డులో ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఉండగా వీరి వద్ద నుంచి 11.07 కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు చెప్పారు. టౌన్ ఎస్సై చిన్నంనాయుడుకు వచ్చిన సమాచారం మేరకు వీరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. బ్లాస్టింగ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు సునీల్ అనే వ్యక్తితో పరిచయమై గంజాయిని రవాణా సాగిస్తున్నాడని, తనకు పరిచయమున్న మధుతో కలిసి గంజాయిని ఒడిశా బరంపురంలో కొనుగోలుచేసి కర్ణాటక బెంగుళూరునకు తరలి వెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. వీరికి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. గంజాయి అమ్మినా, కొన్న, సేవించినా రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని సీఐ హెచ్చరించారు. డిగ్రీ ఇంటర్, ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని కోరారు.

**ట్రాఫిక్ ఆంక్షలు :**

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆంక్షలు విధిస్తున్నట్లు సిఐ చిన్నంనాయుడు చెప్పారు. రత్తకన్న ఎల్‌సిగేట్ నుంచి డైలీ మార్కెట్ జంక్షన్ వరకు ఉదయం 8 నుంచి 12 గంటలు, సాయంత్రం 3 నుంచి 6 గంటల మధ్య వాహనాల రాకపోకలను నిషేదిస్తున్నట్లు చెప్పారు. కేవలం 12 నుంచి 3 మధ్య, ఉదయం 8 లోపు, సాయంత్రం 6 తర్వాత మాత్రమే భారీ వాహనాలకు అనుమతి ఉంటుందని కంచిలి గేటు వద్ద, డైలీ మార్కెట్ వద్ద సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు.

# కూరాకుల వీధిలో పదివేల మందికి అన్నదానం



వీరఘట్టం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రం వీరఘట్టంలోని కూరాకుల వీధిలో శనివారం టీడీపీ పట్టణశాఖ అధ్యక్షులు కులపెద్ద జామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గత 50 సంవత్సరాలుగా కూరాకులవీధిలో అన్నసంతర్పణ కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సుమారు పది వేల మంది విచ్చేసి అన్నదానాన్ని స్వీకరించారు. వీరఘట్టం మండలంతో పాటు అనేక గ్రామాల నుంచి విరివిగా భక్తులు విచ్చేసి అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి అన్నదానాన్ని స్వీకరించారు. అన్నప్రసాద వితరణ చేయడం వల్ల ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పదం అలవడుతుందని ఆ విధంగానే ప్రతి ఏడాది కూరాకుల వీధిలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఎక్కడ ఎటువంటి తప్పిదాలు జరగకుండా భక్తుల కోసం శ్రీకృష్ణ సేవా సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

# పిచ్చికుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు





కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మండలం కొత్తపేట శ్రీశివకేశవ ఆలయం వద్ద శనివారం పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. వీరికి స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఈ ఆలయం వద్ద ప్రతిరోజు కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటున్నాయని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వీటిపై దృష్టి సారించి కుక్కలు లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**కందిరీగల దాడిలో ఇద్దరికి గాయాలు :**

మండలం కిష్టుపురం పంచాయతీ బలరాంపురం గ్రామానికి చెందిన రమణతో పాటు మరొకరిపై శనివారం కందిరీగలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దాడిని చూసిన స్థానికులు వారికి హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రమణ మేకలకు మేత కోసం గ్రామంలోని ఓ తోటకి వెళ్లి చెట్టుకొమ్మ కోస్తున్న సమయంలో ఆ కొమ్మకు ఉన్న కందిరీగలు దాడి చేశాయని, అదే సమయంలో పక్కనే ఉన్న వ్యక్తిపై కూడా దాడి చేశాయని గ్రామస్తులు తెలిపారు.

# ఘనంగా జాతీయ హిందీ భాష దినోత్సవం



జలుమూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ లింగాలవలసలో జాతీయ హిందీ భాష దినోత్సవంను శనివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఉంగటి అప్పల సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు హిందీ భాషలో క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బహుళ భాషలు గల భారతదేశంలో ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి జాతీయ సమైక్యతకు ప్రతీకగా మిందీ భాష నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, జల్లు రమణమూర్తి, సిహెచ్.దమయంతికుమారి కుమారి, చిట్టెమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జేసీఐ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

స్థానిక జేసీఐ క్లబ్ ఆధ్వర్యంలో కెవిఎస్ ట్రస్ట్ సహకారంతో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ నర్సు జగదీశ్వరిని, సీనియర్ అంగన్వాడీ టీచర్ పుష్పాంజలిని ఘనంగా సన్మానించారు. మహిళా జూనియర్ కళాశాలలో సాధికరతపై వైద్యులు వెచ్చా నీలిమ, వెచ్చా వాసవి, తిప్పన సుజాత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షణ్ముఖరావు, పవన్‌కుమార్, ప్రేమ్‌సాయి, మోహన్ వెంకటేష్, స్వరూప్‌కుమార్, ఢిల్లేష్, జయదేవ్, వెచ్చా రాము, మధుకుమార్, వెచ్చా సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానం వద్ద కంచిలి కోలాటం



కంచిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

సింహాచలం దేవస్థానం వద్ద కంచిలి కళింగ వైశ్య కమిటీ మహిళా సభ్యులు కోలాటం నృత్యంలో పాల్గొన్నారు. కోలాటం గురువు రెయ్యి శేషగిరి ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం ఆదేశాల మేరకు ఈ నృత్యం జరిపారు. సింహాచలం దేవస్థానంలో కోలాటం కార్యక్రమం జరపడం తమకెంతో అదృష్టమని కళింగ కోమటి మహిళా సభ్యులు పేర్కొన్నారు.

# లోక్ అదాలత్‌లో 118 కేసులు పరిష్కారం



కొత్తూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అంతర్జాలం ద్వారా జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఎస్ మణి జూనియర్ సివిల్ జడ్జ్ అమదాలవలస ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆమదాలవలస ఇన్‌చార్జ్ కొత్తూరు వారు నిర్వహించారు. ఈ మేరకు 118 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇందులో కక్షిదారులు నుంచి అపరాధ రుసుం రూ.1,11,000 లు వసూలయ్యాయి. అలాగే పేకాట మరియు ఇతర కేసులలో కక్షిదారులు నుంచి రూ.13,760లు వసూలయ్యాయి. మొత్తం కేసుల్లో 41 రాజీ పడదగిన క్రిమినల్ కేసులు 5 ప్రోనోట్ కేసులు, 2 మనోవర్తి కేసులు, 21 మద్యం సేవించి వాహనాలు నడిపేకేసులు, 1 పర్యావరణపరిరక్షణ కేసుల్లో 40వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయడమైంది. 44 చిన్న చిన్న తగాదా కేసులకు గాను రూ.60వేలు అపరాధ రుసుం వసూలు చేయడమైంది. 4 రాజీ పడదగ్గ సివిల్ కేసులను రూ.7,12,625 రూపాయలకు పరిష్కారం ఏయడమైంది. లోక్ అదాలత్‌లో కొత్తూరు, హిరమండలం మరియు బత్తిలి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కక్షిదారులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు, రాజు, ఎ.జిపి రాడ రాజు, లోక్అదాలత్ సభ్యులు వి.సుధాకర రావు, ప్రభుత్వ న్యాయవాది రఘునాథరావు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వరద బాధితుల సహాయార్థం

# రూ. 5 లక్షలు ఎమ్మెల్యే కోండ్రు అందజేత



రాజాం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చేందుకు రాజాం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాసంఘ నాయకులు సిద్ధపడి 5లక్షలు ఎమ్మెల్యే కోండ్రు అందజేశారు.

# లోక్ అదాలత్ ద్వారా 95 కేసులు పరిష్కారం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక జూనియర్ సివిల్‌కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా 95 కేసులు పరిష్కరించడం జరిగిందని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు,జూనియర్ సివిల్ జడ్జి జిఎంఆర్ ప్రసన్నలత తెలిపారు. రాజీ మార్గం ద్వారా పరిష్కరించబడిన కేసులు క్రిమినల్ కేసులు 31, క్రిమినల్ కేసులలో జరిమానా విధించినవి 54, మనోవర్తి కేసులు 2, సివిల్ దావా 1, అమలు పిటిషన్ 2, ముందస్తు వ్యాజ్యం 5 కేసుల రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని, అలాగే రాజీ పడిన నగదు సుమారు రూ.40లక్షలు అపరాధ రుసుం సుమారు రూ.37,70,000 విధించడం జరిగిందని అలాగే ఇద్దరు విడిపోయిన జంటలను అవగాహన కల్పించి కలపడం జరిగిందని కోర్టు సిబ్బంది తెలిపారు. అలాగే జాతీయ లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్లుగా న్యాయవాదులు కె.మన్మధరావు, యు.తిరుమలరావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, ఏవిఐజి పిఎస్ తిరుపతి, ఏసీపీ డి.హరిప్రియ, సీనియర్ న్యాయవాదులు పూజారి వాసుదేవరావు, జి.ధర్మారావు, సిహెచ్.వెంకటరావు, వి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు ఊపిరి పోసిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి

## సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి గోవిందరావు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

పోరాటాలకు ఊపిరి పోసిన వ్యక్తి ఒక శక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని, కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్ట్, ప్రజాతంత్ర లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. సీపిఎం మండల నాయకులు హనుమంతు ఈశ్వరరావు అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్సిజాన్ని భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా వర్తింపజేసి విప్లవ శక్తులను కొత్త పుంతలు తొక్కించడానికి విరామ మెరుగుక కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ ఏచూరిరని వారన్నారు. కార్మిక, కర్షక పోరాటాల మార్గదర్శి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల సమన్వయ రథసారధి ఏచూరి మృతి తీరని లోటని వారన్నారు. ఈ సంతాప సభలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బోర శ్రీను, సనపల ఆనంద్, పొన్నాన అప్పన్న, సనపల రామారావు, సిహెచ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎక్సైజ్ అధికారులు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

కోటబొమ్మాళిలో ఎక్సైజ్ శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను రద్దు చేసి ఎక్సైజ్ శాఖలో విలీనం చేసినందుకు ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంపై ఎక్సైజ్ శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. మళ్లీ ఎక్సైజ్ శాఖలోకి రావడం కన్నతల్లి దగ్గరకు వచ్చామని ఆనందం ఉద్యోగుల్లో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలల్లోనే సెబ్ రద్దు చేయడం శుభపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.గాయత్రి, సబ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ఎస్ఎల్‌పి కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించిన ఎంఇఓ

వీరఘట్టం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని పలు సమస్యలతో ఉపాధ్యాయులు కొట్టుమిట్టాడుతున్నారంటూ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన మండల విద్యాశాఖకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు ఎంఈఓ డి.గౌరునాయుడు స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా ఫీజు రియంబర్స్‌మెంట్ బిల్లు కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయుల అప్లికేషన్ సబ్మిట్ చేయాలని, ఏపీజీఎల్ఐ ఎన్‌వైర్స్‌మెంట్ ప్రపోజల్స్ పంపిస్తామని, వర్క్ అడ్జస్ట్‌మెంట్‌కు సంబంధించి మిగులు ఉపాధ్యాయులను డివిజన్ లెవల్ కౌన్సిలింగ్ తర్వాత మండలంలో సర్దుబాటు చేస్తామని తెలిపారు. అలాగే ఎంపీపీ ఎస్.కడకెళ్ల సమస్యలను అధికారులకు తెలియజేస్తామని, ఆరు స్కూల్ కాంప్లెక్స్‌లను నాలుగు స్కూల్ కాంప్లెక్స్‌లుగా రీఆర్గనైజేషన్ చేయడం జరిగిందని తెలియజేశారు. సమస్యలపై స్పందించినందుకు ఎంఈఓకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు మండల అధ్యక్షులు బోనంగి దుర్గాప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కురమాన గోవిందరావులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రత్తకన్నలో పోషణ మహోత్సవాలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధి రత్తకన్నలో పోషణ మహోత్స వాలు నిర్వహించారు. 18, 19 మరియు 20 వార్డు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్స వాలు జరిగాయి. గర్భిణీలకు, చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు సుభాష్ రౌళో, బుగత జగన్, లెంక ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు కూడా ఆమెకు పనే ధ్యేయం



సంతకవిటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలో శనివారం సచివాలయానికి సెలవు రోజు కూడా రైతుల పని ఆమె ధ్యేయంగా గరికపాడు సచివాలయం సిబ్బంది, అగ్రికల్చర్ అధికారి ప్రియాంక సోమన్నపేట, గరికపాడు గ్రామాలకు వెళ్లి పంట నమోదు చేసి వారితో ఈకేవైసీ చేయంచడం జరిగింది. మహిళ ఉద్యోగస్తులైనా సెలవు పూట వచ్చి రైతుల పని ఆమె ధ్యేయంగా పని చేయడం జరిగింది. గ్రామస్తులంతా ఆమెను కొనియాడారు. మంచితనాన్ని మెచ్చుకున్నారు.

# వరద బాధితుల సహాయార్థం రూ.1,04,000లు అందజేత



ఆమదాలవలస, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో పొందూరు మండలం కింతలి ఏవీఎం స్కూల్ ఆవరణలో ఈ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ బెవర హరి నారాయణ, రొట్టవలస ఏవీఎం స్కూల్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, కింతలి సన్‌రైజ్ స్కూల్ కొర్లకోట కలహాదర్, శ్రీవేద పొందూరు బాబూరావు, బ్రాహ్మణి స్కూల్ కొల్లివలస జంక్షన్ బి.శ్రీనివాసరావు, మానస వేణి పొందూరుకుమార్, మోడల్ స్కూల్ పొందూరు శశి వరద బాధితులకు సహాయార్థం రూ.1,04,000 విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు యాజ మాన్యాలు చేసినందుకు గాను రాష్ట్ర సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పొట్టేలు పందేళ్లులో ఐదుగురు అరెస్టు



వీరఘట్టం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని వండువ గ్రామసమీపంలోని తోటల్లో నిర్వహిస్తున్న పొట్టేలు పందేలుపై వచ్చిన సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున స్థానిక ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు జరిపారు. ఇందులో రెండు పొట్టేళ్లుతో పాటు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుంచి 3,260 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కళాధర్ విలేకర్లకు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



# రెండున్న కేజీల గంజాయి పట్టివేత



ఆముదాలవలస, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

ఆముదాలవలస బి.ఆర్.నగర్‌లో రెండున్నర కేజీలు గంజాయి ఆముదాలవలస పోలీసులు పట్టుకున్నాని డిఎస్‌పి వివేకానంద తెలిపారు. ఆమదాలవలస పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సీఐ సత్యనారాయణ వెళ్లి తనిఖీలు చేపట్టగా రెండున్నర కేజీలు గంజాయి దొరికినట్లు వెల్లడించారు. ఈ గంజాయి ఒరిస్సా నుంచి తెచ్చి ఆమదాలవలస కేంద్రంగా ఎంచుకుని చిన్నచిన్న ప్యాకెట్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. పీతాంబర్,కాళిప్రసాద్, శ్రీను, లోకేష్, సిరియా అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి వద్ద నుంచి 2.5 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయికి అలవాటు పడిన వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు తెలియజేసి వారికి మంచి మనుషులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో చర్యలు చేపడుతన్నామని అన్నారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై వెంకటేష్‌లు ఉన్నారు. పట్టుబడిన వారిని అరెస్ట్ చేసి శనివారం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

# సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో కోండ్రుకు చిరు సత్కారం



రాజాం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను శనివారం తమ క్యాంపు కార్యాలయంలో సమతా సైనిక దళ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ సభ్యులు మాట్లాడుతూ స్థానిక పాలకొండ రోడ్డు కూడలి వద్ద ప్రస్తుతం ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం బదులు కంచు విగ్రహాన్ని ఏర్పాటు చేయవల్సిందిగా అలాగే పట్టణంలో అంబేద్కర్ ఆడిటోరియం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆయనకు చిరు సత్కారం చేయడంతో పాటు తమ ప్రతిమతో కూడుకున్న మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ సమతా సభ్యులు, మిగతా కార్యవర్గం పాల్గొన్నారు.

# కొత్తవలసలో అన్నప్రసాద వితరణ



ఆమదాలవలస, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తవలస గ్రామం బాలల కమిటీ ఆధ్వర్యంలో అంజయ్యరోడ్‌లో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గ్రామస్తులు సహకారంతో వినాయక మండపం వద్ద శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో 1200 మంది అనప్రసాద స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం స్వామి వారిని నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# విజేతలకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు అభినందనలు



కొత్తూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

జిల్లాస్థాయిలో మొదటి, రెండవ బహుమతులు పొందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ హిందీ దివస్ సందర్భంగా జిల్లాస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరుకు చెందిన కె.సౌమ్యశ్రీ, డి.లిఖి తలు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన సంగతి పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా శనివారం విజేతలకు శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయులకు అభినందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు స్థానిక విలేకర్లకు తెలియజేశారు.

# మండప అభివృద్ధి కోసం రూ.15 వేలు విరాళం



కంచిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీశ్రీశ్రీ కంచమ్మతల్లి దేవస్థానంలో మండప అభివృద్ధి కొరకు కీర్తిశేషులు పైల వెంకయ్య (సెక్రటరీ) జ్ఞాపకార్థం ఆయన భార్య పైల గోపమ్మ 15వేల రూపాయలు విరాళంగా అందజేశారు. వారికి శ్రీకంచమ్మతల్లి కృపాకటాక్షాలు ఉండాలని కోరారు.

### జాతర ఉత్సవాల ఏర్పాట్లును పరిశీలించిన

# దేవాదాయ శాఖ ఉప కమిషనర్ రమేష్‌బాబు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

అక్టోబర్ 1 నుంచి 3 వరకు జరగనున్న శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాల ఏర్పాటులను దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉపకమిషనర్, అరసవెల్లి సూర్యనారాయణస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి డిఎల్ఐ రమేష్‌బాబు శనిఆరం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహధికారి వాకచర్ల రాధాకృష్ణకు అమ్మవారి ఉత్సవాల విధి విధాలను, జాతరకు హాజరైన భక్తులకు ఏర్పాట్లు, క్యూలైన్, ఉచిత ప్రసాదం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తమ్మతల్లి ఉత్సవాలు రాష్ట్ర ఉత్సవాలుగా ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ఉత్సవాలకు సీఎఫ్ఓగా ప్రభుత్వం నియమించిందని ఆయన తెలిపారు.

### ఎయిడెడ్ అధ్యాపకుల విలీనంపై

# ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధ్యాపకుల నిరసన




శ్రీకాకుళం, సెప్టెంబర్ 14, ప్రభాత వార్త :

ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వ కళాశాలల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళంలో గెజిటెడ్ అధ్యాపకులు నిరసన తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన హేతుబద్ధ రహితమైన జీవో 42ను వేంటనే రద్దుచేయాలని కోరుతూ జి.సి.టి.ఏ, జి.సి. జి.టి.ఏకు చెందిన అధ్యాపకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జి.సి.జి.టి.ఏ జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 42 ఇవ్వడం హేతురహితమనీ, గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటన్నారు. ఈ జీవో వల్ల రెగ్యులర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్ పదోన్నతుల్లోనూ, బదిలీల్లోనూ తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.సి.టి.ఏ జిల్లా కార్యదర్శి ఢిల్లీశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ హరిత, సైన్స్ విభాగాధిపతి పోలినాయుడు, ఆర్ట్స్ విభాగధిపతి సిహెచ్ రామమూర్తి, కళాశాలకు చెందిన దాదాపు 40 మంది అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు.

# అనుమతులు లేని క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

సంతకవిటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

సంతకవిటి మండలం తాలాడ గ్రామంలో అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ కొండలను పిండి చేసి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొండలను పేల్చేందుకు నాటుబాంబులు వాడుతున్నారని దీంతో తమ పంట పొలాలకు వెళ్లాలంటే భయాందోళన చెందే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన మల్లిక గోపాల కృష్ణ అనుమతులు లేకుండా క్వారీ నిర్వహిస్తున్నాడని నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**పేరు మార్పు**

నేను ఆర్మీ నెంబర్ **2610431 K,** ర్యాంక్ : సిపాయి, (SEP), పేరు : **రామమోహనరావు కరిమి,** తండ్రి **మల్లేసు,** నడగాం గ్రామం & పోస్టు, నరసన్నపేట మండలం, శ్రీకాకుళం జిల్లా ఆం.ప్ర. పిన్-532425. ప్రస్తుతం-583 DSC PL, att. to DMRL హైదరాబాద్-50058. నా కుమారుని పేరును **కరిమి జాన్‌పాల్** నుండి **కరిమి రవితేజ** గా మార్చాను. అఫిడవిట్ తేదీ 13.08.2024 అన్ని ప్రయోజనాల కోసం.

**పేరు మార్పు**

నేను ఆర్మీ నెంబర్ **2610431 K,** ర్యాంక్ : సిపాయి, (SEP), పేరు : **రామమోహనరావు కరిమి,** తండ్రి **మల్లేసు,** నడగాం గ్రామం & పోస్టు, నరసన్నపేట మండలం, శ్రీకాకుళం జిల్లా ఆం.ప్ర. పిన్-532425. ప్రస్తుతం-583 DSC PL, att. to DMRL హైదరాబాద్-50058. నా కుమారుని పేరును **కరిమి స్టీఫెన్‌పాల్** నుండి **కరిమి రవివర్మ** గా మార్చాను. అఫిడవిట్ తేదీ 13.08.2024 అన్ని ప్రయోజనాల కోసం.

# ఆస్ట్రేలియాకు షాక్



## వరల్డ్ ఛాంపియన్ ఫైనల్‌కు అడ్డు

### న్యూజిలాండ్‌కే ఎక్కువ అవకాశం

**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం కసరత్తులు ఇప్పటికే మొదలయ్యాయ. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే పనిలో అన్ని జట్లూ బిజీగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియాలు పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాలను ఆక్రమించాయి. ఈ వరల్డ్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఈ రెండు జట్ల మధ్య మరోసారి టైటిల్ పోరు కనిపించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే పాయింట్ల పట్టికలో వేరే నంబర్ల గేమ్ జరుగుతోంది. ఆస్ట్రేలియా ముందు ఓ జట్టు అడ్డుగా నిలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సమీకరణాన్ని పంచుకుంది. పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో ఉంది. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో భారత్ జట్టు స్వదేశంలో 2 టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో తన స్థానం రింత పటిష్టం చేసుకోవచ్చు. కానీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో భారత్‌కే అత్యధిక అవకాశాలు ఉన్నాయి. బాంగ్లాదేశ్ తర్వాత భారత్ కూడా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టుల్లో కనీసం 3 టెస్టుల్లో భారత్ గెలిస్తే ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవచ్చు. టీమిండియా మొత్తం 10 టెస్టుల్లో గెలిస్తే ఆ జట్టు పాయింట్ల శాతం 85.09 అవుతుంది. ఆస్ట్రేలియా టూర్‌తో పాటు, సొంతగడ్డపై 5 టెస్టుల్లోనూ భారత్ గెలిస్తే పాయింట్ల శాతం 79.76కు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం టీమిండియాకు ఫైనల్ చేరే మార్గం సులభమైంది. ఇక ఆస్ట్రేలియా విషయానికి వస్తే గత 10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకోలేకపోయింది. ఈ సారి కూడా వచ్చే గవాస్కర్ ట్రోఫీ ఈ జట్టుకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై 5 టెస్టులు, శ్రీలంకతో సవ్దేశంలో 2 టెస్టులు గెలిస్తే అది గరిష్టంగా 76.32 శాతం పాయింట్లను స్కోర్ చేస్తుంది. ఇది ఫైనల్‌కు మంచింది. అయితే ఆస్ట్రేలియా ముందు న్యూజిలాండ్ జట్టు అడ్డంకిగా మారుతోంది. ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్‌కే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కివీస్ జట్టు భారత్‌తో 3 టెస్టులు, శ్రీలంకతో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. ఈ జట్టుకు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం న్యూజిలాండ్ 50 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. అయితే అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే ఈ జట్టు 78.57 పాయింట్లు పొందే అవకాశం ఉంది.



## ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్

# ఘన విజయం

### లివింగ్‌స్టన్ విధ్వంసం

**ఢిల్లీ:** స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ తిరిగి పుంజుకుంది. కార్డిఫ్ వేదికగా జరిగిన రెండో టీ20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసిస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో యువ ఆటగాడు ఫ్రైజర్ మెక్‌గర్క్ 50 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, జోష్ ఇంగ్లిష్ 42 పరుగులు, హెడ్ 31 పరుగులు, మాథ్యూ షార్ట్ 28 పరుగులతో రాణించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, లివింగ్ స్టోన్ 2 వికెట్లు పడగొట్టగా, సామ్ కుర్రాన్, రషీద్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 194 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ లైమ్ లివింగ్‌స్టోన్ విధ్వంసం సృష్టించాడు. ఆసిస్ బౌలర్లను ఊతకోత కోశాడు. కేవలం 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 87 పరుగులు చేశాడు. అతడితో పాటు, జాకబ్ బితల్ 24 బంతుల్లో 44 పరుగులు చేయగా, కెప్టెన్ సాల్ట్ 23 బంతుల్లో 39 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అతడితో పాటు, అబాట్ రెండు వికెట్లు సాధించాడు.

స్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అలాగే అబాట్ రెండు వికెట్లు సాధించాడు. మిగితా బౌలర్లందరూ విఫలమయ్యారు. ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన లైమ్ లివింగ్ స్టోన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో టీ20 మాంచెస్టర్ వేదికగా ఈ నెల 15వ తేదీన జరగనుంది.



# చెన్నైలో బంగ్లా టెస్టుకు టీమిండియా ప్రిపరేషన్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో త్వరలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా ప్రిపరేషన్ మొదలుపెట్టింది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ టెస్టు సిరీస్ కోసం భారత్ క్రికెటర్ల బృందం చెన్నై చేరుకుంది. తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత్ బృదంలో కలిశారు. నెల రోజుల బ్రేక్ తర్వాత మళ్లీ టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ షురూ చేశారు. కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో శిక్షణ జరుగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రికెటర్లనశిక్షణకు సంబంధించిన ఫొటోలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రసవత్తరమైన హోం సీజన్ కోసం టీమిండియా కౌంట్‌డౌన్ మొదలైనట్లు అందులో పేర్కొంది. కాగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి చెన్నైలో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. కోచ్ గంభీర్‌తో పాటు, అతని సపోర్టు స్టాఫ్‌కు ఇది తొలి టెస్టు సిరీస్ కానుంది.

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### 2-1 తేడాతో సెమీస్‌కు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టోర్నీ ఆఖరి లీగ్ నామమాత్రపు మ్యాచ్‌లో దాయాదిని 2-1తో ఓడించింది. తద్వారా లీగ్ దశలో ఓటమన్నది లేకుండానే సెమీస్ వరకూ అజేయంగా నిలిచింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ సెమీస్ చేరుకోగా, చైనా లోని మోకీ వేదికగా శనివారం పాక్‌తో నామమాత్రపు మ్యాచ్ ఆడింది. ఇందులో కూడా విజయం సాధించింది. కాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ ఇప్పటికే సెమీ ఫైనల్ చేరుకున్నాయి. టీమిండియా 12 పాయింట్లతో పాక్ 8 పాయింట్లతో టాప్-4 బెర్తులను ఖరారు చేసుకున్నాయి. అయితే లీగ్ దశలో నామమాత్రపు పోరులో దాయాదులు పోటీ పడటం మరింత ఆసక్తిని పెంచింది. ఈ నేపథ్యంలో ఆది నుండి వరుస విజయాలతో జోరు మీదున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన నామ మాత్రపు పోరులోనూ దుమ్ము లేపింది. తొలి గోల్ పాకిస్థాన్ కొట్టగా, ఆట 8వ నిముషంలో అహ్మద్ నదీం తమ జట్టుకు తొలి పాయింట్ అందించాడు. అయితే భారత్ జట్టు కెప్టెన్, ఉత్తమ డ్రాగ్‌ఫికర్లలో ఒకడైన హర్మన్‌ప్రీత్ దాయాదిని పై చేయి సాధించనివ్వకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ తొలి అర్థ భాగంలోనే పెనాల్టీ కార్నర్ ద్వారా 2 గోల్స్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మిగిలిన ఆటగాళ్లంతా సమిష్టిగా రాణించి మ్యాచ్ ముగిసే వరకూ పాక్‌కు మరో గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా గెలుపు సాధించింది. ఇక ఈ టోర్నీలో భారత్ అంతకు ముందు చైనాను 3-0తోను, మలేషియాను 8-1, కొరియాను 3-1తో ఓడించింది. ఇక భారత్‌తో పాటు పాకిస్థాన్, దక్షిణ కొరియా సెమీ ఫైనల్ బెర్తులను ఇప్పటికే ఖరారు చేసుకున్నాయి. మలేషియా, చైనాలలో ఏదో ఒక జట్టు వీటితో పాటు సెమీస్‌లో నిలిచే అవకాశం ఉంది.



## ఏసియన్ ఛాంపియన్స్ విజేతగా భారత్

### 48 పతకాలను కొల్లగొట్టిన దేశ అథ్లెట్లు

**ఢిల్లీ:** సౌత్ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో పతకాల పంట పండింది. వీటితో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సైతం భారత్ కైవసం చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో భారత్ అథ్లెట్లు తమ సత్తా చూపించారు. ఫలితంగా ఈ టోర్నమెంట్‌లో భారత్ ఏకంగా 48 పతకాలను కొల్లగొట్టింది. అంతేకాకుండా ఓవరాల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టోర్నమెంట్ చివరి రోజు ముగిసే సమయానికి భారత్ అథ్లెట్లు సాధించిన మొత్తం పతకాల్లో 21స్వర్ణాలు, 22రజతాలు, 5కాంస్య పతకాలుఉన్నాయి. ఇక రెండో స్థానంలో శ్రీలంక నిలిచింది. శ్రీలంక అథ్లెట్లు 35 పతకాలను దక్కించుకున్నారు. వీటిలో 9 స్వర్ణాలు, 9 రజతాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయి.

# వాణిజ్యం

# సెబి చీఫ్‌పై మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** సెబి చీఫ్ మాధబి పురి బచ్‌ని కాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. గతంలో చేసిన ఆరోపణలకు ఆమె, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చిన వేళ, మరోసారి కొత్త ఆరోపణలతో ముందుకొచ్చింది. సెబి ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ ఆ పార్టీ నేత పవన్ ఖేర్ మరోసారి ఆరోపణలు గుప్పించారు. సెబీలో ఉంటూ 2017నుంచి 2023మధ్య లిస్టెడ్‌సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారంటూ ఆరోపించారు. 2018-19 పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని పేర్కొన్నారు. విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని పవన్ ఖేరా ఆరోపించారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా, అందులో చైనాకు చెందిన గ్లోబల్ ఎక్స్ ఎంసిఎస్‌సిఐ చైనా కన్జూమర్, ఇన్వెస్కోచైనా టెక్నాలజీ ఇటిఎఫ్‌లో ఆమె పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ఈ పెట్టుబడుల గురించి ఆమె ఎప్పుడు ప్రకటించారు? ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా? అని నిలదీశారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసిఐసిఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. సెబి చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబి ఛైర్‌పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోడీకి తెలుసా? అంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబి ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా? భారత్ వెలుపల సెబి చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే, పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబి ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా? అని ప్రశ్నించారు.



# ప్రపంచ అత్యుత్తమ వెయ్యి కంపెనీల్లో భారత్ నుంచి 22 కంపెనీలు..

**ముంబై, సెప్టెంబరు 14:** ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను తాజాగా విడుదల చేసింది. టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024 పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా, వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఇందులో కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందనుకుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తొలి స్థానా న్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంకుతో ఇన్ఫోసిస్, 134ర్యాంక్‌తోవిప్రో, 187ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్‌బ్యాంకు ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518 ర్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు 525 ర్యాంక్‌తో, కోటాక్ మహీంద్రా బ్యాంకు 551 ర్యాంకు దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంకు, అదానీ గ్రూప్ 736 ర్యాంకు సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్, ఈ కంపెనీకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతోపాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీ వృద్ధిని పరిగణనలోకి తీసుకుంది. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్న వాటిని ఎంపిక చేసింది. హెచ్‌సిఎల్ టెక్ 112, ఇన్ఫోసిస్ 119, విప్రో 134, మహీంద్రా గ్రూప్ 187, యాక్సిస్‌బ్యాంకు 504, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518, ఐసిఐసిఐ బ్యాంకు 525, ఎల్‌అండ్‌టి 549, కోటాక్ మహీంద్రాబ్యాంకు 551, ఐటిసి 586, హీరో మోటోకార్ప్597, రిలయన్స్ ఇండస్ట్రీస్646, మథర్ సన్‌గ్రూప్ 697, అదానీగ్రూప్ 736, ఎన్‌టిపిసి లిమిటెడ్ 752, ఎస్ బ్యాంకు 783, బ్యాంకు ఆఫ్‌ఇండియా 850, గోద్రెజ్ 921, బజాజ్ గ్రూప్ 952, సిప్లా 957, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 987, ఎంఆర్‌ఎఫ్ 993.



# ఆల్‌టైమ్ గరిష్టానికి భారత్ విదేశీ నిల్వలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** భారత్ విదేశీ నిల్వలు సరికొత్త రికార్డు గరిష్టాలకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6వ తేదీతో ముగిసిన వారానికి భారత్ విదేశీ నిల్వలు 5.2 బిలియన్ డాలర్లు పెరిగి ఆల్‌టైమ్ హై 689.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఆగస్టు 30తో ముగిసిన వారంలో నిల్వలు 2.3 బిలియన్ డాలర్లు పెరిగి 683.99 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్‌బిఐ వీక్లీ స్టాటిస్టికల్ డేటా ప్రకారం, మొత్తం విదేశీ నిల్వల్లో విదేశీ కరెన్సీ ఆస్తులవిలువ 5.10బిలియన్ డాలర్లు పెరిగి 604.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ కరెన్సీల్లో యూరో, పౌండ్, యెన్, యూఎస్ డాలర్ వంటి కరెన్సీ ఆస్తులు అధికంగా ఉన్నాయి. అలాగే బంగారం నిల్వలు 129మిలియన్ డాలర్లు పెరిగి 61.98 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఐఎంఎఫ్ వద్ద మనదేశ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 9 మిలియన్ డాలర్లు పెరిగి 4.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అమెరికా డాలరుతో భారత్‌కరెన్సీ రూపాయిమారకం క్షీణతను నియంత్రించేందుకు ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు లిక్విడిటీ మేనేజ్‌మెంట్ ద్వారా జోక్యం చేసుకుంటోంది.



# 'ఇవి'లను ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పిఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటివకు భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ యేడాది మార్చిలో ముగిసింది. పిఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం పిఎం ఇ-బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38వేల కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేవపెట్టిన పిఎం ఇ-డ్రైవ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పిఎం ఇ-డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఇవిలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాను అందిస్తుంది. పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు, హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు.



# పెరగనున్న వంట నూనె ధరలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** మన దేశంలో గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉన్న వంట నూనెల ధరలు ఇప్పుడు మరింత పెరగనున్నాయి. ముడి, రిఫైన్డ్ వంటనూనెలపై ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారిగా దిగుమతి సుంకం పెంచేసింది. దీనికి సంబంధించి కేంద్రం ఒక ప్రకటనచేసింది. గతంలో వీటిపై అసలు ఎలాంటి టాక్స్ లేదు. ఇప్పుడు దాదాపు 20శాతం వరకుపెంచేసింది. ప్రపంచంలోనే అతిపెద్దవంట నూనెల ఎగుమతిదారుగా ఉన్న భారత్, స్థానికంగా నూనె పండించే రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంతో వంట నూనెల ధరలు పెరగనున్నాయి. డిమాండ్ తగ్గనుండమే దీనికికారణంగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే పామాయిల్, సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటి వాటి విదేశీ కొనుగోళ్లు తగ్గుతాయని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ప్రభుత్వం వినియోగదారులు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా వెజిటబుల్ ఆయిల్ బ్రోకరేజ్ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా అన్నారు. ఈ చర్యతో సోయాబీన్ సహా ఆయా పంటలను పండించిన రైతులకు నిర్ణయించిన కనీస మద్దతు ధర లభించనుంది. దేశీయ సోయాబీన్ ధరలు 100 కిలోలకు దాదాపు రూ.4,600 ఉన్నాయి. రాష్ట్ర సెట్ మద్దతు ధర రూ.4,892 కంటే తక్కువగా ఉంది. భారతదేశంలో కూరగాయల నూనె డిమాండ్‌లో 70శాతానికి పైగా దిగుమతుల ద్వారా వస్తుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయా ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారతదేశం ఎడిబుల్ ఆయిల్ దిగుమతుల్లో 50శాతానికిపైగా పామాయిల్ కలిగి ఉంది. కాబట్టి వచ్చే వారం పామాయిల్ ధరలపై భారత్ సుంకం పెంపు ప్రతికూల ప్రభావం చూపుతుందని న్యూఢిల్లీకి చెందిన గ్లోబల్ ట్రేడింగ్ హౌస్ డీలర్ అన్నారు.



# ఉల్లిగడ్డలపై నిషేధం ఎత్తివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దేశీయంగా ఉల్లి ధరలు పెరగకుండా ఎగుమతులపై కేంద్రం గతేడాది ఆంక్షలు విధించింది. తాజాగా వీటిని ఎత్తేయడంతో తిరిగి ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వంతొలుత ఆంక్షలు పెట్టిన సమయంలో 40శాతం ఎగుమతి సుంకం చెల్లించాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ యేడాది మే నెలలో ఆ సుంకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే అదే సమయంలో టన్ను ఉల్లి ఎగుమతికి 550 డాలర్లు కనీస ధరను నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకు ఉల్లిని విదేశాలకు అమ్మకూడదు. దాంతో ఎగుమతులు తగ్గి దేశీయంగా ధరలు పెరగకుండా కట్టడి చేయొచ్చని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జూన్‌లో ఉల్లి ఎగుమతులు 50శాతానికిపైగా పడిపోయాయి. 2024-25 యేడాదికిగాను జులై 31, 2024 వరకు 2.60 లక్షల టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేశారు. అదే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 17.17 లక్షల టన్నుల ఉల్లి పాయలను ఎగుమతి చేశారు. మహారాష్ట్ర లోని నాసిక్‌లో దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ ఉంది. ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి స్థానికంగా ఓట్లుతగ్గిపోవడంకొంత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.